ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కార్తీ వాలికి మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం, 24 నవంబర్ 2026 | Tuesday 24 November 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 212 | Vol.No 28 Issue No .212 | www.visionandhra.in



కాంగ్రెస్‌లో రేవంత్‌కు వ్యతిరేకంగా
సీనియర్ల సైలెంట్ తిరుగుబాటు

- మద్దతుగా నోరు మెదపని మంత్రులు, ఒంటరవుతున్న ముఖ్యమంత్రి!
- రాజగోపాల్ రెడ్డి దాడికి ఖండన లేదు, వివరణ లేదు
- కోమటిరెడ్డి, పాంగులేటి, సీతక్క మౌనం వెనుక రాజకీయ వ్యూహం ఏమిటి?



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: 11

దేశంలోనే అతిపెద్ద బహుళ-రంగ ప్రదర్శనగా
'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మిట్‌లలోనే 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ-రంగ ఎక్స్‌పోగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ను చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లపై సోమవారం ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ వేదిక, వివిధ హాల్స్, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో చర్చించిన సీఎం, సమ్మిట్‌లో భాగంగా నిర్వహించే రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు సీఎం తెలిపారు. అన్ని రంగాల నుంచి వెయ్యికి పైగా కంపెనీలు పాల్గొననున్నాయి. ఇప్పటికే ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 1,500 మంది కంపెనీల సీఈవోలు, ఎండీలు, పెట్టుబడిదారులు, వివిధ దేశాల రాయబారులు వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మరో 1,500 మంది పరిశ్రమల వర్గాల నుంచి ప్రతినిధులు రానున్నారు.

ప్రతినిధులకు పకడ్బందీ ఏర్పాట్లు

సమ్మిట్‌కు పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యే అవకాశమున్నందున, ప్రతినిధులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సునాయాసంగా ప్రవేశం కోసం ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడాలని సీఎం ఆదేశించారు. ఆహ్వానాలు పంపే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతినిధులతో అత్యంత మర్యాదగా వ్యవహరించేలా విధుల్లో ఉన్న అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. 11



కృష్ణా జలాలను తాకట్టు పెట్టింది
కేసీఆర్, హరీష్ రావులే
సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు



- పల్నాడు వాటర్ గ్రిడ్‌కు 2022లోనే కేసీఆర్ జీవో
- అప్పుడు ఎందుకు అడ్డుకోలేదు? • పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ వరకు
- తెలంగాణ హక్కులకు జలసమాధి కట్టింది బీఆర్ఎస్ అని ఫైర్

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: కృష్ణా నది జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని, హక్కులను కాపాడటం లేదని బీఆర్ఎస్ పదే పదే చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. వాదనల కంటే అబద్ధాలను నమ్ముకుని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్‌ను బద్నాం చేయాలని ప్రణాళికతో బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని ఆయన మండిపడ్డారు. పల్నాడు వాటర్ గ్రిడ్ గురించి హరీష్ రావు, కేటీఆర్ ప్రధానంగా ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వమే దీనికి కారణమని అర్ధసత్యాలు, అబద్ధాలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

పల్నాడు వాటర్ గ్రిడ్ - అసలు నిజం ఏంటి?

పల్నాడు వాటర్ గ్రిడ్ పనులను మేం అడ్డుకోలేదన్నట్లుగా బీఆర్ఎస్ చెబుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2022, ఫిబ్రవరి 16న వైఎస్ జగన్ ఏపీ సీఎంగా, తెలంగాణలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు జీవో నంబర్ 56ను విడుదల చేశారని గుర్తుచేశారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.1,200 కోట్లతో పల్నాడు, గుంటూరు జిల్లా తాగునీటి కోసం తీసుకున్నారని, కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్లతో మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చేలా పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన జీవో, అనుమతులపై కృష్ణా బోర్డు దగ్గర కానీ, జల్ జీవన్ మిషన్ దగ్గర కానీ 02



నాగార్జున సాగర్ వద్ద
ఏపీ అక్రమ నిర్మాణం

- తెలంగాణ నీటిని దోచే కుట్ర!
- KRMBకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్
- జలసౌధ వద్ద పోలీసుల ఆంక్షలు, ఉద్రిక్తత 02

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: నాగార్జున సాగర్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుంటే, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సోయి లేకుండా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వ జలదోపిడీ కుట్రలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల బీఆర్ఎస్ నాయకుల బృందం జలసౌధలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయించాలని లిఖితపూర్వకంగా లేఖ అందజేశారు.



కాంగ్రెస్‌కు 90 సీట్లు
ఎలా వస్తాయి?

- రేవంత్ రెడ్డికి బండి సంజయ్ ప్రశ్న
- హామీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన సంజయ్
- నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2,500 ఏవని నిలదీత
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా

కరీంనగర్ నవంబర్ 23, : తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 90 స్థానాలు ఎలా వస్తాయంటూ సీఎం రేవంత్‌రెడ్డిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 11

కాంగ్రెస్‌లో ముఠా తగాదాలు లేవు..

- కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జితో భేటీ తర్వాత మంత్రి పొంగులేటి
- ప్రభుత్వంపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదన్న మంత్రి
- కొత్త ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి గాంధీ భవన్‌కు వచ్చిన బీఎం సందీప్
- మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మలతో ఇన్‌చార్జి విడివిడిగా సమావేశాలు
- రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపే లక్ష్యంగా దిశానిర్దేశం
- ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి వ్యవహారంపై నేతల ఆరా!



హైదరాబాద్ నవంబర్ 23, : కాంగ్రెస్‌లో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని, ప్రభుత్వ పాలనపై ప్రజల్లోనూ ఎలాంటి వ్యతిరేకత లేదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ 11



పార్టీ ఫిరాయింపుల చట్టంపై సుప్రీంకోర్టు కీలక అడుగు

కేంద్రానికి, ఎన్నికల సంఘానికి నోటీసులు!

- ఫిరాయింపుదారులు రాజీనామా చేసినా విచారణ తప్పదా?
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం విచారణ
- ఫిరాయింపుల చట్టంలో సమగ్ర సంస్కరణలు తేవాలని పిల్ 02
- దేశవ్యాప్తంగా చర్చ

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: దేశ రాజకీయాల్లో ఎప్పటి నుంచో పెద్ద చర్చనీయాంశంగా ఉన్న పార్టీ ఫిరాయింపుల

నా ప్లాన్‌తో వెళ్తే 100 సీట్లు, రేవంత్ ప్లాన్‌తో వెళ్తే 90 సీట్లు

- సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మా ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదు
- ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌కే పట్టం కడతారన్న కోమటిరెడ్డి

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర:



తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన ప్లాన్‌తో ముందుకు వెళ్తే 100 సీట్లు గెలుస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాన్‌తో వెళ్తే 90 సీట్లు గెలుస్తామని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మా ప్రభుత్వంపై ఎలాంటి 02

కృష్ణా డెల్టాకు నీళ్లివ్వలేమన్న తెలంగాణ, ఇవ్వాల్సిందేనన్న ఏపీ..



- ఎటూతేలకుండానే ముగిసిన కేఆర్ఎంబీ సమావేశం
- కృష్ణా జలాల కేటాయింపుల వివాదం
- అసంపూర్ణంగా ముగిసిన కేఆర్ఎంబీ భేటీ 02
- 19 టీఎంసీలు కోరిన ఏపీ
- కృష్ణా డెల్టాకు నీరివ్వడం సాధ్యం కాదన్న తెలంగాణ
- డెల్టా అవసరాల కోసం పట్టుబట్టిన ఏపీ అధికారులు

యువ ఐపీఎస్ అధికారులకు
తెలంగాణ పోలీసింగ్ పాఠాలు

- TGPAలో 4 వారాల ప్రత్యేక శిక్షణ షురూ
- సైబర్ నేరాలు, డ్రగ్స్, ఫేక్ న్యూస్‌పై అప్రమత్తంగా ఉండాలి
- డీజీపీ అభిలాష బిష్ట్ కీలక సూచనలు
- బాధితుల పట్ల మానవత్వం, నిందితుల పట్ల చట్టం 02
- ఇదే నూతన పోలీసింగ్ మంత్రం



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 23, విజన్ ఆంధ్ర: తెలంగాణ పోలీస్ వ్యవస్థలోకి అడుగుపెడుతున్న యువ ఐపీఎస్ అధికారులకు క్షేత్రస్థాయి వాస్తవాలను, నూతన సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలను నేర్పించేందుకు ఆర్.బి.వి.ఆర్. తెలంగాణ

పోలీసింగ్ అంటే నేర నియంత్రణ మాత్రమే కాదు, ప్రజలకు భరోసా కల్పించడమే

- ట్రైనీ డీఎస్పీలకు ఎస్పీ జానకి కీలక సూచనలు, • మహబూబ్‌నగర్‌కు ఐదుగురు ట్రైనీ డీఎస్పీలు , • 6 నెలల పాటు క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ శిక్షణ

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న యువ అధికారులకు జిల్లా ఎస్పీ డి. జానకి కీలక దిశానిర్దేశం చేశారు. పోలీసింగ్ అంటే కేవలం నేరాలను నియంత్రించడం మాత్రమే కాదని, ప్రజలకు భరోసా కల్పించడం, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజాసేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం కూడా అని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న అధికారే నిజమైన సమర్థవంతమైన అధికారి అవుతారని తెలిపారు. 02



పోలీసింగ్ అంటే నేర నియంత్రణ మాత్రమే కాదు, ప్రజలకు భరోసా కల్పించడమే

పోలీస్ శాఖలో శిక్షణలో భాగంగా ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం మహబూబ్‌నగర్ జిల్లాకు కేటాయించబడిన ఐదుగురు ట్రైనీ డీఎస్పీలు సోమవారం జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేశారు. దానం నవీన్, పులి సాయితేజ, నేహా అగర్వాల్, కిషన్ పటేల్, కె. సుజాత ఈ నెల నవంబర్ 23వ తేదీ నుండి 2027 మే 9వ తేదీ వరకు దాదాపు 6 నెలల పాటు జిల్లాలో ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు. ఈ శిక్షణలో వారు జిల్లాలోని వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తూ క్షేత్రస్థాయి విధులను ప్రత్యక్షంగా తెలుసుకుంటారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ట్రైనీ డీఎస్పీలతో సమావేశమై జిల్లాలోని వివిధ పోలీస్ విభాగాలు, వాటి విధులు, బాధ్యతలు, పోలీస్ శాఖ పనితీరుపై వివరంగా వివరించారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ ఎలా ఉండాలి, కేసుల దర్యాప్తులో ఎలాంటి మెలకువలు పాటించాలి, నేరాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, శాంతిభద్రతల పరిరక్షణలో అధికారుల పాత్ర ఏమిటి, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

శిక్షణ సమయంలో కేవలం పరిశీలనకే పరిమితం కాకూడదని ఎస్పీ గట్టిగా చెప్పారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, ప్రతి ఫైల్‌ను, ప్రతి కేసును లోతుగా అర్థం చేసుకోవాలని తెలిపారు. సీనియర్ పోలీస్ అధికారుల అనుభవాలను తెలుసుకుంటూ విధి నిర్వహణలోని మెళకువలను నేర్చుకోవాలని సూచించారు. పుస్తకాల్లో చదివిన జ్ఞానం ఒక ఎత్తైతే, క్షేత్రస్థాయిలో వచ్చే అనుభవం మరో ఎత్తు అని, ఆ అనుభవమే భవిష్యత్తులో వారిని మంచి అధికారులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు.

భవిష్యత్తులో పోలీస్ విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తెలిపారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే నిర్ణయాత్మక సామర్థ్యం, వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతో అవసరమని చెప్పారు. ఒత్తిడిలో కూడా ప్రశాంతంగా ఆలోచించి, నిష్పక్షపాతంగా వ్యవహరించే గుణం అధికారికి ఉండాలని సూచించారు.

ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ ప్రత్యేకంగా సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుడికి భరోసా ఇవ్వాలని, వారి ఫిర్యాదును ఓపికగా వినాలని, చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని చూరగొంటూ బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన పోలీస్ అధికారులుగా ఎదగాలని ట్రైనీ డీఎస్పీలకు దిశానిర్దేశం చేశారు.

ఈ ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా ట్రైనీ డీఎస్పీలు వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తూ పోలీస్ పరిపాలన, క్షేత్రస్థాయి విధులు, దర్యాప్తు ప్రక్రియలు, ప్రజాసేవకు సంబంధించిన అంశాలపై ప్రత్యక్ష అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యాలను పొందనున్నారు.

కృష్ణా డెల్టాకు నీళ్లివ్వలేమన్న తెలంగాణ, ఇవ్వాల్సిందేనన్న ఏపీ..

హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా సోమవారం జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. నాగార్జునసాగర్ నుంచి నీటి కేటాయింపులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో నీటి పంపకాల అంశాన్ని పూర్తిస్థాయి బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయించాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ అవసరాల నిమిత్తం 19 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరగా, తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు తమకు 21 టీఎంసీలు అవసరమని ప్రతిపాదించింది. ఇరు రాష్ట్రాలు తమ అవసరాల మేరకు నీటి విడుదలకు పట్టుబట్టడంతో బోర్డు ఎలాంటి నిర్ణయాన్ని ఖరారు చేయలేకపోయింది. ఇదే సమయంలో తెలంగాణ అధికారులు పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని లేవనెత్తగా, ఆ పనులను గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షిస్తోందని, తమ వద్ద ఆ వివరాలు లేవని ఏపీ జలవనరుల శాఖ అధికారులు స్పష్టం చేశారు.

సమావేశం అనంతరం తెలంగాణ ఇంజినీర్-ఇన్-చీఫ్ రమేశ్‌బాబు మీడియాతో మాట్లాడుతూ...

ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో కేవలం 45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. వచ్చే ఏడాది జూలై వరకు ఈ నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల కోసమే జూలై వరకు కనీసం 15 టీఎంసీలు తప్పనిసరిగా అవసరమవుతాయని, మరో 5 టీఎంసీల వరకు ఆవిరయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ క్రమంలో సాగర్ నీటిని కేవలం తాగునీటి అవసరాలు, కుడి, ఎడమ కాల్వల పరిధిలోని అవసరాలకే వినియోగించాలని తాము స్పష్టం చేశామన్నారు. కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ నుంచి చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని తేల్చిచెప్పినట్లు వెల్లడించారు. హైదరాబాద్ తాగునీటి కోటా పోను మిగిలిన 25 టీఎంసీల వినియోగంపై మాత్రమే చర్చించాలని బోర్డుకు సూచించామన్నారు. ఏపీకి ఇప్పటికే పులిచింతలలో 42 టీఎంసీల నీరు ఉందని, పట్టిసీమ ద్వారా కూడా డెల్టాకు నీరు చేరుతోందని గుర్తుచేశారు.

మరోవైపు ఏపీ ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి మాట్లాడుతూ...

కృష్ణా డెల్టా అవసరాల కోసం నీటిని విడుదల చేయాల్సిందేనని తాము బోర్డు వద్ద గట్టిగా పట్టుబట్టామని తెలిపారు. డెల్టా తాగు, సాగునీటి అవసరాలపై 10 రోజుల క్రితమే కేఆర్ఎంబీకి అధికారికంగా లేఖలు కూడా రాసినట్లు పేర్కొన్నారు. ఇక పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై ఈ భేటీలో ఎలాంటి చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో, త్వరలోనే నిర్వహించనున్న కేఆర్ఎంబీ పూర్తిస్థాయి బోర్డు సమావేశంలోనే కృష్ణా జలాల తాజా కేటాయింపులపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.?

నా ప్లాన్‌తో వెళ్తే 100 సీట్లు, రేవంత్ ప్లాన్‌తో వెళ్తే 90 సీట్లు

వ్యతిరేకత లేదని, ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌కే పట్టం కడతారని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో చేరువయ్యాయని అన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, యువతకు ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని తెలిపారు. అందుకే ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదని, ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఇదే సమయంలో ఎన్నికల వ్యూహంపై కూడా ఆయన తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. తన వద్ద ఒక ప్లాన్ ఉందని, ఆ ప్లాన్‌తో ముందుకు వెళ్తే 100 సీట్లు గెలుస్తామని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాన్‌తో వెళ్లినా 90 సీట్లు ఖచ్చితంగా గెలుస్తామని చెప్పారు. అంటే ఏ ప్లాన్‌తో వెళ్లినా కాంగ్రెస్ విజయం ఖాయమని, కేవలం సీట్ల సంఖ్యలో మాత్రమే తేడా ఉంటుందని ఆయన అర్థం వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యల ద్వారా కాంగ్రెస్ గెలుపుపై తనకు ఉన్న పూర్తి నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యల వెనుక రాజకీయ అర్థాలు కూడా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకుడు. పార్టీలో ఆయనకు ప్రత్యేకమైన స్థానం ఉంది. తనకు కూడా తనదైన వ్యూహం, తనదైన ప్రణాళిక ఉందని చెప్పడం ద్వారా, పార్టీలో తన ప్రాధాన్యాన్ని చాటుకున్నారని అంటున్నారు. అదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కూడా ఆయన ప్రశంసించారు. రేవంత్ ప్లాన్‌తో కూడా 90 సీట్లు వస్తాయని చెప్పడం ద్వారా, పార్టీలో ఐక్యతను చాటే ప్రయత్నం చేశారని చెబుతున్నారు. మరోవైపు ప్రతిపక్షాలు మాత్రం కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కానీ కోమటిరెడ్డి మాత్రం ఆ ఆరోపణలను కొట్టిపారేశారు. ప్రజలు తమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదిస్తారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, కోమటిరెడ్డి చేసిన 100 సీట్లు, 90 సీట్ల వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ వ్యాఖ్యలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఈ వ్యాఖ్యలు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి.

యువ ఐపీఎస్ అధికారులకు తెలంగాణ పోలీసింగ్ పాఠాలు

పోలీస్ అకాడమీ (ఓ+క్రూ)లో నాలుగు వారాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఈ రోజు ప్రారంభమైంది.

78వ ఆర్.ఆర్. (2025) బ్యాచ్‌కు చెందిన ఇద్దరు ఐపీఎస్ ప్రొబేషనరీ అధికారులు ఎన్. చేతన రెడ్డి, హర్షా దబారియాలు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. వీరిద్దరూ రాబోయే రోజుల్లో తెలంగాణలోని వివిధ జిల్లాల్లో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకు ముందు తెలంగాణ నేల, ప్రజలు, సంస్కృతి, శాంతిభద్రతల సవాళ్లపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం.

ఏకశిల భవనంలో ఘన ప్రారంభం

ఏకశిల అడ్మినిస్ట్రేటివ్ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్, డీజీపీ అభిలాష బిష్ట్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా డీజీపీ అభిలాష బిష్ట్ ప్రొబేషనరీ అధికారులను ఉద్దేశించి చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఐపీఎస్ అధికారులు పోలీస్ వ్యవస్థలో కీలకమైన నాయకత్వ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని, వారి నిర్ణయాలు, నాయకత్వ లక్షణాలు పోలీసింగ్ వ్యవస్థ పనితీరుపై నేరుగా ప్రభావం చూపుతాయని ఆమె పేర్కొన్నారు.

నేరాల స్వరూపం మారుతోంది – కొత్త చట్టాలపై పట్టు అవసరం

మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా నేరాల స్వరూపం కూడా వేగంగా మారుతోందని డీజీపీ అభిలాష బిష్ట్ హెచ్చరించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, డ్రగ్స్ సంబంధిత నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు నూతన చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కేవలం పుస్తకాల జ్ఞానంతో సరిపోదని, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

నైతిక విలువలు, క్రమశిక్షణే పోలీసు అధికారికి ఆభరణం

పోలీసు అధికారుల విధి నిర్వహణలో వృత్తిపరమైన నైతిక విలువలు, క్రమశిక్షణ, ప్రజలతో వ్యవహరించే తీరు అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. పోలీసు అధికారులు తమ ప్రవర్తనలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. యూనిఫాం వేసుకున్న ప్రతి అధికారి ప్రజలకు భరోసా ఇవ్వాలని, భయం కాదని ఆమె గుర్తుచేశారు.

ఫేక్ న్యూస్, సైబర్ మోసాలు – పోలీసుల ముందున్న పెద్ద సవాలు

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం, అసత్య వార్తలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, వాటి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ తెలిపారు. ఒక చిన్న ఫేక్ న్యూస్ కూడా పెద్ద శాంతిభద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. సైబర్ ప్రపంచంలో అమాయక ప్రజలు మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇలాంటి నేరాలను అరికట్టడం పోలీసులకు ఒక ప్రధాన సవాలుగా మారిందని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు కూడా పోలీసు వ్యవస్థ ముందున్న ముఖ్యమైన సవాళ్లని వివరించారు.

బాధితుల పట్ల మానవత్వం – నిందితుల పట్ల చట్టం

పోలీస్ అధికారులు బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారి సంతృప్తి ఎంతో ముఖ్యమని డీజీపీ కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో తిరిగి వెళ్లాలని సూచించారు. నిందితుల పట్ల చట్ట ప్రకారం వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు.

4 వారాల్లో ఏం నేర్పిస్తారు? – కోర్సు డైరెక్టర్ వివరణ

ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ డాక్టర్ చేతన, ఐపీఎస్ మాట్లాడుతూ, ఈ నాలుగు వారాల శిక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయ, భౌగోళిక పరిస్థితులు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు, తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ అభివృద్ధి, రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితులు తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా స్థానిక పరిస్థితులు, పోలీసు విధానాలు, ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తామని వివరించారు. సీనియర్ అధికారుల అనుభవాలను, కేస్ స్టడీలను కూడా ఈ శిక్షణలో భాగంగా చెబుతామని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐపీఎస్‌తో పాటు డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన, ఐపీఎస్, జి. కవిత, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, డీఎస్పీలు, కోర్సు కోఆర్డినేటర్లు వేముల భాస్కర్, ఆదూరి శ్రీనివాసరావు, శ్రీరాములు, డాక్టర్ రమాదేవి, ఇతర రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నాలుగు వారాల పాటు కొనసాగనుంది. ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ఈ ఇద్దరు ఐపీఎస్ అధికారులు జిల్లాల్లో క్షేత్రస్థాయి శిక్షణకు వెళ్లనున్నారు.

నాగార్జున సాగర్ వద్ద ఏపీ అక్రమ నిర్మాణం

జలసౌధ వద్ద ఉద్రిక్తత – మీడియాకు కూడా నో ఎంట్రీ

కేఆర్ఎంబీ చైర్మన్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలను జలసౌధ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు భారీగా మోహరించి అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలకు లోపలికి అనుమతి లేదంటూ పోలీసులు తేల్చి చెప్పారు. దీంతో గేటు తెరుచుకొని లోపలికి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వాగ్వాదం, తోపులాట వాతావరణం ఏర్పడింది.

కేఆర్ఎంబీ వద్ద కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. ఉద్యోగులను సైతం లోపలికి అనుమతించని పోలీసులు, మీడియాను కూడా లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కేఆర్ఎంబీ వద్ద మొదటిసారి ఇలాంటి ఆంక్షలు పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నిజాలను బయటకు రాకుండా అడ్డుకునేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోందా? అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. చివరకు బీఆర్ఎస్ బృందం అధికారులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

ఏపీ ప్రభుత్వం ఏం చేస్తోంది?

నాగార్జున సాగర్ వద్ద ఆంధ్ర ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించడానికి నిర్మాణం చేపట్టిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై కేఆర్ఎంబీకి, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు, తెలంగాణ రాష్ట్రానికి సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించిందని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం ఉమ్మడి ప్రాజెక్టుల వద్ద ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నా కేఆర్ఎంబీ అనుమతి తప్పనిసరి. కానీ ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనలను పట్టించుకోకుండా అక్రమంగా పనులు చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.

సబితా ఇంద్రారెడ్డి ఫైర్ – కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదు

ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఏపీ ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టు కడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం సోయి లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నాగార్జున సాగర్ వద్ద జలదోపిడీకి ప్రయత్నిస్తున్న ఏపీ ప్రభుత్వ కుట్రలను ఆపాలని కేఆర్ఎంబీ అధికారులకు ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు.

ఇప్పటికే హైదరాబాద్ నగరంలో రోజుకు 10 వేల ట్యాంకర్లు వాడుతున్నారని, ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ఇంకా ఎక్కువ నీటి కొరత వస్తుందని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సోయి తెచ్చుకుని ఈ విషయంలో ఏపీ ప్రభుత్వ కుట్రలను ఆపాలని డిమాండ్ చేస్తున్నామని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల తాగునీరు, సాగునీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేశారు.

జగదీష్ రెడ్డి సంచలన ఆరోపణలు – 2.5 కోట్ల మందికి ముప్పు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే నాగార్జున సాగర్ నుంచి తన వాటా కంటే ఎక్కువ నీటిని వాడుకుందని ఆరోపించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నీటిని ఆంధ్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి సర్కార్ కట్టబెట్టిందని ఆయన సంచలన ఆరోపణ చేశారు.

పార్టీ ఫిరాయింపుల చట్టంపై సుప్రీంకోర్టు కీలక అడుగు

చట్టంపై సుప్రీంకోర్టు కీలక అడుగు వేసింది. పార్టీ ఫిరాయింపుల చట్టంలో సమగ్ర సంస్కరణలు తేవాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిల్‌పై కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాజ్యాన్ని విచారించింది. పార్టీ ఫిరాయింపుల చట్టంలో ఉన్న లోపాలను సరిదిద్ది, మరింత పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని పిటిషనర్ కోరారు.

పిటిషనర్ ప్రధాన వినతి ఏంటి?

అనర్హత కేసు పెండింగ్‌లో ఉండగా, సంబంధిత ఎమ్మెల్యే లేదా ఎంపీ రాజీనామా చేసినా, విచారణను రద్దు చేయకూడదని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. ప్రస్తుతం చాలా సందర్భాల్లో అనర్హత వేటు పడకుండా తప్పించుకునేందుకు ఫిరాయింపుదారులు రాజీనామా చేసి, మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అనర్హత కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు రాజీనామా చేసినా, ఆ కేసు విచారణ కొనసాగించి, అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఫిరాయింపులకు పాల్పడే నేతలకు భయం ఉంటుందని, ప్రజల తీర్పును అవమానించే విధంగా పార్టీలు మారడం తగ్గుతుందని పిటిషన్‌లో వాదించారు.

ఫిరాయింపుల చట్టం – ఎందుకు చర్చ?

1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వ హయాంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకువచ్చారు. ఒక పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే లేదా ఎంపీ మరో పార్టీలోకి వెళ్తే అనర్హత వేటు వేయడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. కానీ గత కొన్నేళ్లుగా ఈ చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కూలిపోవడం, ఎమ్మెల్యేలు పార్టీలు మారడం జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. అనర్హతపై నిర్ణయం తీసుకోవాల్సిన స్పీకర్ నిర్ణయం ఆలస్యం చేయడం, ఫిరాయింపుదారులు రాజీనామా చేసి తప్పించుకోవడం, విలీనం పేరుతో పార్టీలు మారడం వంటివి ఈ చట్టాన్ని బలహీనం చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, గోవా వంటి రాష్ట్రాల్లో ఫిరాయింపుల వ్యవహారం పెద్ద చర్చకు దారితీసింది.

సుప్రీంకోర్టు విచారణ – ఏం జరగబోతోంది?

పిటిషనర్ వాదనలు విన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసి, వారి అభిప్రాయాన్ని తెలియజేయాలని ఆదేశించింది. ఫిరాయింపుల చట్టంలో సంస్కరణలు అవసరమా? లేదా? అనర్హత కేసు పెండింగ్‌లో ఉండగా రాజీనామా చేసినా విచారణ కొనసాగించాలా? అనే అంశాలపై కేంద్రం, ఎన్నికల సంఘం తమ వైఖరిని వెల్లడించాల్సి ఉంటుంది. ఈ కేసు విచారణ దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సుప్రీంకోర్టు ఏం నిర్ణయం తీసుకుంటుందో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

ఫిరాయింపుదారులకు షాక్ తప్పదా?

సుప్రీంకోర్టు పిటిషనర్ వాదనలతో ఏకీభవిస్తే, ఇకపై ఫిరాయింపులకు పాల్పడి రాజీనామా చేసినా తప్పించుకోవడం కుదరదు. అనర్హత కేసు కొనసాగుతుంది. అనర్హత వేటు పడితే కొంతకాలం ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి కూడా రావచ్చు. దీంతో పార్టీ మారే ఆలోచన చేసే నేతలు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన పార్టీని వదిలి, స్వార్థం కోసం పార్టీ మారే సంస్కృతికి ఈ నిర్ణయం అడ్డుకట్ట వేస్తుందని ప్రజాస్వామ్యవాదులు ఆశిస్తున్నారు.

తదుపరి విచారణపై ఉత్కంఠ

కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ విషయంలో ఏం సమాధానం ఇస్తాయో, సుప్రీంకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో ఇప్పుడు అందరూ చూస్తున్నారు. ఈ కేసు తదుపరి విచారణ దేశ రాజకీయాల్లో పెద్ద మార్పులకు దారితీస్తుందని భావిస్తున్నారు.

కృష్ణా జలాలను తాకట్టు పెట్టింది కేసీఆర్, హరీష్ రావులే

ఏనాడూ అభ్యంతరం చెప్పలేదని సీఎం అన్నారు. అనుమతులు ఇచ్చినప్పుడు అభ్యంతరం పెట్టలేదు, కేంద్ర ఆర్థిక సహకారంపై అభ్యంతరం చెప్పలేదు. కానీ ఇప్పటికిప్పుడు ప్రాజెక్టు మొదలైనట్లు బీఆర్ఎస్ పార్టీ హడావుడి చేస్తోందని విమర్శించారు. వచ్చే ప్రభుత్వాలు అడ్డుకుంటాయన్న ఉద్దేశంతోనే 2022లోనే జీవో ఇచ్చారని ఆయన అన్నారు. మా దృష్టికి రాగానే కృష్ణా బోర్డుకు ఫిర్యాదు చేశామని, పనులను ఆపాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మా చిత్తశుద్ధిని ప్రశ్నించాల్సిన అవసరం లేదని, మా బాధ్యతను ఎప్పటికప్పుడు నిర్వర్తిస్తూనే ఉంటామని సీఎం స్పష్టం చేశారు.

పోతిరెడ్డిపాడు - 2004 నుంచే తాకట్టు మొదలైంది

2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు మంత్రులుగా ఉన్నారని సీఎం గుర్తుచేశారు. అప్పుడే పోతిరెడ్డిపాడును 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచడానికి అనుమతులు ఇచ్చారని తాను సిద్దిపేటలో చెప్పానని అన్నారు. మార్చి 29, 2005న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన డిమాండ్ ఫర్ గ్రాంట్‌లో పోతిరెడ్డిపాడు నుంచి సామర్థ్యాన్

సంపాదకీయం

లాభాలే ముఖ్యమా...

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పారిశ్రామిక సంస్థలను ఉద్దేశించి సంధించిన కొన్ని కీలక ప్రశ్నలు కేవలం చప్పట్లతో సరిపెట్టేవికావు. ఆయా సంస్థలు వాటిపై లోతుగా ఆలోచించాల్సిన బాధ్యతలు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోంది. పరిశ్రమల పెట్టుబడులను ప్రోత్సహిస్తోంది. అయినప్పటికీ ఉద్యోగాల కల్పన ఆశించిన స్థాయిలో ఎందుకు లేదు? కార్పొరేట్ సంస్థల లాభాలు పెరుగుతున్నాయి. మరి ఉద్యోగుల జీతాలు అదే స్థాయిలో ఎందుకు పెరగడం లేదు? పరిశ్రమల లాభాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి? భారత దేశంలోనే భారీ మార్కెట్ ఉన్నప్పటికీ భారతీయ కంపెనీలు ప్రపంచ మార్కెట్లలో మరింత బలంగా ఎందుకు పోటీ పడడం లేదు ? దేశీయ మార్కెట్‌పై మాత్రమే ఆధారపడకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించే సామర్థాన్ని పరిశ్రమలు ఎందుకు పెంచుకోవడం లేదు?ఈ ప్రశ్నలు ఇప్పుడు కార్పొరేట్ రంగంలో చర్చనీయాంశం అవుతున్నాయి. ప్రభుత్వం కార్పొరేట్ పన్నును 30% నుండి 22%కి తగ్గించడంతో పాటు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చినప్పటికీ, ఆ ప్రయోజనాలను కంపెనీలు ఉద్యోగుల జీతాల పెంపుకు, కొత్త ఉద్యోగాల కల్పనకు ఎందుకు ఉపయోగించడం లేదని ఆయన ప్రశ్నించారు.నాణ్యత విషయంలో మార్పు. దేశీయ వినియోగదారులను తక్కువగా అంచనా వేయవద్దని, విదేశాలకు పంపే వస్తువులకే కాకుండా భారతీయులకు అందించే ఉత్పత్తులలోనూ అంతర్జాతీయ స్థాయి ('ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ') నాణ్యత ఉండాలని స్పష్టం చేశారు.? 'ఇండియా ఫస్ట్' నినాదం. వచ్చే 20 ఏళ్ల పాటు ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయంలోనూ 'ఇండియా ఫస్ట్' విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. దిగుమతుల తగ్గింపు, వ్యవసాయ పెట్టుబడులు. ఫార్మా ముడిసరుకులు, ప్రత్యేక స్టీల్, అల్యూమినియం వంటి రంగాల్లో దేశీయ తయారీని పెంచి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో కార్పొరేట్ పెట్టుబడులు పెరగాలన్నారు. పేదరిక నిర్మూలనపై వ్యాఖ్యలు. గత 12-13 ఏళ్లలో సరైన విధానాల వల్ల సుమారు 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారని ప్రధాని పేర్కొన్నారు. బడ్జెట్‌కు ముందు మరోసారి కొత్త రాయితీలు, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడమే కాదు, పారిశ్రామిక సంస్థలు ఎంతవరకు తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయో నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రధాని ప్రశ్నల సారాంశం వెల్లడించింది. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం భారతీయ కంపెనీల లాభాలు గత 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 4.8 శాతానికి చేరుకున్నాయి. లాభాల వృద్ధి 22.3 శాతం పెరిగింది. ఉపాధి వృద్ధి మాత్రం 1.5 శాతం మాత్రమే. ఉద్యోగుల వ్యయాల వృద్ధి 13 శాతం కాగా, నామమాత్రపు వేతన వృద్ధి 5 శాతం మాత్రమే. చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను, ఖర్చులను తగ్గించడం, ఉద్యోగులపై వ్యయాన్ని నియంత్రించడం, లాభాల మార్జిన్లు పెంచుకోవడం వంటి చర్యలు చేపడుతున్నాయి. కంపెనీల లాభాలు పెరుగుతుండడం స్వాగతించదగినదే. కానీ ఉద్యోగుల జీతాలు పెరగకుండా నిలిచిపోవడం, ఉద్యోగాల కల్పన మందగించడం జరిగితే ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులనుంచి వచ్చే డిమాండ్ బలహీన పడుతుంది. కార్మికులు కూడా వినియోగదారులే అన్న సంగతి మరిచిపోరాదు.ఉద్యోగుల వేతనాలు పెరిగితే, ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుందని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధ ఠాకూర్ అభిప్రాయం పడడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. వేతనాల పెరుగుదల అనేది కేవలం ఉద్యోగుల సంక్షేమం అంశం మాత్రమే కాదు. అది దేశీయ మార్కెట్‌ను బలోపేతం చేసే ఆర్థిక విధానం కూడా. పరిశ్రమల్లో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి, పరిశ్రమల విస్తరణకు అవకాశం కల్పించడానికి, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి, తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం 2019లో కార్పొరేట్ పన్ను రేటును సాధారణ దేశీయ కంపెనీలకు 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించింది. అలాగే పన్ను విధానాల్లో సంస్కరణలు, జిఎస్‌టి మార్పులు, వినియోగదారులకు పన్ను ఉపశమనం వంటి చర్యలు చేపట్టింది. ప్రభుత్వం పన్ను తగ్గించిందని ప్రతీ కంపెనీ వెంటనే ఉద్యోగాలను పెంచాల్సిందేనని చెప్పలేం. ఎందుకంటే పెట్టుబడి నిర్ణయాలపై మార్కెట్ డిమాండ్, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, వడ్డీరేట్లు, ముడిసరకు ధరలు కూడా ప్రభావం చూపుతాయి. అయితే రాయితీలు పొందుతున్న సంస్థలు తమ పెట్టుబడులు, ఉపాధి, ఉత్పాదకత ఫలితాలపై పారదర్శకమైన బాధ్యత వహించాల్సి ఉంది.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ

యూనియన్ బ్యాంక్ ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో దరఖాస్తుల ఆహ్వానం. డిసెంబర్, జనవరి నెలల్లో ఆరు రకాల శిక్షణా కోర్సులు.. 10వ తరగతి ఉత్తీర్ణులకు అవకాశం స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలి ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ డి.ఎం. శ్రీనివాస్ నాయక్



గద్వాల నవంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత నైపుణ్య శిక్షణ పొందుతూ స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ డి.ఎం. శ్రీనివాస్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 365 మంది నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ అందించామని,శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో పలువురు బ్యాంకుల రుణ సహకారంతో సొంతంగా వ్యాపార, ఉపాధి యూనిట్లు స్థాపించుకుని ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం సంస్థలో మగ్గం వర్క్,జూనియర్ బ్యూటీషియన్ కోర్సులకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఇదే క్రమంలో రాబోయే రెండు నెలల్లో ప్రారంభం కానున్న ఆరు రకాల ఉచిత శిక్షణా కోర్సులకు జోగులాంబ గద్వాల జిల్లాలోని అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.డిసెంబర్ 2026లో ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్ అండ్ సర్వీసింగ్,జనరల్ ఈడీపీ కోర్సులు ప్రారంభం కానుండగా, జనవరి 2027లో మహిళల కోసం ఎల్ఎంవీ డ్రైవింగ్,మహిళల టైలరింగ్,జనపనార (జూట్) ఉత్పత్తుల తయారీ కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాల్లో చేరేందుకు అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని,18 నుంచి 48 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు.అన్ని కోర్సులకు శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని,పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు, దరఖాస్తుల కోసం 7780368999, 9948959638 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ



శేరిలింగంపల్లి. నవంబర్ 23:(విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నారు పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందిశేరిలింగంపల్లి సర్కిల్ లో 9 మియాపూర్ సర్కిల్ లో 5Amenpur సర్కిల్ లో 3 నర్సింగ్ సర్కిల్లో 2పటాన్చెరు సర్కిల్ లో 1జోనల్ కార్యాలయంలో 3వినతులను స్వీకరించారు ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే మా లక్ష్యమని ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నామని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్ , కృష్ణ గౌడ్ కు అభినందనలు

శేరిలింగంపల్లి. నవంబర్ 23:(విజన్ ఆంధ్ర)పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ,ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ,పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్‌రంగారెడ్డి అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు గా నియమితులైన గంగాధర్, కృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా రవికుమార్ యాదవ్ ని వారి కార్యాలయంలో కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపినిచ్చిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ , కృష్ణ గౌడ్ లకు రవికుమార్ యాదవ్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, గుర్తింపు లభిస్తాయనడానికి వీరి నియామకాలే నిదర్శనమన్నారు.



బీసీల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు.తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి అర్బన్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామని నూతన నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు సీతారామ రాజు, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు గణేష్ ముదిరాజ్, అజయ్, మణి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు పట్టం కట్టిన టీడీపీ

అనంతపురం, నవంబరు 23,ఆంధ్రప్రదేశ్‌లో మండల పరిషత్ , జిల్లా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన వ్యూహం ఆ పార్టీ భవిష్యత్ నాయకత్వ పునాదులను ఎంత జాగ్రత్తగా నిర్మించుకుంటుందో స్పష్టమవుతోంది. ముఖ్యంగా జెడ్పీ చైర్మన్ జాబితాలో పరిటాల శ్రీరామ్ , చింతమనేని సాయి నవ్యశ్రీ , మజ్జి సిరి సహస్ర , సుగవాసి ప్రసాద్ బాబు వంటి రాజకీయ వారసుల పేర్లు ఉండటంతో?టీడీపీ కేవలం వారసులకే పెద్దపీట వేసిందనే ప్రచారం మీడియా, సోషల్ మీడియా వేదికలపై జోరుగా సాగింది. ప్రధాన స్రవంతి మీడియాకు, సామాన్య ప్రజలకు రాజకీయ కుటుంబాల పేర్లు సుపరిచితం కావడంతో సహజంగానే వారికే ఎక్కువ కవరేజ్ లభించింది. కానీ, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ గెలుచుకున్న 22 జెడ్పీ చైర్మన్ స్థానాలు, 533 ఎంపీపీ అధ్యక్ష పదవుల పూర్తి జాబితాను నిశితంగా పరిశీలిస్తే, అసలు వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉందని స్పష్టమవుతోంది.నిజానికి, భవిష్యత్ నాయకత్వాన్ని తయారుచేసే క్రమంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఈసారి అత్యంత అనూహ్యంగా,సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ కింది స్థాయి నుంచి కష్టపడి ఎదిగిన సామాన్య కార్యకర్తలకే ఎక్కువ అవకాశాలు కల్పించింది. జెడ్పీ చైర్మన్ల జాబితాలోనే తీసుకుంటే?విశాఖపట్నంలో గాడు అలివేణి, పోలవరంలో వంతల రాజేశ్వరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలో గొల్లపల్లి అమూల్య, ఎన్టీఆర్ జిల్లాలో కోట పుల్లమ్మ, గుంటూరులో ధార అరుణ, బాపట్లలో పుషడపు రోహిణి, ప్రకాశంలో కొక్కిలిగడ్డ ప్రభాకరరావు, కర్నూలులో చూడి ఉలిగయ్య, నంద్యాలలో షేక్ బ్రుహానుద్దీన్, అనంతపురంలో గంజే నాగరాజు, తిరుపతిలో హేమలత, చిత్తూరులో మాదలం శైలజ వంటి పేర్లు బయటి ప్రపంచానికి, రాష్ట్ర స్థాయి మీడియాకు పెద్దగా పరిచయం లేనివే. వీరంతా దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తూ, స్థానిక సమస్యలపై పోరాడుతూ క్షేత్రస్థాయి నుంచి ఎదిగిన నాయకులు.అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కైవసం చేసుకున్న 533 ఎంపీపీ అధ్యక్ష, 445 ఉపాధ్యక్ష పదవుల్లో దాదాపు 90 శాతానికి పైగా స్థానాలను పూర్తిగా సామాన్య కార్యకర్తలు, బడుగు, బలహీన, మైనారిటీ , గిరిజన వర్గాల నేతలకే అప్పగించారు

రేషన్ బియ్యంలో తూకం తగ్గింపు.. డీలర్లపై కేసులా?

కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన రేషన్ డీలర్లు

వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) సివిల్ సప్లై గోదాం నుంచి రేషన్ బియ్యం సరైన తూకం వేసిన తర్వాతనే రేషన్ డీలర్లకు సరఫరా చేయాలని వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు బచ్చు రాము కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రేషన్ డీలర్లకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంలో చాలా తక్కువ తూకంతో వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బస్తా 50.650 కిలోగ్రాములు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 40 నుంచి 48 కిలోల బస్తాలు మాత్రమే సరఫరా చేస్తున్నారని తెలిపారు. దీంతో రేషన్ డీలర్లు ప్రజలకు ఇవ్వాల్సిన బియ్యం తూకంలో తేడాలు రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొంతమందికి బియ్యం సరిపోవడం లేదని పేర్కొన్నారు. అధికారులు రేషన్ షాపులను తనిఖీ చేసినప్పుడు బియ్యం షార్టేజీ ఉన్నాయని రేషన్ డీలర్లపై కేసులు నమోదు చేసి డీలర్లను బాధ్యులను



చేస్తున్నారని ఆరోపించారు. కావున ప్రతి బస్తా 50.650 కిలోగ్రాముల తూకం వేసిన తర్వాతనే సరఫరా చేయాలని కోరారు.ముఖ్యమంత్రి ఎన్నికల హామీలలో భాగంగా రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ. 5,000/- & క్వింటాలుకు రూ. 300/- కమీషన్ ఇచ్చుటకు హామీ ఇచ్చినందున అట్టి హామీని అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు.డీలర్ల డిమాండ్లు :ముఖ్యమంత్రి హామీ మేరకు రూ. 5,000/- గౌరవ వేతనం & క్వింటాలుకు రూ. 300/- కమీషన్ ఇవ్వాలి.కమీషన్ కు బదులుగా ప్రతి నెల గౌరవ వేతనం రూ. 30,000/- ఇవ్వాలి. రేషన్ డీలర్ అకాల మరణం సంభవిస్తే రూ. 30,000/- దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం & రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ అందించాలి.రేషన్ షాపులకు వచ్చే సరుకు దింపుడు హమాలీ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి.కోవిడ్, కరోనా సమయాల్లో మరణించిన రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.రేషన్ షాపులకు తూకం తక్కువ బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్న వాటిని వాపసు తీసుకోవాలి.హమాలీ ఖర్చులు కాకుండా చాయ తాగడానికి & లారీ డ్రైవర్ బత్తా అని బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, దీనిని అరికట్టాలి. తాము ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని, చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డీలర్లు తెలిపారు. ప్రతి నెల షాపు కిరాయి, కరెంటు బిల్లు, హమాలీ ఛార్జీలు, హెల్పర్ వేతనం చెల్లించడంతో డీలరుకు ఏమీ మిగలడం లేదని, ప్రస్తుతం రేషన్ షాపులకు కేవలం ఒక్క బియ్యం మాత్రమే ఇస్తుండడంతో అరకొర కమీషన్ వస్తుండడంతో ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బచ్చు రాము, వీపనగండ్ల మండల అధ్యక్షుడు బసవరాజు, చిన్నంబాయి మండల అధ్యక్షుడు పుల్లారెడ్డి, పానగల్ మండల అధ్యక్షుడు శివరాములు, గోపాల్ పేట మండల అధ్యక్షుడు రామస్వామి, కొత్తకోట మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, బస్సురెడ్డిపల్లి వెంకటయ్య, బెక్కెం వెంకటయ్య, బొల్లారం గౌడ్, వెంకట్ రాములు, బాలయ్య, వెంకటయ్య తదితర డీలర్లు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో ఎస్పీ జానకి డబుల్ యాక్షన్ - వృద్ధులకు భరోసా, ఆగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్!

ప్రజావాణిలో వృద్ధుల ఫిర్యాదులకు ప్రత్యేక ప్రాధాన్యత అదే రోజు ఆగ్రిగోల్డ్ బాండ్ల ధృవీకరణ షెడ్యూల్ విడుదల

25 నుంచి 193 రోజుల పాటు 5 జిల్లాల బాధితులకు ధృవీకరణ - రోజుకు 250 మంది చొప్పున



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: పోలీసు వ్యవస్థలో ప్రజలకు మరింత చేరువయ్యే దిశగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ సోమవారం రెండు కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఒకవైపు ప్రజావాణిలో వచ్చిన వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించగా, మరోవైపు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆగ్రిగోల్డ్ బాధితులకు శుభవార్త చెప్పారు. ఈ నెల 25 నుంచి బాండ్ల ధృవీకరణ ప్రారంభం కానుందని ప్రకటించారు.ప్రజావాణిలో ఎస్పీ స్వయంగా విన్న ఫిర్యాదులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు చట్టపరిధిలో న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

వృద్ధులు వస్తే గౌరవం ఇవ్వండి - ఎస్పీ కీలక ఆదేశం

ముఖ్యంగా వృద్ధులు తమ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారికి తగిన గౌరవం, మర్యాద కల్పించాలని ఎస్పీ గారు సూచించారు. వారి ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని తెలిపారు.వృద్ధులు, మహిళలు, బలహీన వర్గాల పట్ల పోలీసులు సానుభూతితో వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదుపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత సమయంలో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఆగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరఅదే రోజు ఆగ్రిగోల్డ్ బాధితులకు పెద్ద శుభవార్త ప్రకటించారు ఎస్పీ జానకి. ఆగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్లు చేసి నష్టపోయిన బాధితులకు న్యాయం కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ ఆధ్వర్యంలో కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్ల వద్ద ఉన్న అసలు ఆగ్రిగోల్డ్ బాండ్లు, నగదు రసీదుల ధృవీకరణ మరియు నమోదు ప్రక్రియ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ ప్రక్రియలో భాగంగా 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రత్యేక కేంద్రాల్లో ఆగ్రిగోల్డ్ బాండ్ల ధృవీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పరిధిలో మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన బాధితుల బాండ్ల ధృవీకరణ ప్రక్రియ నిర్వహించనున్నారు.ఎక్కడ, ఎప్పుడు, ఎలా?ఈ ఐదు జిల్లాలకు చెందిన బాధితులు తమకు కేటాయించిన తేదీల్లో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి ఎదురుగా ఉన్న జxణ బిల్డింగ్ వద్దకు హాజరై అవసరమైన పత్రాలు సమర్పించి వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.పనివేళలు: పని దినాల్లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకురోజుకు గరిష్ఠంగా 250 మంది చొప్పున ధృవీకరణమొత్తం 193 రోజుల షెడ్యూల్ - 25 నవంబర్ 2026 నుంచి 30 జూలై 2027 వరకుసంప్రదించాల్సిన అధికారి: జి.రవిబాబు, ఇన్స్పెక్టర్, జజూ (xరా) - 8712659306 (ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు)ధృవీకరణకు తీసుకురావాల్సిన పత్రాలుడిపాజిటర్ జీవించి ఉన్న సందర్భంలో:- అసలు ఆగ్రిగోల్డ్ బాండ్ / నగదు రసీదు- బాండ్‌పై సంతకం చేసిన కలర్ జిరాక్స్ ప్రతి- ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులు

- బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతి- తాజా పాస్‌పోర్ట్ సైజు ఫొటో- డిపాజిటర్ మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్- ఏజెంట్ పేరు, మొబైల్ నంబర్ (తెలిస్తే)డిపాజిటర్ మరణించిన సందర్భంలో:నామినీ లేదా చట్టబద్ధ వారసులు మరణ ధృవీకరణ పత్రం, ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలతో పాటు అవసరమైన ఇతర పత్రాలను సమర్పించాలిబాధితులు గుర్తుంచుకోవాల్సిన ముఖ్య సూచనలు- అసలు ఆగ్రిగోల్డ్ బాండ్‌ను కేవలం ధృవీకరణ కోసం మాత్రమే చూపించాలి. అసలు బాండ్‌ను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదు. - బాండ్‌కు సంబంధించిన కలర్ జిరాక్స్ ప్రతిపై సంబంధిత డిపాజిటర్ / నామినీ / చట్టబద్ధ వారసుడు సంతకం చేసి సమర్పించాలి. - బ్యాంకు ఖాతాదారుని పేరు, ఖాతా సంఖ్య, xఖీూజ కోడ్ స్పష్టంగా కనిపించేలా చూడాలి- డిపాజిటర్ లేదా కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్ తప్పనిసరిగా అందించాలి సమర్పించిన పత్రాలకు రసీదు అందజేయబడుతుంది.- మండలాల వారీగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మాత్రమే సంబంధిత బాధితులు ధృవీకరణ కేంద్రానికి హాజరుకావాలి.మండలాల వారీగా షెడ్యూల్ - క్లుప్తంగానవంబర్ 2026: 25న అడ్డాకులతో ప్రారంభం, తర్వాత బాలానగర్, భూత్పూర్డిసెంబర్ 2026: భూత్పూర్, చిన్నచింతకుంట, దేవరకద్ర, గండీడ్, హన్వాడ, జడ్చర్ల, కోయిలకొండ, కోస్గి, మహబూబ్‌నగర్ రూరల్జనవరి - ఫిబ్రవరి 2027: మహబూబ్‌నగర్ రూరల్, మిడ్జిల్, మహమ్మదాబాద్, మూసాపేట, నవాబ్‌పేట, రాజాపూర్, అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, బిజినేపల్లి, చారకొండ, కల్వకుర్తి, కోడేరు, కొల్లాపూర్, లింగాల, నాగర్‌కర్నూల్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లిమార్చి - ఏప్రిల్ 2027: తాడూరు, తెలకపల్లి, తిమ్మాజిపేట, ఉప్పునుంతల, ఊర్కొండ, వంగూరు, వెల్దండ, దామరగిద్ద, ధన్వాడ, గుండుమాల్, కోస్గి, కొత్తపల్లి, కృష్ణ, మద్దూరు, మాగనూరు, మక్తల్, మరికల్, నారాయణపేట, నర్వమే - జూన్ 2027: సర్వ, ఊట్కూరు, ఐజ, అలంపూర్, గద్వాల, గట్టు, ఇటిక్యాల, మల్దకల్, మానవపాడు, రాజోలి, ఉండవెల్లి, వడ్డేపల్లి, అమరచింత, ఆత్మకూరు, ఖిల్లాఘనపూర్, గోల్‌పేట, కొత్తకోటజూలై 2027: కొత్తకోట, మదనాపురం, పానగల్, పెబ్బేరు, పెద్దమందడి, రేవల్లి, శ్రీరంగాపూర్, వీపనగండ్ల, వనపర్

అంతరించిపోతున్న జీవులపై, అవగాహన కల్పిస్తున్నా కాకతీయ విద్యాలయం



కామారెడ్డి బ్యూరో నవంబర్ 23 (విజన్ఆంధ్ర చిన్నారులకు)కలియుగంలో ముఖ్యంగా మూడు దశాబ్దాలలో అంతరించిపోయిన, వన్యప్రాణులు, జంతు జీవాలు పై విద్యాలయాలు విద్యార్థులకు, వాటి ప్రవర్తన, ప్రజలకు జరిగే మేలు పై విద్యార్థులకు ప్రైవేట్ విద్యా సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు, వన్య ప్రాణులు, ప్రవర్తన, మేలు, సమాజానికి, జీవరాసులు చేస్తున్న సహాయం, అవి లేకుంటే జరిగే అనర్థంపై చిన్నారులకు అవగాహన కల్పిస్తూ, పూర్తి సమాచారం తెలియజేస్తున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన సంగారెడ్డి ఎస్పీ

ప్రజల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాత విచారణ చేపట్టాలి: ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి: ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

మనమిత్ర యాప్ మొరాయింపు

భక్తులకు ఇక్కట్లుశ్రీశైల దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన మనమిత్ర యాప్ సక్రమంగా వనిచేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా శని, ఆదివారం, సోమవారం రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండి, రోజుకు సుమారు 20 వేల నుంచి 30 వేల మంది భక్తులు వస్తున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉండటం లేదని భక్తులు వాపోతున్నారు.మనమిత్ర యాప్‌లో సర్వర్ సమస్యల కారణంగా లడ్డూ ప్రసాదం బుకింగ్ కావడం లేదని, ఇతర ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని భక్తులు చెబుతున్నారు. పేరుకు మాత్రమే ఆన్‌లైన్ సేవలు ఉన్నాయని, క్షేత్రానికి వచ్చినప్పుడు అవి పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
వనపర్తి జిల్లా
గెజెట్ నెం. 98/2026 వనపర్తి సోమవారం తేదీ: 16.11.2026.
ఫైల్ నెం: జి/1375/2023
భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము, 2013
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19 (1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) ననుసరించి)
ఫారం – VII
రూడి ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)
తెలంగాణ ప్రభుత్వం / శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి గారు ప్రజా ప్రయోజనార్థం అవసర నిమిత్తం "ఆర్.బి.ఎల్.ఐ.ఎస్.పి-ఆర్.బి.ఎల్.ఐ-ప్యాకేజీ నెం. 17లోని రంగ సముద్రం బలెన్సింగ్ రిజర్వాయర్" నిర్మాణం కొరకు వనపర్తి జిల్లా, శ్రీరంగాపూర్ మండలములోని నాగరాల రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదాహరించిన భూమి 10116 చ.మీ గల సర్వే నెం 740 లోని ఖాళీ స్థలం పట్టా / ప్రభుత్వ భూములు సేకరించనైనది.
పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా మరియు శ్రీరంగాపూర్ మండలములోని నాగరాల గ్రామము పరిమితిలో గల ప్రామాణిక కొలత కంటే ఎక్కువ లేదా తక్కువ 10116 చ.మీ గల సర్వే నెం 740 లోని ఖాళీ స్థలం కొలిచే డివిజన్ భూమి, భూ సేకరణ ద్వారా సేకరణ చేసే భూముల వివరములు క్రింది విధంగా గలవు.
షెడ్యూల్
గ్రామం :నాగరాల మండలం : శ్రీరంగాపూర్ జిల్లా : వనపర్తి

క్ర. నం	సర్వే నెం	భూమి స్వభావం	భూమి వర్గీకరణ	భూ సేకరణ చేయ ప్రతిపాదిత భూ విస్తీర్ణం చ.మీ	పట్టాదారు/ అనుభవదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు	షెడ్డు / టోల్ / ట్రక్ లైన్ & ఇతరములు
1	740	పట్టా	మెట్ట	995	కే.నారాయణ తండ్రి రంగన్న	-
2				995	ఉప్పరి సరస్వతి భర్త ఉప్పరి అశోక్	-
3				1161	కే.ధర్మేందర్ తండ్రి కే.నారాయణ	-
4				995	నందిని కుదుంట్ల భర్త కే.ధర్మేందర్	
5				995	కుదుంట్ల హేమ శ్రీ తండ్రి కే.ధర్మేందర్	
6				995	కుదుంట్ల భరత్ కుమార్ తండ్రి కే.ధర్మేందర్	
7				995	ఉప్పరి అశోక్ తండ్రి ఉప్పరి పుల్లన్న	
8				995	మహేందర్ సాగర్ తండ్రి నారాయణ	
9				995	కుదుంట్ల పద్మ భర్త నారాయణ	-
10				995	లక్ష్మీ భర్త మహేందర్	
మొత్తం విస్తీర్ణం				10,116 చ.మీ		

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30 / 2013) ప్రకారం సంబంధిత భూమి యజమానుల /ఆసక్తి కలిగిన వారి నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప, సెక్షన్ 19(1) ప్రకారం రూడి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయునైనది. ఇట్టి భూ సేకరణ కారణంగా పునరావాసం కల్పించపలసిన కుటుంబాలు ఉన్నాయి.
భూసేకరణలోని సదరు ప్రాజెక్ట్ యొక్క నిర్మాణ సమయంలో భూమిలో, బొగ్గు, ఇసుము, స్టెట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ కు నిర్మాణములకు ఉపయోగితమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును, లేనిచో స్వీకరించబడవు.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి /భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, (భూసేకరణ), ఆర్.ఎల్.ఐ.ఎస్.పి-2 పెబ్బేర్, హెడ్ క్వార్టర్ ఐ.డి.ఓ.సి, వనపర్తి గారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో పరిశీలించుకోవచ్చును.
సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.పి.ఎస్.ఐ.ఎల్., యూనిట్ 2 – పెబ్బేర్
సం/- అదనపు కలెక్టర్, వనపర్తి
సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి
DIPR RO NO 1178-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 23-11-2026

వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణ వరంగల్‌కు గర్వకారణం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23(విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ జేఎన్ఎస్ లో జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా విద్యా, వైద్య రంగాల్లో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన వరంగల్‌ను క్రీడా రంగంలోనూ దేశస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 అధికారిక మస్కట్ 'నీలమణి' పోస్టర్‌ను మందిరంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిలతో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ. వరంగల్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు స్పోర్ట్స్ హబ్‌గా కూడా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ఇప్పటికే స్పోర్ట్స్ స్కూల్, స్పోర్ట్స్ స్టేడియం మంజూరు చేయడంతో పాటు ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణకు వరంగల్‌కు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులకు ప్రతిభను చాటుకునేందుకు ఖేలో ఇండియా వేదిక కల్పిస్తోందని, ఇలాంటి ప్రతిష్టాత్మక క్రీడా పోటీల నిర్వహణ వరంగల్‌కు దక్కడం ఈ ప్రాంత క్రీడా చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను గతంలో నిర్వహించిన పోటీల కంటే మరింత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సూచించారు. క్రీడాకారులకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాలు, రవాణా, భద్రత, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణతో వరంగల్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతలో క్రీడల పట్ల ఆసక్తి, క్రీడా ప్రతిభ మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవకాశం వరంగల్ ప్రజలందరికీ గర్వకారణమని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాలు, ప్రజలు సమష్టిగా సహకరించాలని వరంగల్ ఎంపీ డాకర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 పోటీలను హనుమకొండలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్ళగా వెంటనే స్టేడియం, స్పోర్ట్స్ స్కూలు మంజూరు చేశారని అన్నారు. జాతీయస్థాయి పోటీలను నిర్వహించే అవకాశం జిల్లాకు లభించడం గొప్ప విషయమని అన్నారు. క్రీడల నిర్వహణకు వచ్చిన అవకాశంతో జాతీయస్థాయిలో జిల్లా మంచి గుర్తింపు పొందే విధంగా సమన్వయంతో క్రీడల విజయవంతానికి కృషి చేయాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎనిమిదవ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలను హనుమకొండ జిల్లాలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్పోర్ట్స్, గేమ్స్ కు వరంగల్ నిలయంగా ఉందని, జిల్లాకు ఎంతో పేరు ఉందని అన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో భాగంగా నిర్వహించే అథ్లెటిక్స్ పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమన్వయంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలమంతా కలిసి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ తీసుకురావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం సెల్ఫీ పాయింట్ వద్ద ఎంపీ, ఎమ్మెల్యేలు ఫోటోలు గారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా అదనపు కలెక్టర్ రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా యువజన క్రీడల అధికారి కొత్త ప్రశాంత్, ఇతర అధికారులతో పాటు అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, జూడో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కైలాష్ యాదవ్, టెన్నీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మము నిత్య నూతనమైనది

పూర్వపు జాతీయ పరిషత్తు అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : సనాతన ధర్మమంటే నిత్య నూతనమైనదని పూర్వపు జాతీయ పరిషత్తు అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సనాతన ధర్మం ఒక కాలంలో ఉండి మరొక కాలంలో అదృశ్యమయ్యేది కాదు అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ లోని శ్రీ సత్య సాయి జ్ఞాన కేంద్రంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 101 వ జన్మదిన ఉత్సవాలను శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కలియుగంలో పరమాత్ముని నామస్మరణ మనిషిని నిష్కల్మషం చేస్తుందని , సేవ అనే రెండు అక్షరాలలో అనంతమైన శక్తి ఇమిడి ఉందని, జనాన్ని ఉద్ధరించడానికి శ్రీ సత్య సాయి బాబా అవతారం వచ్చిందని, అహం వదలి కోపం, ద్వేషం తగ్గించుకోవాలని వారు తెలిపారు. ద్వారకా నాథ్ మాట్లాడుతూ బాబా చెప్పినట్లు మనము అందరిని ప్రేమించాలి అందరిని సేవించాలి,ఇతరులను బాధించరాదని తెలిపారు. బాబా తెలిపినసత్య, ధర్మ,శాంతి ,ప్రేమ ,అహింస అను పంచ సూత్రాలను ఎల్లప్పుడు పాటించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో రామన్న, పద్మనాభరావు, గోపాల్ రెడ్డి, బంధప్ప గౌడ్, రాజశేఖర్, సతీష్ చంద్ర, పాపయ్య మనోహర్ ,కపిల్ దేవ్, అనురాధ ,వర్ధని తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి లో పుట్టపర్తి సాయిబాబా 101 పుట్టినరోజు వేడుకలు



భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర)జయశంకర్ జిల్లాలోని పుట్టపర్తి సత్యసాయిబాబా వారి 101 పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తి పాటలు భజనలు మరియు ఉయ్యాల పాటలు పాడి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం 600 మందికి అన్నదానం చేశారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలని ఒకరి పట్ల ఒకరు ప్రేమానురాగాలు కలిగి ఉండాలని మరియు వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు.ప్రతి సంవత్సరం మరింత భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యసాయి బబా జన్మదిన వేడుకలు చేయాలని కోరుతున్నాంజిల్లా అధ్యక్షులు జప్త. మల్లారెడ్డి ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీ ప్రకాష్ ని శాలువాతో సన్మానించారు.

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

-ప్రజావాణికి 59 వినతులు



సంగారెడ్డి బ్యూరో , నవంబర్ :23(విజన్ ఆంధ్ర)ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కార్యక్రమానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు స్వయంగా ఆలకించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు వినతులను పంపిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా పరిశీలించి, సమస్యల సత్వర పరిష్కారం పై దృష్టి సారించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. డివిజన్ల వారీగా సంగారెడ్డి డివిజన్‌లో 16, నారాయణఖేడ్ డివిజన్‌లో 8, జహీరాబాద్ డివిజన్‌లో 1 వినతి అందగా, కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 34 వినతులు అందాయనీ ,అందోల్ డివిజన్‌లో ఎలాంటి వినతులు అందలేదని అధికారులు వెల్లడించారు. ప్రజావాణిలో రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, పోలీస్, నీటిపారుదల, పౌరసరఫరాలు, విద్యుత్, మైనార్టీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం, జిల్లా ఇంటర్మీడియట్ విద్య, లీడ్ బ్యాంక్, ఎస్సీ సంక్షేమం, డీఆర్‌డీఏ, గృహనిర్మాణం, రిజిస్ట్రేషన్లు, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీకి ఎంపికైన ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థిని



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23(విజన్ ఆంధ్ర) ;-ఓటర్లలో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమం (ఎశీవతీం-ూాఘుతీవఅవం౦్రాతీశీస్త్రతీఖుఎఎవ) లో భాగంగా వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంజమలాపురంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం. కారుణ్య శ్రీలిలి ప్రతిభ కనబరిచి, జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీకి ఎంపికైంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. శైలజా రాణి, తరగతి ఉపాధ్యాయురాలు బి.ప్రవంతి, ఇతర ఉపాధ్యాయులు బి.శిరీష, బి.సంధ్య విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

మహిళలు, పిల్లల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న హింస, వేధింపుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్న... రాధాభాయి

భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం, సఖి, భరోసా కేంద్రాల సందర్శన-- అన్ని విభాగాల సిబ్బందితో సమీక్షమహిళల సంక్షేమం, భద్రతతో పాటు 18 సంవత్సరాల లోపు బాలికల రక్షణ, హక్కుల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు రాధాభాయి సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సందర్శించి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, బాలికల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న హింస, వేధింపుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళలతో పాటు 18 సంవత్సరాల లోపు బాలికల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, బాలికలపై లైంగిక వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాలికలు ఆపదలో ఉన్నప్పుడు తక్షణ సహాయం అందించి, వారికి అవసరమైన రక్షణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాస సేవలను కల్పించాలని తెలిపారు.అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, కౌన్సెలింగ్, వైద్య మరియు న్యాయ సహాయం, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ బాధిత మహిళలు, బాలికలకు అందిస్తున్న సేవలు, కేసుల నిర్వహణ, సంబంధిత శాఖల సమన్వయంతో అందిస్తున్న సహాయంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి, డీసీపీయూ, డీహెచ్ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



పాఠాల ముసుగులో బలవంతపు మతబోధనకు పాల్పడితే సహించేది లేదు సెయింట్ క్లారెట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు

కాగజ్‌నగర్ (విజన్ ఆంధ్ర): విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించాల్సిన విద్యాసంస్థలు పాఠాల ముసుగులో చిన్నారులపై బలవంతపు మతబోధనకు పాల్పడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హిందూ జాగరణ మంచ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు స్పష్టం చేశారు. కాగజ్‌నగర్ పట్టణ పరిధిలోని సెయింట్ క్లారెట్ స్కూల్ యాజమాన్యం తీరుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల విద్యాశాఖ అధికారి, సబ్ కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేశారు. పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని బైబిల్‌లోని అంశాలను తప్పనిసరిగా చదువుకొని రావాలని యాజమాన్యం ఒత్తిడి చేసినట్లు విద్యార్థి తండ్రి ఆరోపించారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్, పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించగా, క్రిస్టియన్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించకూడదని, తాము ఇలాగే చేస్తామని, మీకు తోచింది చేసుకోవచ్చని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బలవంతపు మతబోధన చేయడం తగదని నాయకులు పేర్కొన్నారు. విద్యాసంస్థలు విద్యార్థులకు విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయని తెలిపారు. చిన్నారుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులను కాపాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

అయ్యప్ప భక్తులకు అన్నదాన సేవ



సంగారెడ్డి: సంగారెడ్డిలోని శ్రీ నవరత్నాల దేవస్థానంలో ఈ నెల 24 నుంచి జనవరి 15 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 1 గంటకు అయ్యప్ప స్వామి దీక్షాధారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహి ంచనున్నారు. అన్నదాన కార్యక్రమంలో దీక్షాధారులు పాల్గొని ప్రసాదం స్వీకరించాలని, భక్తులు తమ వంతు ధన సహాయం అందించి సేవా కార్యక్రమానికి సహకరించాలని శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాహితీ రాము గురుస్వామి కోరారు. ?? స్వామియే శరణం అయ్యప్ప ??

తస్మాత్ జాగ్రత్త పోలీసులు ఉన్నారు

– అర్ధరాత్రి ఆపరేషన్ కవచ్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

– సిబ్బంది అప్రమత్తత, విధి నిర్వహణ తీరును పరిశీలించి దిశా నిర్దేశం చేసిన ఎస్పీ







కామారెడ్డి బ్యూరో నవంబర్ 23 (విజన్ఆంధ్ర)తస్మాత్ జాగ్రత్త, జిల్లాలో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని అర్ధరాత్రి ఆపరేషన్ కొనసాగుతుందని కామెడీ ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలకు సూచించారు. అర్ధరాత్రి ఆపరేషన్ కవచ్ పాయింట్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది అప్రమత్తత, విధి నిర్వహణ తీరును పరిశీలించి, తనిఖీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, వాహనాల తనిఖీల్లో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ పోలీసుల ప్రథమ కర్తవ్యమని, నేరాల నియంత్రణకు నిరంతర నిఘా, పటిష్టమైన తనిఖీలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. జిల్లావ్యాప్తంగా ఆపరేషన్ కవాచ్ నిర్వహిస్తున్నామని ప్రజలు పోలీసులకు సహకరించాలని, కరుడుగట్టిన నేరస్తులను పట్టుకున్నామని, క్రిటికల్ గా ఉన్న కేసులను సైతం జిల్లా పోలీస్ యంత్రాంగం చేదించిందన్నారు. ప్రజలు, మీడియా సహకారం అత్యంత అవసరమన ఒక ప్రటనలో కోరారు.

సర్ సిల్క్ భూముల నిర్వాసితుల కోసం కోనేరు కోనప్ప న్యాయపోరాటం హైకోర్టులో కీలక ముందడుగు.. ఈ నెల 30కి తదుపరి విచారణ



కాగజ్‌నగర్ నవంబర్ 23(విజన్ ఆంధ్ర): సర్ సిల్క్ భూముల నిర్వాసితులకు న్యాయం చేయాలనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేపట్టిన న్యాయపోరాటంలో కీలక ముందడుగు పడింది. నిర్వాసితుల హక్కుల పరిరక్షణ కోసం కోనప్ప చేస్తున్న ప్రయత్నాలు ఫలితాన్నిచ్చే దిశగా ముందుకు సాగుతున్నాయి. సర్ సిల్క్ భూముల సమస్యపై దాఖలైన పిటిషన్ ఈరోజు హైకోర్టులో విచారణకు వచ్చింది. పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేశారు. అప్పటివరకు సంబంధిత భూముల విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని ఆదేశించారు. హైకోర్టు ఆదేశాలతో నిర్వాసితుల హక్కుల పరిరక్షణకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. భూముల నిర్వాసితులకు న్యాయం జరిగేలా కోనేరు కోనప్ప న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా కోనప్ప నిలుస్తున్నారు. ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యంగా వారి హక్కుల కోసం ముందుండి పోరాడుతున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తున్నారు. సర్ సిల్క్ భూముల నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన వర్గీయులు తెలిపారు. నిర్వాసితుల హక్కులు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. హైకోర్టులో తదుపరి విచారణ ఈ నెల 30న జరగనున్న నేపథ్యంలో నిర్వాసితులు న్యాయపరమైన పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కోనేరు కోనప్ప చేపట్టిన ఈ న్యాయపోరాటం నిర్వాసితుల్లో ఆశలు నింపుతోంది.

ప్రజా విధానాల్లో ప్రయోగాత్మక మూల్యాంకనం అవసరం

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :23(విజన్ ఆంధ్ర)ప్రజా విధానాల ప్రభావాన్ని అంచనా వేయడానికి రాండమైజ్డ్ కంట్రోల్డ్ ట్రయల్స్ వంటి ప్రయోగాత్మక మూల్యాంకన పద్ధతులు అవసరమని అథీనా ఇన్ఫోనామిక్స్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ రత్నం అన్నారు. హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అతిథ్య ఉపన్యాసంలో 'ఇది పనిచేసిందా? ప్రజా విధానం కోసం ప్రయోగాత్మక మూల్యాంకనానికి ఒక పరిచయం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

ప్రయోగాత్మక పరిశోధనలు ప్రభుత్వ కార్యక్రమాల ప్రభావాన్ని గుర్తించడం, విధానాల రూపకల్పనను మెరుగుపరచడం, సమానమైన ఫలితాలను సాధించడం, విజయవంతమైన పథకాలను విస్తరించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. పరిశోధన, సాక్ష్యాధారిత నిర్ణయాలు సమర్థవంతమైన ప్రజా విధానాల రూపకల్పనకు కీలకమని ఆయన వివరించారు.



ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మీ ప్రమాణం యాప్ ద్వారా ఆన్లైన్ లో అన్నీ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తమ హాజరు ను తప్పనిసరిగా వేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 129 అర్జీలు, ఆర్డీవో కార్యాలయాల్లో 51, ఎంపీడీవో కార్యాలయాల్లో 116 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 296 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో 11 ఫిర్యాదులు స్వీకరణ

సత్వర పరిష్కారానికి అదేశాలు

జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్



గద్వాల నవంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి 11 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ గారు తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 11 ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఫిర్యాదుదారుల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందేలా వ్యవహరించాలని తెలిపారు. గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ఈ సోమవారం స్వీకరించిన ఫిర్యాదులో డబ్బులు అప్పుగా తీసుకొని తిరిగి ఇవ్వడం లేదు అని -- 04, భూ వివాదాలకు సంబంధించినవి -- 02, ప్లాట్ కబ్జాలకు సంబంధించి -02, ఫోటో మార్ఫింగ్ కు సంబంధించి -01, ఇతర అంశాలకు సంబంధించినవి -- 02, మొత్తం -- 11 ఫిర్యాదులు స్వీకరించబడినవనీ తెలియజేశారు.

పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి

విద్యార్థులకు డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ దిశానిర్దేశం



కెరమెరి, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం అనార్పల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను సోమవారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన తీరు, పదో తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధత, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వార్షిక పరీక్షలపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ నిర్ణీత సమయం కేటాయించి క్రమం తప్పకుండా చదవాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వింటూ అర్థంకాని విషయాలపై వెంటనే సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా, పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు తరగతులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని, పరీక్షల సమయంలో భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు 1రిరి వెంటనే పరిష్కరించండి జిల్లా కలెక్టర్ ఆదేశాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర23 నవంబర్ ప్రజావాణి మొత్తం దరఖాస్తులు:-199 సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో అర్జిలు మొత్తం 199 వచ్చాయనీ, అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్డిసిలు సుదర్శన్, విజయలక్ష్మి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పర్యవేక్షించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)రెండవ విడత పల్స్ పోలియో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హనుమకొండ బస్టాండ్‌లోని ట్రాన్సిట్ పాయింట్‌ను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి ఐ ఓ) డాక్టర్ కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర పరిశీలకులు ఫణీందర్ జోషి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లస్కర్ సింగారం పరిధిలోని సమ్మయ్య నగర్, వార్డు ఆఫీస్ గోపాల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కడిపికొండ పరిధిలోని హైరిస్క్ ప్రాంతమైన రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియా, ఇటుక బట్టి ప్రాంతంలో ఉన్నటువంటి చిన్నారులు పోలియో చుక్కలు వేసుకున్నారా లేదా నిర్ధారించుకొని ఇంటింటి సర్వే, టీకాల కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమంలో అర్హులైన ఏ ఒక్క చిన్నారిని కూడా వదిలిపెట్టకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, టీకాలు పొందిన ప్రతి చిన్నారి వేలికి మార్కింగ్ చేసిన విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించి నిర్ధారించుకోవాలని సూచించారు. ఎక్కడైనా టీకాలు వేయించుకోని చిన్నారులు ఉన్నట్లయితే వారిని గుర్తించి వెంటనే టీకాలు వేయించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కార్యక్రమ అధికారులు, వైద్యాధికారులు తమకు కేటాయించిన ప్రాంతాలను సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమం మరియు ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో సాధించిన వివరాలు: సర్వే చేసిన మొత్తం ఇళ్లు: 1,40,004పోలియో చుక్కలు వేసిన చిన్నారులు: 1,016జిల్లాలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా మైక్రో ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు.

టీఆర్ దమ్ముంటే వరంగల్ పశ్చిమలో పోటీ చేయ్

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పులపాలు..

అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారు..

కాళోజీ కళాక్షేత్రం నుంచి విమానాశ్రయం వరకు గత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో బయటపెట్టిన ఎమ్మెల్యే నాయిని

వరంగల్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? కేటీఆర్‌కు నాయిని సవాల్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (డీసీసీ భవన్)లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ వంద అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రజలు వందసార్లు ముక్కు నేలకు రాసినా ఆయనను క్షమించే పరిస్థితిలో లేరని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన కొబ్బరికాయలు కొట్టడం, శిలాఫలకాలు వేయడానికే పరిమితమైందని, నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు ఆ పార్టీని ఎందుకు ఓడించేవారని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోందని తెలిపారు. ఇందుకు కాళోజీ కళాక్షేత్రమే నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ.20 కోట్లతో పిల్లర్లు, స్లాబ్ పనులు చేపట్టి నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేసిందని, నిర్మాణ నాణ్యతపై ఎన్ఐటీ నిపుణులతో పరిశీలన చేయించాల్సి వచ్చిందని వివరించారు. భవనం పటిష్టత కోసం మరో రూ.10 కోట్లు కేటాయించినప్పటికీ ఆ నిధుల వినియోగంపై అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సంబంధిత శాఖలతో సమీక్షలు నిర్వహించి, కుడా, పర్యాటక శాఖల సమన్వయంతో కళాక్షేత్రం పనులను ముందుకు తీసుకెళ్లామని, సుమారు రూ.80 కోట్ల నిధులు సమకూర్చి పనులు చేపట్టామని వివరించారు. గతంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు.అదేవిధంగా రింగ్ రోడ్డు పేరుతో గత ప్రభుత్వం హడావుడి చేసి, శంకుస్థాపనలు చేసినప్పటికీ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన జీవోనే రద్దయిందని విమర్శించారు. వరంగల్ విమానాశ్రయానికి గతంలో 696 ఎకరాల 14 గుంటల భూమి మాత్రమే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 253 ఎకరాల భూమిని సేకరించిందని, ఇందుకోసం రూ.205 కోట్లకు పైగా ఖర్చు చేసిందని తెలిపారు.నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.550 కోట్లతో వాటర్ వర్క్స్ ఆధునీకరణ పనులు చేపట్టామని, నాలుగు అంగుళాల పైపుల స్థానంలో ఎనిమిది అంగుళాల పైపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పనులు ప్రారంభమయ్యాయని, యూనివర్సిటీ పరిసరాల్లోనూ పైపులైన్లు చేరుకున్నాయని వివరించారు. పాలిటెక్నిక్, ఐటీఐ, మడవీధుల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించినట్లు తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై పూర్తి ఆధారాలు, జీవోలు, నిధుల కేటాయింపులతో బహిరంగ చర్చకు తాను సిద్ధమని నాయిని సవాల్ విసిరారు. హనుమకొండ చౌరస్తాలోనే చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులను కోరారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులు తీసుకొచ్చింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోందో ప్రజల సమక్షంలో వివరిస్తానన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని, అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు ప్రజల తీర్పును ఎందుకు ఎదుర్కోలేకపోయారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.మాస్టర్ ప్లాన్‌ను సైతం సక్రమంగా అమలు చేయలేని గత పాలకులు ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. అభివృద్ధి పేరుతో గతంలో ప్రాజెక్టులను ప్రారంభించి, వాటిని అసంపూర్తిగా వదిలేసి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందన్నారు.బీఆర్ఎస్ నాయకులు గతంలో ఇచ్చిన హామీలు, ప్రారంభించిన ప్రాజెక్టులు, వాటి ప్రస్తుత పరిస్థితిని ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శిలాఫలకాలకే పరిమితమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేస్తూ వరంగల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మీ హయాంలో జరిగిన అభివృద్ధిపై మీకు నమ్మకం ఉంటే కేటీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేయాలని సవాల్ విసిరారు ఎమ్మెల్యే నాయినిఎంపీ కడియం కావ్య మాట్లాడుతూబీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించలేకపోయారని విమర్శించారు. నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరిన ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థపై సరైన సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.మహిళల సమస్యలను పరిష్కరించలేని బీఆర్ఎస్ నాయకులు మహిళా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. పదేళ్లలో తెలంగాణను సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన కేసీఆర్, మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి అదే పరిస్థితి ఎదురవుతుందని విమర్శించారు.వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో కీలక ముందడుగు వేసిందని, టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, స్థల పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని వెల్లడించారు. కాళోజీ కళాక్షేత్రం రెండో అంతస్తులను కమర్షియల్ కాంప్లెక్స్‌కు అద్దెకు ఇచ్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవోలు జారీ చేసిందని గుర్తుచేశారు. అప్పుల తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో కూడా చైర్మన్ గుండు సుధారాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, హనుమకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్ డ్రైవర్ చాకచక్యంతో తప్పిన పెను ప్రమాదం డ్రైవర్‌ను సన్మానించిన రాజాపూర్ :ఎస్ఐ రాజశేఖర్



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 23 విజన్ ఆంధ్ర,(రాజాపూర్): బస్ డ్రైవర్ సమయస్ఫూర్తి, చాకచక్యంతో పెను రోడ్డు ప్రమాదం తప్పింది. రాజాపూర్ మండలం లో రంగారెడ్డి గూడ వద్ద ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి బస్సును ఢీకొట్టడంతో బస్సు అదుపుతప్పి పక్క రూట్‌లోకి వెళ్లింది. అయితే డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును నియంత్రించడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది.డ్రైవర్ చూపిన సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలను గుర్తించిన రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్ ఆయనను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ.. రహదారులపై వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాద సమయంలో డ్రైవర్ చూపిన చాకచక్యం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన బస్ డ్రైవర్‌ను పలువురు అభినందించారు.

సత్యసాయి 101వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు సత్యసాయి బోధనలు ప్రపంచానికి జ్ఞాన మార్గదర్శకం



కాగజ్‌నగర్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని న్యూ కాలనీలో గల సాయిబాబా మందిరంలో సత్యసాయి బాబా 101వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా విగ్రహానికి హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ సత్యసాయి బాబా ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన మహనీయులని కొనియాడారు. మానవతా విలువలు, సేవాభావం, ప్రేమ, శాంతి వంటి గొప్ప సందేశాలను ప్రపంచానికి చాటిన ఆధ్యాత్మిక గురువుగా సత్యసాయి బాబా నిలిచారని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చూపిన మార్గంలో భక్తులు నడవాలని సూచించారు. ఆయన బోధించిన దివ్యజ్ఞానాన్ని ప్రపంచంలోని నలుమూలలకు చాటాలని కోరారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకుని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని అన్నారు. సత్యసాయి బాబా ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో ప్రేమ, ఐక్యత, మానవత్వం పెంపొందుతాయని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో సాయిబాబా భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పన్నుల వసూళ్ల లక్ష్య సాధనకు పక్కా కార్యాచరణ అమలు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబ్ 23 (విజన్ ఆంధ్ర)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి, నిర్దేశిత వార్షిక లక్ష్యాన్ని వంద శాతం సాధించేలా పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్నతో కలిసి ఉప కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ప్రతి పక్షం రోజులకు ఒక నిర్దిష్ట పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నులు వసూలు చేయాలన్నారు. వచ్చే మార్చి నెల నాటికి నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని వంద శాతం చేరుకునేలా పనిచేయాలని సూచించారు. ఉప కమిషనర్లు ప్రతిరోజూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), అసిస్టెంట్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పన్నుల వసూళ్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీ మేనేజర్ రమేశ్‌కు సూచించారు.రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు ఇప్పటికే పీఓఎస్ యంత్రాలను అందజేసినందున, వాటి ద్వారా జరుగుతున్న పన్నుల వసూళ్ల వివరాలను ఆర్ఐల వారీగా నివేదించాలన్నారు. గత ఏడాది నవంబర్ 23 నాటికి జరిగిన వసూళ్లు, ప్రస్తుత ఏడాది ఇదే తేదీ వరకు సాధించిన పురోగతిని కలెక్టర్ సమీక్షించి, వసూళ్లలో మరింత పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ పన్నుల వసూళ్లను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయి సిబ్బందికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా నిరంతరం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, ఉప కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆల్వాల్ లో ఘనంగా శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుక

ఆల్వాల్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర:భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 101వ జయంతి వేడుక సోమవారం ఆల్వాల్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గత ఐదు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్న ఈ వేడుక సందర్భంగా పలు నిష్కామ సేవా కార్యక్రమాలు చేపట్టారు. జయంతి రోజైన సోమవారం ఘనంగా ఝూలా మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ జయంతి వేడుకల పరమార్థాన్ని వివరించారు. రెండో శతాబ్దపు దివ్య ప్రస్థానం భారతీయ సంప్రదాయంలో 100 పూర్తయిన తర్వాత వచ్చే '101' అనే సంఖ్య పరిపూర్ణతతో కూడిన కొత్త శుభారంభానికి సంకేతమని తెలిపారు. శతజయంతి ముగింపుతో పాటు సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే మానవతా విలువలను భవిష్యత్ తరాలకు అందించే రెండో శతాబ్దపు ప్రస్థానానికి ఈ వేడుకలు నాంది పలుకుతాయన్నారు. నేటి సమాజంలో బాహ్య ఆచారాల కంటే ఆచరణాత్మక ఆధ్యాత్మికతే ముఖ్యమని, కేవలం ప్రార్థనల కంటే ఆర్తులకు చేసే నిస్వార్థ సేవ ద్వారానే భగవంతునికి చేరువ కాగలమని స్వామి వారు బోధించారు. "అందరినీ ప్రేమించు – అందరిలో దైవత్వాన్ని దర్శించు", "ఎల్లప్పుడూ సహాయం చేయి – ఎన్నడూ హాని చేయకు" అనే స్వామి వారి దివ్య సందేశాలను ఆచరణలో పెడుతూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే దీనానాథునికి అత్యంత ప్రీతికరమైన పూజ అ న్నారు. ప్రతి మనిషి హృదయంలోనే భగవంతుడు కొలువై ఉన్నాడనే సత్యాన్ని తెలుసుకోవడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కన్వీనర్ శ్రీ ఈశ్వర్ రావు, శ్రీ సత్య దీప్ , శ్రీమతి లీలావతి బాలవికాస్ గురువు పద్మ, సేవాదళ్ కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో నవంబర్ 23 (విజన్ఆంధ్ర)కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి మొత్తం 81 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జెడ్ పి (సీఈఓ) చందర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.ఫిర్యాదులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.అలాగే, ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

కామారెడ్డి ఆర్ అండ్ బీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎన్. అంజయ్య బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి బ్యూరో నవంబర్ 23 (విజన్ఆంధ్ర)రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) కామారెడ్డి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా ఎన్. అంజయ్య ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు కామారెడ్డి డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్)గా విధులు నిర్వహించిన అంజయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి

-- పోలీస్ విధులపై ప్రత్యక్ష అనుభవం పొందాలి

క్షేత్రస్థాయి పోలీసింగ్‌పై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలి ప్రజలకు మెరుగైన సేవలు అందించే సమర్థవంతమైన అధికారులుగా ఎదగాలి ట్రైనీ డీఎస్పీలకు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ దిశానిర్దేశం



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)పోలీసింగ్ అంటే కేవలం నేరాల నియంత్రణ మాత్రమే కాదు.. ప్రజలకు భరోసా కల్పించడం, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజాసేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం కూడా అని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖలో శిక్షణలో భాగంగా ప్రొక్టికల్ ట్రైనింగ్ కోసం 23.11.2026 నుండి 09.05.2027 వరకు మహబూబ్‌నగర్ జిల్లాకు కేటాయించబడిన ఐదుగురు ట్రైనీ డీఎస్పీలు దానం నవీన్, పులి సాయితేజ, నేహా అగర్వాల్, కిషన్ పటేల్, కె.సుజాత సోమవారం జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారికి శిక్షణ నిమిత్తం రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ట్రైనీ డీఎస్పీలకు జిల్లాలో కేటాయించిన వివిధ పోలీస్ విభాగాలు, వాటి విధులు, బాధ్యతలు, పోలీస్ శాఖ పనితీరుపై వివరించారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.శిక్షణ సమయంలో కేవలం పరిశీలనకే పరిమితం కాకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, సీనియర్ పోలీస్ అధికారుల అనుభవాలను తెలుసుకుంటూ విధి నిర్వహణలోని మెళకువలను నేర్చుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో పోలీస్ విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నాయకత్వ లక్షణాలు, నిర్ణయాత్మక సామర్థ్యం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని చూరగొంటూ బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన పోలీస్ అధికారులుగా ఎదగాలని ట్రైనీ డీఎస్పీలకు జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లాలో 23.11.2026 నుండి 09.05.2027 వరకు కొనసాగనున్న ప్రొక్టికల్ శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తూ పోలీస్ పరిపాలన, క్షేత్రస్థాయి విధులు, దర్యాప్తు ప్రక్రియలు, ప్రజాసేవకు సంబంధించిన అంశాలపై ట్రైనీ డీఎస్పీలు ప్రత్యక్ష అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యాలను పొందనున్నారు

శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం

అంగరంగ వైభవంగా నదీ హారతి కార్యక్రమం



అలంపూర్ నవంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో)అలంపూర్ పట్టణ కేంద్రంలోని 5వ శక్తి పీఠం అయినా శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము నందు కార్తీక మాసం 2వ సోమవారము ను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నదీ హారతి కార్యక్రమం నిర్వహించబడినదని ఆలయాల కార్యనిర్వాహణ అధికారి దీప్తి రెడ్డి తెలియజేశారు. అనంతరం భక్తులు అమ్మవారి, స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయాల అర్చకులు సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నాంపల్లి, నవంబర్, 23(విజన్ ఆంధ్ర):కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి సెక్రెటరీ బుర్రి శ్రీను, వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు సూచించారు. సోమవారం మండలంలోని వడ్డేపల్లి, నాంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పంచాయతీ కార్యదర్శి ద్వారా బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కుటుంబ యజమానికి లేదా కుటుంబ సభ్యులకు అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఈ జీవిత బీమా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని, అర్హులైన వారందరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సీహెచ్ మధు, ఉప సర్పంచ్ బుషిపాక యాదయ్య, వార్డు సభ్యులు జెట్టనబోయిన శంకర్, తిరుమణి అశోక్,ఎదుళ్ల రాజు,

యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్సై లింగారెడ్డి



నాంపల్లి, నవంబర్, 23(విజన్ ఆంధ్ర):యువత చెడు మార్గాల వైపు దృష్టి మరల్చకుండా విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి ఎస్సై కే.లింగారెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్ నక్క చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ.. ఏదైనా కంపెనీలో ఉద్యోగంలో చేరే ముందు ఆ సంస్థ కల్పించే వసతులు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఉద్యోగాల్లో చేరే సమయంలో తమ భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగడంతో పాటు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ.. యువత ఉద్యోగ అవకాశాల కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేయాలంటే సరైన వసతులు లేకపోవడంతో పాటు ఆర్థికపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని మండల యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ కంపెనీ సహకారంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కోరారు. ఎమ్మెల్సీ కంపెనీ హెచ్ఆర్ సతీష్ మాట్లాడుతూ.. 18 నుంచి 40 సంవత్సరాల లోపు మహిళలు ఈ ఉద్యోగాలకు అర్హులని, పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఆపై విద్యార్హతలు కలిగిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మంగళవారం నిర్వహించే ఇంటర్వ్యూలలో పాల్గొని అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఉద్యోగాలు పొందిన వారు రవాణా పరంగా ఇబ్బందులు పడకుండా నాంపల్లి మండలానికి రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు.నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 80 మంది యువత పాల్గొని ఇంటర్వ్యూల కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఉపసర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, త్రివేణి సంగమం సోషల్ వర్క్ సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్, సీపీఐ మహిళా నాయకురాలు గిరి రమణ, వార్డు సభ్యులు కామిశెట్టి నాగరాజు, టిల్లు, నాంపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఫంక్షన్లపై కొత్త మార్గదర్శికాలు

హైదరాబాద్, నవంబరు 23, సాధారణంగా ఎక్కడైనా సరే పార్టీలు కానీ , ఫంక్షన్లు కానీ జరిగాయి అంటే జరిగిన ఆ సమయం.. అక్కడ ఎంతో అందంగా అలంకరించబడి ఉంటుంది. ఒక్కసారి ఆ పార్టీ గాని ఫంక్షన్ గాని అయిపోయిందంటే ఆ ప్రదేశం ఎంత చెత్తగా మారిపోతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం మరీ ఎక్కువ అవుతున్న నేపథ్యంలో పార్టీలు లేదా ఫంక్షన్లు పూర్తయిన తర్వాత ఏర్పడే వీటి చెత్త పర్యావరణానికి కూడా హానిని కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎంతమంది ఎన్ని రకాలుగా చెప్పినా పార్టీ, సమావేశాలు ,బహిరంగ సభలు , ఫంక్షన్ నిర్వాహకులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం లేదు దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఇకపై రూల్స్ అతిక్రమిస్తే శిక్ష తప్పదు అంటూ హుకుం జారీ చేశారు కార్పొరేషన్ పరిధిలో భారీగా జరిగే వేడుకలు, బహిరంగ సభలు, సమావేశాలు , ఫంక్షన్ ల నిర్వహణ విషయంలో కఠిన నిర్ణయాలకు సిద్ధం అయ్యారు సైబరాబాద్ కమిషనర్. వేడుకల పేరుతో ఎక్కడపడితే అక్కడ చెత్త వేసి చేతులు దులుపుకునే నిర్వాహకుల తీరుకు అడ్డుకట్ట వేస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. అందులో భాగంగానే వందమందికి పైగా పాల్గొనే ఎలాంటి కార్యక్రమం నిర్వహించాలన్నా సరే.. కనీసం మూడు పని రోజుల ముందే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పోర్టల్ ద్వారా స్థానిక సంస్థకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాదు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలోని రూల్ 5(1)(జే) ప్రకారం ఈ ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని తడి చెత్త , పొడి చెత్తను వేరు చేసి ఆథరైజ్డ్ ఏజెన్సీలకు ఇవ్వాలి అని సీఎంసీ పరిధిలోని డెప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. అంతేకాదు అనుమతులు లేని బహిరంగ సభ ప్రదేశాలలో జరిగే సమావేశాలు, ఈవెంట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, తమ పరిధిలోని ఫంక్షన్ హాల్ యాజమాన్యాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలు నిర్వహకులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి అంటూ డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంసి పరిధిలో పరిశుభ్రతను కాపాడడానికి ఈ ఆదేశాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపిన ఆయన.. పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించడంతోపాటు శానిటేషన్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ఆదేశాలు అమలు అయ్యేలా పర్యవేక్షించాలని కూడా స్పష్టం చేశారు.

పాడైన రోడ్డు.. పట్టించుకోని అధికారులు నాలాపై కూలిపోయిన స్లాబ్‌తో ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు



కాగజ్‌నగర్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన రహదారి అధ్వానంగా మారింది. కరుణ రోడ్డు వైపు నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో నాలాపై ఉన్న స్లాబ్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నారు. నాలాపై స్లాబ్ కూలిపోవడంతో రహదారిపై ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. రహదారి దెబ్బతిన్న విషయం తెలిసినా సంబంధిత అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శిస్తున్నారు. నిత్యం ప్రజలు, వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులు చేయాల్సిన రహదారిని కూడా పట్టించు కోకపోవడంతో సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని అంటున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కూలిపోయిన స్లాబ్‌ను పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన రహదారిని బాగు చేసి ప్రయాణికులు సురక్షితంగా, సాఫీగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వార్డు మెంబర్ల హక్కులకు భంగం కలిగించవద్దు

కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వార్డు మెంబర్ల సంఘం

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)వార్డు మెంబర్ల హక్కులపై ఇబ్బంది కలిగించకుండా సంబంధిత అధికారులు స్పందించాలని వనపర్తి జిల్లా వార్డు మెంబర్ల సంఘం జిల్లా ఇన్ చార్జి నక్క సుధాకర్ కోరారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్క వార్డు మెంబర్ ను ఇన్వాల్వ్ చేయాలని, వారికి కనీస గౌరవం, కనీస వేతనం ఇవ్వాలని కోరారు. శిలాఫలకాలపై వార్డు మెంబర్ల పేర్లు కచ్చితంగా నమోదు చేయాలని తెలియజేశారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో వార్డు మెంబర్లను పక్కన పెడుతున్నారని, దీంతో తమ హక్కులకు భంగం కలుగుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో తూటుకుర్తి విష్ణు, శివశంకర్, గూడెం శివ, కలవరాలా అంజి, తెలుగు మహేష్ చారి, అజయ్, ఆంజనేయులు గౌడ్, లింగస్వామి, పటేల్ ఖాదరయ్య, ఎస్. జానకి రాములు, కేశవరెడ్డి, కుమార్ రాములు, భాస్కర్, రవి, రాముల నాయక్, ఎల్ల స్వామి, యేసు, రామస్వామి, మల్లేష్, అంజి చారి, బొడ్డుపల్లి శంకర్, చెన్నకేశవులు, సురేష్, అజయ్ తదితర వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ డి సి సి అధ్యక్షులుగా నియామకమై సంవత్సరము పూర్తి

- ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,

కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు - డి సి సి అధ్యక్షుడు నరేష్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, ప్రజాప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు, యావత్ ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మరియు ప్రత్యేకంగా పాత్రికేయ మిత్రులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా, ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచి, ప్రతి అడుగులోనూ తమ విలువైన సహాయ సహకారాలు అందించిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు. తెలిపారు. ఈ ఒక సంవత్సరం కాలంలో ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ పునర్నిర్మాణం చేపట్టడం, ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టడంలో మీ అందరి సహకారం ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. వివిధ సందర్భాల్లో, వివిధ రూపాల్లో మీరు అందించిన ప్రోత్సాహం, సహకారం, ఆదరణ నాకు మరింత బాధ్యతను, స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధమైన ప్రేమాభిమానాలు, సహాయ సహకారాలు అందిస్తూ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేస్తామని ఆశిస్తున్నాను అని అన్నారు. మీ అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, నిరంతరం ప్రజాసేవలో ముందుకు సాగుతానని హామీ ఇస్తున్నానన్నారు.

పిల్లలందరూ పాఠశాలలో చదువుకోవాలి.

- డ్రాప్ అవుట్ పిల్లలకు కౌన్సిలింగ్

- కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): నవంబర్ 22, పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప బడిబయట ఉండరాదనీ కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని ఉయ్యాలవాడ గ్రామంలో బడికి వెళ్లకుండా ఉన్నటువంటి పిల్లలు ఎం శివ చర్ల ఇటిక్యాల గ్రామం ప్రస్తుత 10వ తరగతి సిద్దాపూర్ ఆశ్రమం పాఠశాల లో చదువుతూ ఇటీవల బడి మానివేసి ఉయ్యాలవాడ గ్రామంలో వారి బంధువుల ఇంటిదగ్గర ఉండగా వారి కి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మరో విద్యార్థి కె శివ ఎనిమిదవ తరగతి ఉయ్యాలవాడ ఉన్నత పాఠశాలలో చదువుతూ వారు పాఠశాలకు వెళ్లకుండా గ్రామంలో తిరుగుతూ కనిపించారు వారికి కూడా కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. గ్రామంలో ఎవరు కూడా బడి బయట ఉండకుండా పాఠశాలకు వెళ్లి విద్య కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి టీచర్ బంగారమ్మ , తదితరులున్నారు.

ఖేలో ఇండియా క్రీడలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి...

- ప్రజల్లో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రజలకు క్రీడల ప్రాధాన్యతపై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖేలో ఇండియా సెల్ఫీ పాయింట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, ప్రధాన కూడళ్లు, క్రీడా మైదానాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఖేలో ఇండియా క్రీడలకు సంబంధించిన ఫ్లెక్సీలు, కటౌట్లు, సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖేలో ఇండియా క్రీడా పోటీలను ప్రజలు ఆసక్తిగా తిలకించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా నుంచి ప్రత్యేక క్రీడా బృందాన్ని పోటీలను తిలకించేందుకు పంపించేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దీనివల్ల క్రీడాకారులకు ప్రోత్సాహం లభించడంతో పాటు యువతలో క్రీడల పట్ల ఆసక్తి, స్ఫూర్తి మరింత పెరుగుతుందన్నారు. క్రీడా పోటీలు ముగిసే డిసెంబర్ 21వ తేదీ వరకు ప్రతిరోజూ వివిధ ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. సంబంధిత క్రీడా పాఠశాలలు, డీబీడీ కాంప్లెక్స్ మైదానం, ఏటీడీపీ పాఠశాల హాళ్లలో అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, క్రీడల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్తు, డీఆర్వో స్రవంతి, క్రీడా శాఖ అధికారులు దయానంద్, పార్థసారథి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే లక్ష్యం

హైదరాబాద్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : వినియోగదారులకు సహజ ఖనిజాలతో కూడిన నాణ్యమైన ఉత్పత్తిని అందించడమే తమ లక్ష్యమని టాటా సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ సహజ సిద్ధమైన ఆహార పదార్థాలపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో టాటా సాల్ట్ హిమాలయన్ రాక్ సాల్ట్‌కు ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి సహజ ఖనిజాలు స్వల్ప పరిమాణంలో ఉంటాయని పేర్కొన్నారు. ఉప్పులో కనిపించే సహజ రంగులకు ఖనిజ కణాలే కారణమని, ప్రయోగశాల పరీక్షల్లో తమ ఉత్పత్తిలో కృత్రిమ ఆహార రంగులు లేవని నిర్ధారణ అయిందని వెల్లడించారు. సంబంధిత నాణ్యత, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి ఉందని తెలిపారు. వంటకాల తయారీలో, చివరగా ప్రత్యేక రుచి అందించేందుకు కూడా దీనిని ఉపయోగించవచ్చని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

- ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు - ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.



భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ , ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలకు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. ఫిర్యాదుల వివరాలను తెలియజేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై చట్టపరిధిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

మంత్రతంత్రాలతో డబ్బులు రెట్టింపు చేస్తామంటూ మోసం.. ఐదుగురు అరెస్ట్

- రూ.3 లక్షలు లాక్కొని బాధితులపై దాడి.. అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

- జిల్లాలో 8 కేసులు..

రాష్ట్రవ్యాప్తంగా 24 మంది బాధితులు

- రూ.3.74 లక్షల నగదు, మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): మంత్రతంత్రాలు, పూజలతో డబ్బులు రెట్టింపు చేస్తామని నమ్మించి అమాయక ప్రజలను దోచుకుంటున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును ఇచ్చోడ పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.3.74 లక్షల నగదు, మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఇచ్చోడ, ఉట్నూర్, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎనిమిది కేసులు నమోదుకాగా, రాష్ట్రవ్యాప్తంగా 24 మంది బాధితులను మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. సోమవారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కేసు వివరాలను వెల్లడించారు. ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 సమీపంలో టీజీడబ్ల్యూఆర్‌జేసీ పాఠశాల వద్ద అండర్ బ్రిడ్జి పక్కన ఈ నెల 19న నిందితులు డబ్బులు రెట్టింపు చేస్తామని నమ్మించి బాధితుల నుంచి రూ.3 లక్షలు లాక్కొని పరారయ్యారు. ఆదిలాబాద్ బస్టాండ్ వద్ద తోకల రాజు, శ్రీపతి శంకర్‌కు నిందితులు పరిచయమయ్యారు. తమకు మంత్రశక్తులు ఉన్నాయని, పూజలతో ఒక రూపాయి నోటును పది రూపాయలుగా మార్చగలమని నమ్మించారు. అనంతరం ఈ నెల 19న ఫోన్ చేసి నగదుతో ఇచ్చోడకు రావాలని సూచించారు. డబ్బులు రెట్టింపు అవుతాయనే ఆశతో తోకల రాజు, శ్రీపతి శంకర్ రూ.3 లక్షల నగదుతో నిందితులు సూచించిన ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడ నగదు చూపిస్తున్న సమయంలో బక్కన్న, శేకర్ కలిసి బలవంతంగా రూ.3 లక్షలు లాక్కొని బాధితులపై దాడి చేశారు. అనంతరం మిగతా నిందితులతో కలిసి కారులో పరారయ్యారు. నిందితుల్లో ఒకరి ఫొటోను బాధితుడు మొబైల్‌లో చిత్రీకరించడంతో దర్యాప్తునకు కీలక ఆధారం లభించింది. మరుసటి రోజు బాధితులు ఇచ్చోడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముఠా సభ్యులు ముందుగా బాధితులను పరిచయం చేసుకొని తమకు మంత్రశక్తులు ఉన్నాయని, నగదును రెండు నుంచి నాలుగు రెట్లు పెంచుతామని నమ్మించేవారు. పూజల పేరుతో బాధితులు తీసుకొచ్చిన నగదు బ్యాగులను తెల్ల కాగితాలు లేదా చిన్నపిల్లలు ఆడుకునే బొమ్మ నోట్లతో నింపిన బ్యాగులతో మార్చేవారు. ఐదు నుంచి పది రోజుల వరకు బ్యాగులు తెరవకూడదని చెప్పి వెళ్లిపోయేవారు. బాధితులు తిరిగి సంప్రదిస్తే పూజ విఫలమైందని, మరోసారి పూజ చేయాలని, అదనంగా డబ్బులు తీసుకురావాలని చెప్పి తిరిగి మోసాలకు పాల్పడేవారు. ప్రధాన నిందితుడు ఆత్రం పరశురాం గతంలోనూ ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బక్కన్నతో కలిసి ముఠాగా ఏర్పడి, అతని బంధువులైన శేకర్, శైలేష్‌లను కూడా ఇందులో భాగస్వాములుగా చేసుకున్నాడు. మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్, ఆసిఫాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో పలువురిని మోసం చేసినట్లు గుర్తించారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను సభ్యులు పంచుకొని వ్యక్తిగత అవసరాలు, కార్ల ఈఎంఐలు, ఇంటి నిర్మాణం, విలాసాలకు వినియోగించినట్లు విచారణలో వెల్లడైంది. పోలీసులు అరెస్టు చేసిన నిందితులను ఆత్రం పరశురాం (40), మండలి బక్కన్న (47), నాగడే శేకర్ (39), మండలి శైలేష్ (27), షేక్ అలీం (36)గా గుర్తించారు. వీరంతా ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందినవారు. నిందితుల వద్ద నుంచి రూ.3,74,000 నగదు, మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాపై ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు ఉన్నాయి. ఈ కేసుల్లో జిల్లాలో మొత్తం పది మంది బాధితులను గుర్తించగా, రాష్ట్రవ్యాప్తంగా 24 మంది ఈ ముఠా చేతిలో మోసపోయినట్లు పోలీసులు వెల్లడించారు. మంత్రతంత్రాలు, పూజల పేరుతో డబ్బులు రెట్టింపు చేస్తామని చెప్పే వ్యక్తులను నమ్మి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు సూచించారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా డబ్బులు రెట్టింపు చేస్తామని ఆశ చూపి మోసాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసు దర్యాప్తులో ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్ రమేష్, గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్ఐ కె. విష్ణు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను గడువులోగ 100 శాతం సాధించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. సంధ్య కిరణ్మయి



గద్వాల నవంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగ 100 శాతం సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. సంధ్య కిరణ్మయి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రతి మంగళవారం సిఎచ్ఎఫ్ డబ్యూ- ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌లో జారి చెస్తున్న మార్గదర్శకాలకు అనుగుణంగ జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై డిఎంఎచ్ఓ.కార్యాలయంలో సమీక్ష నిర్వహించి, సంబంధిత సూపర్వైజరి సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. పిఓ- ఎంఎచ్ఎన్. డా.రాధిక మాట్లాడుతు మాతా శిశు ఆరోగ్యం: ప్రతి గర్భిణికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తొమ్మిది వైద్య పరిక్షలు నిర్వహించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగ నమోదు చేయాలి. సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి. మాతా శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య మహిళ --18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వార నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన పరిక్షలు అందించాలని తెలిపారు. పి సి పి ఎల్ డి టి. చట్ట నిబంధనలను ప్రతి స్కాన్ సెంటర్లు, ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగ పాటించాలని,రికార్డులు సక్రమంగ నిర్వహించడంతో పాటు స్త్రీ, పురుష నిష్పత్తిలో అసమతుల్యత రాకుండ పర్యవేక్షించాలని అన్నారు. ఎచ్ పి వి.అర్హులైన బాలికలందరికి ఎచ్ పి వి- టీకాలు 100 శాతం అందించాలి. పాఠశాలల వారిగ అర్హుల జాబితాలను రూపొందించి, ప్రతిరోజు పాఠశాలలను సందర్శిస్తూ టీక కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, వ్యాక్సినేషన్ వివరాలను యు--డబ్యూఐఎన్. పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. క్షయవ్యాధి నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,కొత్త టిబి.కేసులను సమర్థవంతంగ గుర్తించి, బాధితులకు సకాలంలో చికిత్స అందించాలని,క్షయవ్యాధిగ్రస్తులకు నిక్షయ్ మిత్రలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పోషకాహార కిట్లు అందించేల చర్యలు తీసుకోవాలి అన్నారు . ఎన్సీడి, క్యాన్సర్ నివారణ: క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులను ముందస్తుగ గుర్తించేందుకు స్క్రీనింగ్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఎచ్పీవి. టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని,ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే క్యాన్సర్ కేసుల వివరాలను కూడ ఆన్‌లైన్‌లో నమోదు చేయలని తెలిపారు. డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి. కంటి పరిక్షల కార్యక్రమాలను విస్తృతం చేయాలి. వ్యాక్సినేషన్ వివరాలను 24 గంటల్లోగ యు-డబ్యూఐఎన్. పోర్టల్‌లో నమోదు చేయాలి. వ్యాధి నిర్ధారణ కోసం సేకరించిన నమూనాలను 72 గంటల్లోగ ప్రయోగశాలలకు పంపించాలని అన్నారు. అంబులెన్సుల పనితీరును ప్రతినెల సమీక్షించడంతో పాటు 102 అమ్మఒడి వాహనాల ద్వార గర్భిణులను ఆసుపత్రులకు తరలించే సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి ఎచ్ఎంఐఎస్.నివేదికలను క్రమం తప్పకుండ సేకరించాలని,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఓపి- సేవలను పెంచడంతో పాటు e-Arogya, e-Sanjeevani సేవలను ప్రజలకు మరింత విస్తృతంగ అందించాలని తెలియజేశారు. ప్రతి ప్రోగ్రామ్ అధికారి తమ పరిధిలోని కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి పిఎచ్సీ లు,యుపిఎచ్సీ లు, సబ్‌సెంటర్ల వారిగ లక్ష్యాలు, సాధించిన ప్రగతి, పెండింగ్ వివరాలను ప్రతి వారం గత వారంతో పోలిస్తే మెరుగైన ఫలితాలు సాధించెల చర్యలు తీసుకోవాలని,నిర్దేశిత లక్ష్యాల సాధనలో వెనుకబడిన సిబ్బంది, సంబంధిత అధికారుల నుంచి వివరణ తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగ ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగ విధులు నిర్వహించాలని డిఎంఎచ్ఓ.స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఎస్ఓ.తిర్మల్ రెడ్డి, డిడిఎం. రామాంజనేయులు,ఎన్సీడి. కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల అమలు చేయాలి

- జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి.



భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి పదవులను అనుభవిస్తున్న కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విషయంలో మాత్రం తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లిలోని గ్రంథాలయాన్ని సందర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి , ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి రామస్వామి నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పట్టణ మరియు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కరెంట్ అఫైర్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి జీఎం కార్యాలయంలో పట్టభద్రులను కలిసి తమ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విదంగా సింగరేణి ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వైద్యులను కలిసి ఓటు అభ్యర్థించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి నిరుద్యోగ యువత సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చాలని, వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నియామక ప్రక్రియ చేపట్టాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదని, యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత పక్షాన తమ నిరసనను,డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో భాగంగానే కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ఘనంగా ప్రపంచ వారసత్వ వారోత్సవాలు-2026



హైదరాబాద్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ వారసత్వ వారోత్సవాలు-2026 సందర్భంగా ఇంటాక్-రంగారెడ్డి చాప్టర్, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో వారసత్వ అవగాహన, చారిత్రక సంపదల డాక్యుమెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణలోని యెంకపల్లి గ్రామ శాసన వారసత్వం, కళ్యాణి చాళుక్యుల చారిత్రక వైభవంపై ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీసీబీ అధ్యక్షులు శ్రీరామోజు హరగోపాల్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రాచీన జైన శాసనాలు, జైన బసదులు, తీర్థంకరుల శిల్పాలు, కళ్యాణి చాళుక్యుల కాలంనాటి చారిత్రక విశేషాలను వివరించారు. ఇంటాక్ జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు వేదకుమార్ మణికొండ చారిత్రక స్తంభాలు, చెరువులు, జలవనరులు, సంప్రదాయ నీటి నిర్వహణ విధానాల ప్రాధాన్యతను వివరించారు. ఇంటాక్ జిల్లా సభ్యులు జాగరాజు ఆర్కిటెక్చర్ విద్యార్థులకు వారసత్వ పరిరక్షణలో యువత పాత్రను తెలియజేశారు. ఇంటాక్-రంగారెడ్డి చాప్టర్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్కిటెక్ట్ జె.గాయత్రి కార్యక్రమానికి నాయకత్వం వహించగా, సభ్యులు రాంరాజ్, ఆదర్శ్, మరియా, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు. జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొని చారిత్రక కట్టడాలు, మతపరమైన వారసత్వం, జలవనరులు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా ప్రొఫెసర్ ఆర్కిటెక్ట్ సి.మరియా ఆల్డిన్ వ్యవహరించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. కలెక్టర్

- ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.





భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) : ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 65 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అ

ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

- రాష్ట్రస్థాయిలోనూ ప్రజావాణి దరఖాస్తుల పర్యవేక్షణ

- అదనపు కలెక్టర్ మధుమోహన్



గద్వాల నవంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో) ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ చేస్తున్నారని, సంబంధిత అధికారులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు (స్థానిక సంస్థలు) కృష్ణ, కలెక్టరేట్ ఏవో మంజులతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించకపోవడంతో చాలామంది ప్రజలు అవే సమస్యలపై తిరిగి వస్తున్నారన్నారు. ఆయా ఆర్జీలను తిరస్కరించాల్సి ఉంటే అందుకు గల కారణాలను నిబంధనల ప్రకారం తెలియజేయాలని, ఆర్జీదారులకు ఏ విషయం చెప్పకుండా దరఖాస్తులను అలాగే వద్ద ఉంచుకోవడం సరికాదన్నారు. ఈ వారం వివిధ శాఖలకు సంబంధించి జిల్లా ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. హైదరాబాదు నుంచి వచ్చిన ప్రజావాణి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సహదేవ్ మాట్లాడుతూ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి ప్రజావాణికి కూడా ఫిర్యాదులు వస్తున్నాయని వీటి పరిష్కారంలో చెప్పుకోదగ్గ ప్రగతి ఉన్నప్పటికీ మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణికి వచ్చిన ఆర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపడం తగదన్నారు. వివిధ మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉన్న వివిధ శాఖల జిల్లా అధికారులు మండల స్థాయి ప్రజావాణికి వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి బుధవారం సమీక్ష నిర్వహించాలన్నారు. ప్రజావాణి ఆర్జీల పరిష్కారంలో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రస్థాయిలో అగ్ర గామిలో ఉండేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్ జోషి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసింగ్‌పై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలి.....

- శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ విధులపై ప్రత్యక్ష అనుభవం పొందాలి

- ప్రజలకు మెరుగైన సేవలు అందించే సమర్థవంతమైన అధికారులుగా ఎదగాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- శిక్షణ డీఎస్పీలకు దిశా నిర్దేశం



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)పోలీస్ శాఖలో విధులు, బాధ్యతలు, పోలీసింగ్ విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రాక్టికల్ శిక్షణ ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. పోలీస్ శాఖలో శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి ప్రాక్టికల్ శిక్షణ కోసం ఆదిలాబాద్ జిల్లాకు కేటాయించబడిన నలుగురు నూతన ట్రైనీ డీఎస్పీలు సామ సాత్విక, సిద్దోజి రాణి, ఆర్. ఆదిత్య, నాతి యువిక మిత్ర సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారికి జిల్లాలో కేటాయించిన వివిధ పోలీస్ విభాగాలు, ఆయా విభాగాల విధులు, బాధ్యతలు, పోలీస్ శాఖ పనితీరుపై వివరించారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, కేసుల నమోదు, నేరాల దర్యాప్తు, నిందితుల గుర్తింపు, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు విధానాలు, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అనుభవం పొందాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు విధులు, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం, మహిళలు మరియు బాలల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శిక్షణ సమయంలో కేవలం పరిశీలనకే పరిమితం కాకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, సీనియర్ అధికారుల అనుభవాలను తెలుసుకుంటూ విధి నిర్వహణలోని మెళకువలను నేర్చుకోవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలు, నిర్ణయాత్మక సామర్థ్యం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని, బాధితులకు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని చూరగొంటూ బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన పోలీస్ అధికారులుగా ఎదగాలని ట్రైనీ డీఎస్పీలకు జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు.



జిందా దిలాన్ హైదరాబాద్, వార్షిక వేడుకలు – 2026 లో భాగంగా "ఆల్ ఇండియా కామెడీ షో"శనివారంనాడు రవీంద్ర భారతి ఆడిటోరియం, హైదరాబాద్ లో లివింగ్ హార్ట్స్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ ట్రస్టీ, గులాం అహ్మద్ నూరానీ, 'జిందా దిలాన్ హైదరాబాద్', సెక్రటరీ డాక్టర్ అలీమ్ ఖాన్ ఫాల్కిఆధ్వర్యంలో ఈ 'ఆల్ ఇండియా కామెడీ షో' ప్రేక్షకులకు నవ్వులు కురిపించింది. (ఆకెళ్ళ. విశ్వనాథ్)

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



మల్కాజిగిరి, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 131 వ జయంతి సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ దుప్పట్లను ఏవి స్వామి, జివి రమణయ్య, వై.శంకర్ రావు, వెంకటేశ్వరరావు విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ చేతుల మీదుగా పంపిణి చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి వారు మా దివ్యాంగుల కోసం గత 30 సంవత్సరాల నుంచి దుప్పట్ల పంపిణీ, నిత్యవసరాల పంపిణీ, బట్టలు పంపిణీ పుస్తకాల పంపిణీ,పండ్లు పంపిణీ చేస్తున్నారు. ట్రస్ట్ ద్వారా గతంలో కొంతమంది దివ్యాంగులను ఉచితంగా భగవంతుడికి సత్య సాయి బాబా దర్శనం చేయించడం జరిగింది. మా కోసము అనేక కార్యక్రమాలు చేస్తున్న భగవంతు శ్రీ దత్త సాయి బాబా సేవ సమితి వారికి నువ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మి, రజిత, గోపమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఏవి స్వామి హనుమాన్ పేట్ వారి నివాసం దగ్గర జరిగింది.

నవంబర్ 26న వనపర్తిలో ఫుడ్ కమిషన్ పర్యటన

- డిఆర్డీఓ ఉమాదేవి



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : నవంబర్ 26న వనపర్తి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ పర్యటించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి తెలిపారు.నవంబర్ 26 గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.కమిషన్ సభ్యులు ఉదయం 9:30 గంటలకు వనపర్తి పట్టణం చేరుకొని రేషన్ షాపులు, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఆహార నాణ్యత ప్రమాణాలు, హెల్త్ కిట్, మెటర్నిటీ బెనిఫిట్ లను తనిఖీ చేయనున్నట్లు తెలియజేశారు.జిల్లాలో ఆయా సెంటర్లలో పర్యటించిన అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు సంబంధిత అధికారులతో ఐడీఓసీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో పాటు కమిషన్ సభ్యులు వి. ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, ఆర్. శారద, ఎం. భారతి, బి. జ్యోతి, బానోత్ సంగులాల్ పర్యటనలో పాల్గొననున్నట్లు తెలిపారు.

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

- నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు. కలెక్టర్ రాహుల్ శర్మ .



భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ:- నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పిల్లల పట్ల నెహ్రూకు ఎంతో ప్రేమాభిమానాలు ఉండేవని, వారిలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించాలని ఆయన ఆకాంక్షించేవారని గుర్తుచేశారు.ప్రతి విద్యార్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే దిశగా క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా చైల్డ్ కేర్ సంస్థల్లో ఉంటున్న పిల్లల విద్య, అభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని, వాటిని సరైన దిశలో వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు జీవితంలో పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వంటి మహనీయుల రచనలు చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగి దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహనీయుల జీవిత చరిత్రలు, స్ఫూర్తిదాయక పుస్తకాలు చదవడం ద్వారా మంచి ఆలోచనలు, విలువలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, నిరంతర అభ్యాసం, కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం బాలలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేసి కంగ్రాటులేషన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిపిఆర్ఓ శ్రీనివాస్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు డా సుధాకర్, హెచ్ఎంఆర్డీడి ఇంచార్జి రజిత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్ గిరి నియోజకవర్గంలో ఆజాద్ దిష్టిబొమ్మ దహనం

మల్కాజ్ గిరి జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : అఖిలపక్ష సమావేశంలో నెల రోజుల్లో తెలంగాణ అంశాన్ని తేల్చేస్తామని చెప్పి మాట మార్చిన కేంద్ర ప్రభుత్వ మాటలను నిరసిస్తూ ఆగ్రహ జ్వాలలతో ఉన్న తెలంగాణ వాదులు సోమవారం నేరేడ్ మెట్ లో గులాబీ నాభి ఆజాద్ కు శివయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అధ్యంతం ఆకట్టుకుంది సైనిక్ పూరి చౌరస్తా నుండి భారీ సంఖ్యలో తెలంగాణ వాదులు పాల్గొనగా డప్పు చప్పులతో రోడ్డు వెంబడి జై తెలంగాణ నినాదాలతో ఆజాద్ దిష్టిబొమ్మను ఆ నలుగురు ఎత్తుకొనగా శివయాత్ర కొనసాగింది. తెలంగాణ వాదులు డప్పు చప్పుల మధ్య దహన క్రియలకు సంబంధించిన నృత్యాలను చేస్తూ ముందుకు సాగారు. అచ్చం తెలంగాణ పద్ధతిలో శివయ్య ఊరేగింపు దహన క్రియల కార్యక్రమాలను నిర్వహించారు.

సంప్రదాయ పద్ధతిలో ఆజాద్ దహన క్రియలు

కులం నావి అజాద్ మాటలకు కోపద్రిక్తులైన తెలంగాణ వాదులు ఆయనకు తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో దహన క్రియలను నిర్వహించారు అందులో ఆజాద్ దిష్టిబొమ్మను పెట్టి నాలుగు దిక్కుల నాలుగురు ఎత్తుకొని నలుగురు ఎత్తుకొని ముందు కుండ పట్టుకొని ఒకరు నడుస్తూ డప్పు చప్పులతో శవయాత్రను ప్రారంభించారు. శవయాత్రలో తెలంగాణ రాకుండ అడ్డుకుంటున్న ఆజాద్ చనిపోయాడు అంటూ రోధిస్తూ నృత్యాలు చేస్తూ శవయాత్రను జరిపారు. మార్నల్ హోటల్ చౌరస్తా వద్ద శవానికి దింపుడు కళ్ళం చేసి అటు నుండి శవాన్ని దహనం చేసేందుకు నేరేడ్ మెట్ చౌరస్తా వరకు చేరుకున్నారు. నేరేడ్ మెట్ చౌరస్తాలో శవాన్ని పెట్టి చుట్టూ కుండను ఎత్తుకొని తిరిగి దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పుండరీకం, సింగం నర్సింహా, సెంట్రింగ్ మల్లేష్, బ్రహ్మచారి, శ్యామల అచ్చయ్య, కుమారస్వామి, బంగారు శ్రీనివాస్ చారి,శ్రీనివాస్ చారి, రామచందర్, డి.శివ, లోక్ నాదం, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

లిసఫిల్ గూడా చౌరస్తాలోలి

సఫిల్ గూడ చౌరస్తాలో టిఆర్ఎస్ మల్కాజ్ గిరి సర్కిల్ యూత్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు శాంతియుతంగా ఉద్యమాలు చేస్తుంటే వారి అమాయకత్వాన్ని చూసి కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెల్లదీస్తుందని ఉద్వేగపూరితంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎల్లన్న, సిహెచ్ నరేష్ బాబు, నిరంజన్, సాయి ముదిరాజ్, నరేష్, వెంకన్న, రాజు, చంద్రకాంత్, యాదగిరి, అంజన్న, కరీం భాయ్, నరసింహ, బంగారు మల్లేష్ చారి (శ్రీనివాస్)దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, టి. రాజేశ్వర్ రావు, డి. శివ కుమార్, జె.శ్రీను, డి. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగిన "డీఈఎఫ్" వార్షికోత్సవ వేడుకలు







హైదరాబాద్ నవంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రఖ్యాత 'డెఫ్ ఎనేబుల్డ్ ఫౌండేషన్' (డీఈఎఫ్) భారతదేశంలోని బధిరుల సాధికారత కోసం కృషి చేస్తున్న లాభాపేక్షలేని సంస్థ. సికింద్రాబాద్ నవకేతన్ కాంప్లెక్స్ లో తన ప్రధాన కార్యాలయాన్ని నడిపిస్తోంది. బధిరులు తమ సామర్థ్యాలను పెంపొందించుకొని, సాధికారత సాధించి, స్వతంత్రంగా జీవించాలన్న ఆశయంతో వారికి అన్ని రకాల శిక్షణనలను అందిస్తూ తీర్చిదిద్దుతూ, ముందుకు నడుస్తున్న 'డెఫ్ ఎనేబుల్డ్ ఫౌండేషన్ (డీఈఎఫ్) సంస్థ' తన 17వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వార్షిక వేడుకలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బధిరులకు డీఈఎఫ్-హెలెన్ కెల్లర్ పురస్కారాలు -2026 లను ప్రధానం చేసి ఘనంగా సత్కరించింది. ఆదివారం నాడు నిర్వహించిన డీఈఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని హైదరాబాద్ లోని కింగ్ కోఠి భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఆనందోత్సాహాల మధ్య గొప్ప వేడుకలా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఆదాయపు పన్ను శాఖ విశ్రాంత అదనపు కమిషనర్ ఆర్. మోహన్ కుమార్, ఐఆర్ఎస్, దివ్యాంగుల సాధికారత శాఖ సహాయ సంచాలకులు ఎ. రాజేందర్ హాజరయ్యారు. పీఎంజే జ్యువెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ జైన్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ముందుగా డీఈఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు టీకెఎం సందీప్ అతిథులను, సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బధిరులు స్వతంత్రంగా జీవించేందుకు విద్య, నైపుణ్యాలు, ఉపాధి ఎంత ముఖ్యమో వివరించారు. ఉపాధి రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బధిర యువత ముందుకు సాగాలంటే కృత్రిమ మేధ (ఏఐ)పై అవగాహన పెంచుకొని భవిష్యత్తుకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అతిథులు హైదరాబాద్ లోని తొమ్మిది పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల్లో విశేష సేవలందించిన వారికి, చదువులో ప్రతిభ కనబరిచిన బధిర విద్యార్థులకు డీఈఎఫ్-హెలెన్ కెల్లర్ పురస్కారాలను అందజేశారు. సేవా రంగంలోనూ, వ్యాపార రంగంలోనూ విశేష కృషి చేసిన నలుగురు బధిరులను డీఈఎఫ్ ప్రత్యేక గుర్తింపు పురస్కారాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల పోటీలలో భాగంగా బధిర కళాకారులు ప్రదర్శించిన నృత్యాలకు, హాస్య నాటకానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. వేడుకల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, క్విజ్ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) రమ్య మిర్యాల, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించిన సంగీత శిక్షణా సంస్థ 'నా స్వరం' స్వరోత్సవ వేడుక







హైదరాబాద్ నవంబర్ 2026,విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : అసాధారణ ధారణాశక్తి, స్వరజ్ఞానం కలిగిన ప్రత్యేక ప్రతిభావంతుడైన ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత శిక్షణా సంస్థ 'నా స్వరం' కార్నాటిక్ ఓకల్ మ్యూజిక్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు, గురువు బోనం రవి గణేష్ 30 ఏళ్ల సంగీత బోధనా ప్రస్థాన వేడుకలో భాగంగా కర్ణాటక సంగీతం, నృత్యం కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య శ్రవణానందకరంగా, సుమధురంగా జరిగింది. రవీంద్ర భారతి, రెండవ అంతస్తు, పైడి జయరాజ్ థియేటర్ లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన బోనం రవి గణేష్ గాత్ర కచేరీ కార్యక్రమం, 30 ఏళ్ల సంగీత బోధనా ప్రస్థానం 'స్వరోత్సవం' వేడుక అత్యంత వైభవంగా జరిగింది. 1996లో 'వాగ్దేవి స్వరవాహిని'గా ప్రారంభమైన ఈ ప్రస్తుత సంస్థ 'నా స్వరం' కార్నాటిక్ ఓకల్ మ్యూజిక్ ఇన్స్టిట్యూట్, తమ గురువు "సంగీతానంద" స్వర్గీయ నేతి శ్రీరామ శర్మ, దివ్య స్మృతికి ఈ కార్యక్రమాన్ని అంకితం చేస్తున్నట్లు బోనం రవి గణేష్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రత్యేక ప్రతిభావంతుడైన గురువు బోనం రవి గణేష్ సారథ్యంలో మూడు దశాబ్దాల ప్రయాణంలో 6 నుండి 35 ఏళ్ల వయస్సు గల 500 మందికి పైగా విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దామని తెలియజేశారు. ఎస్.ఆర్. నగర్, సైంటిఫిక్ కాలనీలోని 'నా స్వరం' సంస్థలో ప్రత్యక్ష తరగతులతో పాటు, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, నెదర్లాండ్స్ దేశాల్లోని విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతుల ద్వారా కర్ణాటక శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, అన్నమయ్య-రామదాసు కీర్తనలు, దేశభక్తి గీతాలు, కీబోర్డు వాదనలో శిక్షణను అందిస్తున్నామని గురువు బోనం రవి గణేష్ తెలిపారు. అలాగే 'సంగీత విశారద', 'ఎం.ఏ. (కర్ణాటక సంగీతం)' వంటి ఉన్నత విద్యార్హతలు సాధించడంలోనూ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహిస్తున్నామని తెలిపారు. 500కు పైగా కచేరీలు నిర్వహించిన అనుభవం కలిగిన రవి గణేష్ పర్యవేక్షణలో, ఈ వేడుకలో 15 సంగీత ప్రదర్శనలు జరిగాయి. 23 మంది విద్యార్థులు బృంద, యుగళ, ఏకపాత్ర గాత్ర ప్రదర్శనలతో పాటు వేణుగానంతో అలరించారు. వీరికి సుశర్ల శర్మ మృదంగం పైన , ఎస్. అయ్యప్ప వయోలిన్ పైన వాద్య సహకారం అందించారు. సుస్వావ్యంగా, మధురంగా సాగిన గురువు రవి గణేష్ గాత్ర కచేరీ, ప్రేక్షకులతో కలిసి నిర్వహించిన సామూహిక భజన పాట 'గంగ జటాధర' ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ 'నా స్వరం' కార్నాటిక్ ఓకల్ మ్యూజిక్ ఇన్స్టిట్యూట్ స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంగీత విదుషీమణి డాక్టర్ యెర్రమిల్లి రమాప్రభ, చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీనివాస్ సురేష్ హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. గురువు రవి గణేష్ ను ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

జార్ఖండ్ లో జరిగే వాలీబాల్ పోటీలకు సింగరేణి జట్టుకు ఎంపిక

జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించనున్న కోల్ ఇండియా స్థాయి వాలీబాల్ పోటీలకు సింగరేణి జట్టు ఎంపిక .



భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి ఏరియా నుంచి ఇద్దరు క్రీడాకారులకు అవకాశం.జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో నవంబర్ 25 నుంచి 27వ తేదీ వరకు సీఎం పీడీఐ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కోల్ ఇండియా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనేందుకు సింగరేణి జట్టు ఎంపికైంది. ఈ పోటీలలో పాల్గొనేందుకు సింగరేణి సంస్థ నుంచి 12 మంది క్రీడాకారులు, ఒక కోచ్, ఒక టీమ్ మేనేజర్‌తో కలిపి మొత్తం 14 మంది సభ్యుల బృందం రాంచీకి వెళ్లనుంది. ఈ జట్టులో భూపాలపల్లి ఏరియా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం విశేషం. వారి వివరాలు: 1.పద్దం నరసింహారావు -- ఫిట్టర్, కేటీకే-8 ఇంక్లైన్. 2.బి. నాగరాజు -- జనరల్ అసిస్టెంట్, కేటీకే-6. ఇంక్లైన్.ఈ జట్టుకు కోచ్‌గా స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. భూపాలపల్లి ఏరియా నుంచి ఇద్దరు క్రీడాకారులు సింగరేణి జట్టుకు ఎంపిక కావడం పట్ల ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారు, ఎస్‌వోటు జీఎం రామన్ వి. పాఠక్ గారు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ , క్రీడల కార్యదర్శి యం.సాయి కృష్ణ మరియు ఇతర ఏరియా అధికారులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి సింగరేణి సంస్థకు, భూపాలపల్లి ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈవీ ఛార్జింగ్ పాయింట్లలో పేటీఎం చెల్లింపులు



హైదరాబాద్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనదారులకు సులభమైన చెల్లింపు సదుపాయం కల్పించేందుకు పేటీఎం(వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), ఛార్జ్‌జోన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఛార్జ్‌జోన్ వ్యవస్థాపకుడు, సీఈఓ కార్తికేయ్ హరియాణి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో ఛార్జ్‌జోన్‌కు చెందిన 1,200కు పైగా ప్రాంతాల్లోని 15 వేలకు పైగా హైస్పీడ్ ఈవీ ఛార్జింగ్ పాయింట్ల వద్ద పేటీఎం క్యూఆర్ ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చని తెలిపారు. ఛార్జ్‌ఇండియా ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ సదుపాయం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ భాగస్వామ్యం ఈవీ ఛార్జింగ్ చెల్లింపులను మరింత సులభతరం చేస్తుందని పేటీఎం ప్రతినిధి పేర్కొన్

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదుదారునికి పంపించడమే కాకుండా ఆన్ లైన్ లో పెట్టాలని ఆదేశించారు. మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి దాకా ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని 30 రోజులలోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదుదారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చి పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, అధికారులు ప్రజావాణిలో సమయపాలన పాటిస్తూ హాజరుకావాలని ఆదేశించారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, డిఆర్ఓ రామ్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి - జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : వృద్ధుల ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, గౌరవప్రదంగా న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 17 మంది ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందించారు.ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని సూచించారు. సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసా కలిగించే విధంగా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వృద్ధులు పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వారికి తగిన గౌరవం కల్పిస్తూ, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని ఎస్పీ సూచించారు. ప్రజావాణిలో తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి తెలియజేసి, తక్షణ స్పందన పొందడంపై ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన అచ్చలాపూర్ యువకులు

- ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక



బెల్లంపల్లి నవంబర్ 23 విజన్ ఆంధ్ర : తాండూరు మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, గ్రామ సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్ సూచనల మేరకు పార్టీ కండువాలు కప్పుకున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ బీమా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో చిలుకూరి విష్ణు, పుప్పాల శ్రీనివాస్, మామిడి సాయికుమార్, గట్టు శ్రీనివాస్, నమిలికొండ రమాశంకర్ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఆప్కో చైర్మన్ గడ్డం జగన్నాథం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ జెడ్పీటీసీ బండి పోశం, వార్డు సభ్యులు దాగం పోచయ్య, పాపయ్య, ఐఎన్‌టీయూసీ నాయకుడు పొట్టపల్లి రాజశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొండ శ్రీనివాస్, యువ నాయకులు మారిశెట్టి శ్రీనివాస్, అడువాల సతీష్, చీరల కళ్యాణ్, ఐలి మహేష్, కన్ని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ కలిసిన జిల్లాకు వచ్చిన ట్రైనీ డీఎస్పీ లు



గద్వాల నవంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో) : పోలీస్ శాఖలో శిక్షణలో భాగంగా జిల్లా ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం 6 నెలల పాటు జోగులాంబ గద్వాల్ జిల్లాకు కేటాయించబడిన ముగ్గురు ట్రైనీ డి. ఎస్పీ లు ఎస్. జెశ్వంత్ రాజ్, ఏ. మౌనిక, పి. జీవన్ రెడ్డి సోమవారం ఉదయం అదనపు ఎస్పీ కె. శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ వారికి జిల్లాలో కేటాయించిన వివిధ ప్రాక్టికల్ ట్రైనింగ్ యూనిట్లు, ఆయా విభాగాల విధులు, బాధ్యతలు, పోలీస్ శాఖ పనితీరుపై వివరించారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అవగాహన పొందాలని సూచించారు. శిక్షణ సమయంలో కేవలం పరిశీలనకే పరిమితం కాకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, సీనియర్ అధికారుల అనుభవాలను తెలుసుకుంటూ విధి నిర్వహణలోని మెళకువలను నేర్చుకోవాలని సూచించారు. పోలీస్ విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, సరైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే బాధ్యతాయుతమైన అధికారులుగా ఎదగాలని ట్రైనీ డీఎస్పీలకు జిల్లా అదనపు ఎస్పీ సూచించారు. జిల్లాలో 6 నెలల పాటు కొనసాగనున్న ఈ ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా ట్రైనీ డీఎస్పీలు పోలీస్ పరిపాలన, క్షేత్రస్థాయి విధులు, ప్రజాసేవలో అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలు, ప్రత్యక్ష అనుభవాన్ని పొందనున్నారు

కన్నీటి కడలిలో ఆపన్నహస్తం..!!

- ఆటో కార్మికుడి కుటుంబానికి విహెచ్ఆర్ అభయం
- దిక్కుతోచని స్థితిలో ఉన్న పర్వతాలు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం
- మానవత్వాన్ని చాటుకున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి
- నేతల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా



ఆపదలో ఆదుకున్న 'వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్'!

పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): రోజంతా స్టీరింగ్ పట్టుకుని, నలుగురినీ గమ్యస్థానాలకు చేర్చే ఆ ఆటో చక్రాలు ఆగిపోయాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఆ కార్మికుడి గుండె హఠాత్తుగా ఆగిపోవడంతో ఆ ఇల్లు ఒక్కసారిగా చీకట్లో మునిగిపోయింది. గోదావరిఖని మేకల మార్కెట్ ఆటో అడ్డా అధ్యక్షుడు యాదనబోయిన పర్వతాలు ఇటీవల గుండెపోటుతో కన్నుమూయడం స్థానిక ఆటో కార్మిక లోకాన్ని, ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది.

ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పర్వతాలు కుటుంబం గురించి తెలుసుకున్న 'వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్' వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి చలించిపోయారు. కష్టాల్లో ఉన్న పేద కార్మిక కుటుంబాన్ని ఆదుకోవడమే అసలైన సేవ అని నమ్మే ఆయన, తక్షణమే స్పందించి తమ ఫౌండేషన్ తరపున ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను ప్రకటించారు.

భరోసానిచ్చిన ఆపన్నహస్తం!

ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సహకారంతో సోమవారం రామగుండం కార్పొరేషన్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు కడార్ల శ్రీధర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి చేతుల మీదుగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "కష్టకాలంలో ఆటో కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలన్నదే 'వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్' ప్రధాన ఆశయం. పర్వతాలు కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం, భవిష్యత్తులోనూ వారికి ఎలాంటి అవసరం వచ్చినా ఫౌండేషన్ ద్వారా పూర్తి సహకారం అందిస్తాం" అని ధైర్యం చెప్పారు.

వెల్లువెత్తిన అభినందనలు!

ఒక కార్మిక కుటుంబం కన్నీటిని తుడవడానికి, మానవత్వంతో ముందుకొచ్చి ఆర్థిక భరోసా కల్పించిన వ్యాల్ల హరీష్ రెడ్డి మరియు 'వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్' సేవలను స్థానిక ప్రజలు, ఆటో కార్మిక సంఘాలు వేనోళ్ల కొనియాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మేకల అబ్బాస్, నరమళ్ళ రమేష్, బండి రాజు, ఎండీ చాంద్ పాషా, ఎస్.డి. బురాన్, చిట్టవేణ రాజ్ కొమురయ్య, రౌతు గణేష్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కళ్లముందే కత్తుల వేట..!!

- సోషల్ మీడియాలో మర్డర్ దృశ్యాలు
- సింగరేణి కార్మికుడు అట్ల రాజశేఖర్ దారుణ హత్య
- ఫోన్ చేసి పిలిచి.. కత్తులతో కిరాతక దాడి
- గంజాయి మత్తులో పెరుగుతున్న నేరప్రవృత్తి?
- పోలీసుల గస్తీపై ప్రజల్లో పలు ప్రశ్నలు
- 'హత్యల ఖని' ముద్ర మళ్లీ వస్తుందా?
- నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు సినిమాల్లో మాత్రమే చూసిన రక్తపాతం ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ స్క్రీన్లపై ప్రత్యక్షమవుతోంది. గోదావరిఖని సప్తగిరి కాలనీ శివాలయం వద్ద జరిగిన సింగరేణి కార్మికుడు అట్ల రాజశేఖర్ దారుణ హత్య తాలూకు సీసీ టీవీ విజువల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో దావానంలా వ్యాపించాయి. ఆ దృశ్యాలను చూసిన సామాన్యులు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రశాంతతకు నిలయమైన బొగ్గుగని ప్రాంతంలో మళ్లీ పాతకాలపు రక్తచరిత్ర, 'హత్యల ఖని' సంస్కృతి పడగవిప్పుతోందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.



ఆ వీడియో చూస్తే గుండె ఆగినంత పనవుతోంది!

ఆదివారం అర్ధరాత్రి సప్తగిరి కాలనీలోని శివాలయం సమీపంలోకి రాజశేఖర్‌ను పిలిపించిన నలుగురు దుండగులు, కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసిన తీరు సమీపంలోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయింది. మృగాళ్లలా మీదపడి కత్తులతో పొడుస్తుంటే, నరుకుతుంటే ప్రాణభయంతో అతడు పడిన వేదన ఆ ఫుటేజీలో కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. తెల్లారితే విధులకు వెళ్లాల్సిన ఇంటి పెద్దదిక్కు రక్తపు మడుగులో విగతజీవిగా మారడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని విషాదంలో ముంచేసింది. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు వింటుంటే కఠిన హృదయుల కళ్లు సైతం చెమర్చక మానవు.

సోషల్ మీడియాలో వైరల్.. భయంతో వణికిపోతున్న జనం!

ఈ హత్యకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ వాట్సాప్ గ్రూపులు, స్టేటస్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వైరల్ కావడంతో పట్టణవాసులు ఉలిక్కిపడ్డారు. "మన ఊరిలోనే ఇంత కిరాతకం జరిగిందా?" అంటూ



మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట విధులకు వెళ్లి వచ్చే సింగరేణి కార్మికుల కుటుంబాలు, మహిళలు బయటకు అడుగు పెట్టాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.

గంజాయి మత్తు.. హెచ్చరిక: ఇది 'హత్యల ఖని' కాకూడదు!

ఈ కిరాతకానికి 'గంజాయి మత్తు' ప్రధాన కారణమై ఉండొచ్చన్న అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. మత్తులో విచక్షణ కోల్పోతున్న యువత, చిన్నపాటి కక్షలకే కత్తులు పట్టడం ఆందోళనకరం. ఒకప్పుడు ఫ్యాక్షన్, రౌడీయిజంతో 'హత్యల ఖని'గా ముద్రపడిన గోదావరిఖని, ఎందరో పోలీసు అధికారుల కఠిన చర్యల వల్ల ప్రశాంతంగా మారింది. కానీ, ఇప్పుడు మళ్లీ అదే పాత కల్చర్ తలెత్తుతుండటం ప్రమాదకర సంకేతం.

పోలీసులకు సవాల్.. ఉక్కుపాదం మోపాల్సిందే!

నేరగాళ్లకు చట్టం అంటే భయం లేకుండా పోయిందనడానికి ఈ ఘటనే నిదర్శనం. వైరల్ అవుతున్న సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. అయితే, కేవలం నిందితులను అరెస్ట్ చేయడమే కాదు.. పట్టణంలో గంజాయి మూలాలను పెకిలించి, అర్ధరాత్రి గస్తీని కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసాంఘిక శక్తులపై పోలీసులు ఉక్కుపాదం మోపకపోతే, గోదావరిఖని మళ్లీ అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉంది.

నకిలీ డెత్ సర్టిఫికెట్ల వెనుక అసలు ముఠాను బయటపెట్టాలి

- కాంగ్రెస్ నాయకులను కాపాడుతూ చిన్న ఉద్యోగులపై చర్యలా?
- అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారు..
- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విమర్శలు



బెల్లంపల్లి నవంబర్ 23 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి మండలంలో సంచలనం సృష్టించిన నకిలీ డెత్ సర్టిఫికెట్ల వ్యవహారంలో అసలు సూత్రధారులను వదిలేసి చిన్న స్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం ఏమిటని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రశ్నించారు. ఈ అక్రమాల వెనుక ఉన్న కాంగ్రెస్ నాయకులను కాపాడేందుకు జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వ్యవహారంలో ఇటీవల కొందరిని అరెస్టు చేసినప్పటికీ, అసలు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అరెస్టయిన వ్యక్తులు బహిరంగంగానే ఈ అక్రమాల వెనుక ఉన్న ముఠా గురించి పేర్లు వెల్లడిస్తున్నారని, అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులను రక్షిస్తూ కింది స్థాయి ఉద్యోగులనే బాధ్యులుగా చూపించడం అధికారుల పక్షపాత వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

అధికారుల నిర్లక్ష్యంతో అక్రమాలు

బెల్లంపల్లి నియోజకవర్గంలో భూకబ్జాలు, నకిలీ ధ్రువీకరణ పత్రాల జారీ, అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు నిరంతరం జరుగుతున్నాయని చిన్నయ్య ఆరోపించారు. వీటిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని, అందుకే అధికార యంత్రాంగం మౌనం వహిస్తోందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ నాయకులను కాపాడుతున్నారని విమర్శించారు.

అధికారం శాశ్వతం కాదు

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మరో రెండేళ్లు మాత్రమే ఉంటుందని దుర్గం చిన్నయ్య వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. నకిలీ డెత్ సర్టిఫికెట్ల జారీ వెనుక ఉన్న అసలు ముఠాను గుర్తించి, సూత్రధారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 131 ఫిర్యాదులు



నిజామాబాద్, నవంబర్ 23 :(విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 131 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

28న నగరంలో బిస్మిల్ సూఫీ సంగీత కచేరీ



హైదరాబాద్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : జీ లైవ్‌కు చెందిన 'సూపర్‌మూన్' ఆధ్వర్యంలో 'బిస్మిల్ కి మెహఫిల్' సూఫీ సంగీత కచేరీ నవంబర్ 28న కొండాపూర్‌లోని క్వేక్ అరీనాలో రాత్రి 8:30 గంటలకు నిర్వహించనున్నట్లు జీ లైవ్ బిజినెస్ హెడ్ గారెత్ ఎస్విన్ థామస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ గాయకుడు బిస్మిల్ సూఫీ కవిత్వం, సంప్రదాయ సంగీతం, ఆధునిక సంగీత శైలుల సమ్మేళనంతో ప్రేక్షకులను అలరించనున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ తనకు ప్రత్యేకమైన నగరమని, ప్రేక్షకుల ప్రేమతో తిరిగి వస్తున్నానని బిస్మిల్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమ టికెట్లు బుక్‌మైషోలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

విస్డమ్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్23(విజన్ ఆంధ్ర) ; వరంగల్ జిల్లాలోని పర్వతగిరి,మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో ఒక్క రోజు ప్రధానోపాధ్యాయురాలిగా దేవులపల్లి ప్రసన్న,డీఈఓగా సాత్విక్ రాజ్,ఎంఈఓగా ఆశ్విత్,వైస్ ప్రిన్సిపాల్ గా హరీష్, కరస్పాండెంట్,డైరెక్టర్లుగా శశిత్ సాయి, అభిరా నందన్, సహోనా బాధ్యతలు స్వీకరించి,తమ పాత్రలను మరియు పాఠశాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించారు.వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం,బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ప్రతి సంవత్సరం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు గొలుసుల సుధాకర్,వడగం శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు ఉపాధ్యాయులుగా వివిధ హోదాలలో పనిచేసిన విద్యార్థిని విద్యార్థులను మెమెంటోల ఇచ్చి ప్రశంసించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

కామారెడ్డి లో 24 వారాలు శిక్షణ పొందనున్న ట్రైనీ డీఎస్పీలు



కామారెడ్డి బ్యూరో నవంబర్ 23 (విజన్ఆంధ్ర)ం: ట్రైనీ డీఎస్పీలు వీ. సూర్య ప్రకాష్ రెడ్డి, ఎ. అర్జున్ కుమార్, ణ. సౌమ్య, వీ. కవిత గార్లు ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వారు 23. నవంబర్.2026 నుండి 09. మే.2027 వరకు 24 వారాల పాటు కామారెడ్డి జిల్లాలో జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు.శిక్షణలో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాల పనితీరు, కానిస్టేబుల్ స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు నిర్వహించే విధులు, బాధ్యతలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, న్యాయస్థానాల్లో జరిగే కార్యకలాపాలు, పరిపాలనా విధానాలను కూడా క్షుణ్ణంగా తెలుసుకోనున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యువ అధికారులకు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, అంకితభావంతో విధుల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై పలు సూచనలు చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ పోలీస్ శాఖ విధులు, బాధ్యతలు, వృత్తి నైపుణ్యంలో సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు కఠినంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 23 విజన్ ఆంధ్ర జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి రహదారులపై ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, వాహనాల తనిఖీలు, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై వాహనాలు నిలిపే విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని, వాహనాలు బ్రేక్‌డౌన్ అయినా, డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవాలన్నా జాతీయ రహదారులపై ఎక్కడపడితే అక్కడ నిలపకుండా నిర్దేశించిన ట్రక్ లే-బే ప్రాంతాలలో మాత్రమే నిలపాలని సూచించారు. ఈ విషయంలో జాతీయ రహదారుల అధికారులు, ఆర్ & బి అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా రహదారి భద్రతా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి., డి.టి.ఓ. ద్వారా నామినేట్ చేయబడిన ఎంవిఐ, ఆర్ & బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎన్‌హెచ్ఎఐ డిప్యూటీ మేనేజర్, సంబంధిత రహదారుల అధికారులు, హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి, ఎన్‌హెచ్-363, ఎన్‌హెచ్-63, ఎస్‌హెచ్-24 ప్రతినిధులు సభ్యులుగా ఉండాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించాలని తెలిపారు.

రూ.2 వేల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాలి!

- సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేయాలి

- ఆరు నెలలుగా కాలయాపన ఎందుకు? - ఆకుల సతీష్

- ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం





కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) :నిజాంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 233/23, 233/24, 233/25, 325లో ఉన్న సుమారు 26 ఎకరాల ప్రభుత్వ, లావణి పట్టా భూములను కాపాడాలని ఆకుల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు రూ.2,000 కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఈ భూముల పరిరక్షణ కోసం సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలి

సర్వే నంబర్ 325కు సంబంధించి హైకోర్టులో దాఖలైన డబ్ల్యూపీ నంబర్లు 11897, 11110, 10920/2020, తదనంతరం దాఖలైన డబ్ల్యూఏ నంబర్లు 781, 840, 841/2026లో వెలువడిన తీర్పులు, రివ్యూ ప్రొసీడింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 కింద సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేయాలని కోరారు. ఆరు నెలలుగా కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు.

26 ఎకరాల భూమిపై సమగ్ర విచారణ జరపాలి

అసలు రెవెన్యూ రికార్డులు, లావణి పట్టా రిజిస్టర్లు, సెత్వార్, టిప్పన్, ఎఫ్ఎంబీ, పహాణీలు, గ్రామ మ్యాపులు, అసైన్‌మెంట్ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ఉన్నతస్థాయి రెవెన్యూ, సర్వే అధికారులతో స్వతంత్ర విచారణ జరిపించాలని కోరారు.

నిర్లక్ష్య అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారులు ఉన్నట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూములపై అక్రమ ఆక్రమణలు, అనధికార లావాదేవీలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

పిల్, లోకాయుక్తను ఆశ్రయిస్తాం

ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులని, రూ.2 వేల కోట్ల విలువైన భూములను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆకుల సతీష్ అన్నారు. అవసరమైతే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడంతో పాటు లోకాయుక్తను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

చెరువుల ఆక్రమణలపైనా ఫిర్యాదు

దుండిగల్ పెద్ద చెరువులో వజ్ర కన్స్ట్రక్షన్‌కు సంబంధించినట్లు ఆరోపిస్తున్న ఆక్రమణలను నిర్ధారించేందుకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎఫ్‌టీఎల్ మ్యాపులతో జాయింట్ సర్వే నిర్వహించి తుది మ్యాపులను రూపొందించాలని కోరారు. బాచుపల్లి పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాలపై ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, ఎల్లస్వామి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ అడవి అందాలు..

సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటేలా వీడియో గీతం

'తల్లి నా ఆదిలాబాద్.. అడవి తల్లి జిల్లా' పాటను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 23 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి అందాలు, అటవీ సంపద, ఆధ్యాత్మిక క్షేత్రాలు, సంస్కృతి సంప్రదాయాలు, స్థానిక కళాకారుల ప్రతిభను ప్రతిబింబించేలా రూపొందించిన 'తల్లి నా ఆదిలాబాద్.. అడవి తల్లి జిల్లా' వీడియో గీతాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించి, తిలకించారు. జిల్లా కళాకారులు, తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు సంయుక్తంగా రూపొందించిన ఈ వీడియో గీతం ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేకతను, ప్రకృతి రమణీయతను, అటవీ వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసేలా ఉందని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి సౌందర్యానికి, అపారమైన అటవీ సంపదకు, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలకు, విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లాలోని సహజ వనరులు, పర్యాటక ప్రదేశాలు, స్థానిక కళలు, సంస్కృతి వైభవాన్ని వీడియో గీతం రూపంలో ప్రజలకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. కళలు, సాహిత్యం, సంగీతం ద్వారా ఒక ప్రాంతం యొక్క చరిత్ర, సంస్కృతి, ప్రత్యేకతలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. స్థానిక కళాకారులు తమలోని సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీస్తూ ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రకృతి అందాలు, అడవుల ప్రాధాన్యత, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ఇటువంటి సృజనాత్మక ప్రయత్నాలకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. వీడియో గీతం రూపకల్పనలో భాగస్వాములైన కళాకారులందరినీ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా కళాకారులు కలెక్టర్ రాజర్షి షాను ఘనంగా సత్కరించగా, కలెక్టర్ సైతం కళాకారులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డిఆర్ఓ స్రవంతి, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, కళాకారులు దత్తు, రవి, వెంకట్రావు, గోవింద్, శంకర్, రాజలింగు, మురళి, ఆశిష్, నర్సమ్మ, మోహన్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా.. ప్రతి ఇంటికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

-07వ డివిజన్‌లో రూ.5 లక్షల బీమా దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 23 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ?ఈ పథకంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 07వ డివిజన్, RK8 అంబేద్కర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి 5 లక్షల రూపాయల కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ?ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబం రోడ్డున పడకుండా 5 లక్షల రూపాయల ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి గడపకూ చేరేలా నిరంతరం కృషి చేస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కమిషనర్ అన్వేష్, అడిషనల్ కమిషనర్ రాజు, మంచిర్యాల జిల్లా INTUC అధ్యక్షులు పూదరి తిరుపతి, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్..

- ఈ నెల 25 నుంచి బాండ్ల ధృవీకరణ

- మండలాల వారీగా తేదీలు ఖరారు

- ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 23 (విజన్ ఆంధ్ర) : ఆగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్లు చేసి నష్టపోయిన బాధితులకు న్యాయం కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం, సీఐడీ ఆధ్వర్యంలో కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 25-11-2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రత్యేక కేంద్రాల్లో ఆగ్రిగోల్డ్ బాండ్ల ధృవీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పరిధిలో మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన బాధితుల బాండ్ల ధృవీకరణ ప్రక్రియ నిర్వహించనున్నారు.ఈ ఐదు జిల్లాలకు చెందిన బాధితులు తమకు కేటాయించిన తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి ఎదురుగా ఉన్న సిఐడి బిల్డింగ్ వద్దకు హాజరై అవసరమైన పత్రాలు సమర్పించి వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి. సునిత రెడ్డి సూచించారు.

ధృవీకరణ కేంద్రం పనివేళలు

పని దినాల్లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు. రోజుకు గరిష్ఠంగా 250 మంది చొప్పున ధృవీకరణ జరుగుతుంది. సంప్రదించాల్సిన అధికారి జి. రవిబాబు, ఇన్స్పెక్టర్, సిసిఎస్ (ఐఓ) - 8712659306 (ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు)

ధృవీకరణకు తీసుకురావాల్సిన పత్రాలు

డిపాజిటర్ జీవించి ఉన్న సందర్భంలో

1. అసలు ఆగ్రిగోల్డ్ బాండ్ / నగదు రసీదు
2. బాండ్ పై సంతకం చేసిన కలర్ జిరాక్స్ ప్రతి
3. ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులు
4. బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతి
5. తాజా పాస్ పోర్ట్ సైజు ఫొటో
6. డిపాజిటర్ మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్
7. ఏజెంట్ పేరు, మొబైల్ నంబర్ (తెలిస్తే)

డిపాజిటర్ మరణించిన సందర్భంలో నామినీ లేదా చట్టబద్ధ వారసులు మరణ ధృవీకరణ పత్రం, ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలతో పాటు అవసరమైన ఇతర పత్రాలను సమర్పించాలి. ముఖ్య సూచనలు అసలు బాండ్ ను కేవలం ధృవీకరణ కోసం మాత్రమే చూపించాలి. అసలు బాండ్ ను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదు. బాండ్ కు సంబంధించిన కలర్ జిరాక్స్ ప్రతిపై డిపాజిటర్ / నామినీ / వారసుడు సంతకం చేసి సమర్పించాలి. సమర్పించిన పత్రాలకు రసీదు అందజేయబడుతుంది. మండలాల వారీగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మాత్రమే హాజరుకావాలి.

వనపర్తి జిల్లా మండలాల వారీగా షెడ్యూల్ ఆత్మకూరు :17-06-2027 నుంచి 23-06-2027 వరకు

ఖిల్లా ఘనపూర్ : 23-06-2027 నుంచి 25-06-2027 వరకు

గోపాల్ పేట : 25-06-2027 నుంచి 28-06-2027 వరకు

కొత్తకోట : 28-06-2027 నుంచి 03-07-2027 వరకు

మదనాపురం :03-07-2027, 05-07-2027

పానగల్ : 05-07-2027 నుంచి 07-07-2027 వరకు

పెబ్బేరు : 07-07-2027 నుంచి 12-07-2027 వరకు

పెద్దమందడి : 12-07-2027 నుంచి 15-07-2027 వరకు

రేవల్లి : 15-07-2027, 16-07-2027 శ్రీరంగాపూర్ : 16-07-2027, 17-07-2027

వీపనగండ్ల : 17-07-2027 నుంచి 21-07-2027 వరకు వనపర్తి : 21-07-2027 నుంచి 30-07-2027 వరకు మిగిలిన మండలాల పూర్తి షెడ్యూల్ (193 రోజులు) పోలీస్ స్టేషన్ లలో, సీఐడీ కేంద్రంలో అందుబాటులో ఉంటుంది. బాధితులు తమ మండలానికి కేటాయించిన తేదీని ముందుగా పరిశీలించుకొని, అదే తేదీల్లో హాజరుకావాలని ఎస్పీ కోరారు.

కోర్టు ఉత్తర్వులకూ లెక్కలేదా?

- భూ ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు!

- కోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి

- భూ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలను అడ్డుకోవాలని

వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో దరంసోత్ రమేష్ వినతి



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23(విజన్ ఆంధ్ర) ; న్యాయస్థానం జారీ చేసిన ఇంజంక్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ, సంబంధిత భూమిలో ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొంటూ దరంసోత్ రమేష్ సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.పర్వతగిరి మండలం, ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 445/4, 446/4/1లో ఉన్న మొత్తం 5 ఎకరాల భూమికి సంబంధించి తనకు చట్టబద్ధమైన హక్కులు ఉన్నాయని రమేష్ తన వినతిపత్రంలో పేర్కొన్నారు. సదరు భూమిపై న్యాయస్థానం ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు పోలీస్ ఎయిడ్ కూడా ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ కొందరు వ్యక్తులు భూమిని ఆక్రమించడంతో పాటు అనధికార నిర్మాణాలకు పాల్పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై గతంలో 2026 ఏప్రిల్ 20న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, ఏప్రిల్ 24న జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదులు సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, నిర్మాణాల నిలుపుదలకు సంబంధించి ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి సంబంధిత భూమిపై సమగ్ర క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని, భూమి ఆక్రమణలు మరియు అనధికార నిర్మాణాలను తక్షణమే నిలుపుదల చేయించాలని కోరారు. న్యాయస్థానం జారీ చేసిన ఇంజంక్షన్ ఉత్తర్వులు సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తన భూమి హక్కులకు, ఆస్తికి చట్టప్రకారం రక్షణ కల్పించి, న్యాయస్థానం ఉత్తర్వుల ఉల్లంఘన జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని దరంసోత్ రమేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ ఫిర్యాదుకు సంబంధించి న్యాయస్థానం ఇంజంక్షన్ ఉత్తర్వుల ప్రతితో పాటు పోలీస్ ఎయిడ్ పత్రం, గతంలో సమర్పించిన ఫిర్యాదుల ప్రతులు, సంబంధిత అధికారుల నోటీసుల ప్రతులను వినతిపత్రానికి జతపరిచారు.

హెచ్ఐవి/ ఎయిడ్స్ పురోగతిపై జిల్లాకు సురక్షిత గుర్తింపు

- తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ,



కామారెడ్డి బ్యూరో నవంబర్ 23 (విజన్ఆంధ్ర) : ఎయిడ్స్ నియంత్రణలో కామారెడ్డి జిల్లాకు సురక్షిత్ గుర్తింపు రావడం అభినందనీయం హెచ్ఐవీ నియంత్రణలో 95-95-95 లక్ష్యాల సాధన దిశగా జిల్లా విశేష పురోగతి హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్ధారణ, నియంత్రణ, నివారణ కార్యక్రమాల అమలులో కామారెడ్డి జిల్లా విశేష ప్రగతి సాధించి సురక్షిత్ కేటగిరీలో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధన దిశగా కామారెడ్డి జిల్లా గణనీయమైన పురోగతి సాధించిన నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, సీఎస్టీ అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తదితర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో (ఐడీఓసీ) జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ వై. వి. గిరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సురక్షిత్ కేటగిరీకి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, ఐసీటీసీ, ఏఆర్టీ, సీఎస్సీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత సిబ్బంది సమిష్టి కృషి, సమన్వయంతో సాధ్యమైందని తెలిపారు. ఈ విజయంతో సంతృప్తి చెందకుండా ఇదే స్ఫూర్తితో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలను విస్తృతం చేయాలని, నివారణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సకాలంలో చికిత్స అందించడంతో పాటు నిరంతర వైద్య సేవలు, అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందిస్తూ, వ్యాధి నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి, అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, ఏఆర్టీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డీపీఎం సుధాకర్, సీఎస్టీ నోడల్ అధికారి డాక్టర్ శరత్, సీపీఓ మోహిజ్, వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధి గార్డన్ సుధాకర్, టీఐ ఎన్‌జీఓ ప్రతినిధి నవీన్, సీఎస్సీ కోఆర్డినేటర్ అఖిల్ తదితరులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..!



కాప్రా/ఓ.యు. నవంబర్ 23 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జెయు) నాయకులు చర్చలు జరిపారు. జర్నలిస్టులకు పెన్షన్ తోపాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యూజే (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, టీఎస్‌జేయూ రాష్ట్ర కార్యదర్శి వాసు కుమార్, జిల్లా అధ్యక్షుడు ముత్యం ముఖేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్, జిల్లా నాయకులు పలుగుల పవన్ కుమార్, బుడంపల్లి నిరంత్ గౌడ్ పాల్గొన్నారు.

నూతన AICC తెలంగాణ ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



హైదరాబాద్: నూతన AICC తెలంగాణ ఇన్‌చార్జ్‌గా నియమితులైన శ్రీ బి.ఎం. సందీప్ గారినిలి టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ గాలి అనిల్ కుమార్ గారు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో నూతన ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్ గారి నాయకత్వం కీలకంగా ఉంటుందని అన్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్టం చేసేందుకు కలిసి పనిచేస్తామని గాలి అనిల్ కుమార్ గారు తెలిపారు. నూతన బాధ్యతల్లో బి.ఎం. సందీప్ గారు విజయవంతంగా రాణించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని గాలి అనిల్ కుమార్ గారు ఆకాంక్షించారు.

యువత భవిష్యత్తు కోసం నషా ముక్త్ భారత్ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

హైదరాబాద్ వాక్స్ - నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ హరిచరణ్ పిలుపు..



హైదరాబాద్: నవంబర్ 23; యువతే దేశ భవిష్యత్తు అని, వారిని మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ హరిచరణ్ అన్నారు. ఆరోగ్యవంతమైన, డ్రగ్స్ రహిత హైదరాబాద్ నిర్మాణం ద్వారా వికసిత భారత్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన 'హైదరాబాద్ వాక్స్ -- నషా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 25,26, 27, తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పాదయాత్ర అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమై జూబ్లీహిల్స్ వరకు కొనసాగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటంపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడలు, విద్య, సామాజిక బాధ్యత పట్ల వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు, యువత, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. యువతను కాపాడుకుందాం.. డ్రగ్

విద్యార్థులను మోసం చేస్తున్న సి ఎస్ ఐ టి ఏ

- డాక్టర్ షణ్ముగం మహాలింగం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డిచ్పల్లి

నిజామాబాద్ నవంబర్23:(విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు మెడికల్ కాలేజీలో సీట్లు ఉన్నాయని చెబుతూ 500 పడకల ఆసుపత్రి అనుమతి పొందడంలో అక్రమ అవినీతికి తెరతీసిన సి ఎస్ ఐ టి ఏ మెదక్ డయాసిస్ లో కార్యదర్శి బి విమల్ సుకుమార్ ఆఫీస్ బేరాలు క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ క్యాంపస్లో మోసాలు చేస్తున్నారని ఆర్థిక వంచన వ్యాపార ఫోర్జరీ నమ్మకద్రోహం హత్యాయత్నం మత ఘర్షణలు మొదలైన వాటిలో చురుకుగా పాల్గొంటున్నారని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముగం మహా లింగం అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ 2026 27 అడ్మిషన్ నోటిఫికేషన్ అనుమతి పొందడంలో బహిరంగంగానే మోసం చేశారని 2025 26 లో కొత్త వైద్య మరియు పారామెడికల్ కోర్సులను ప్రారంభించడానికి నూతన అనుమతి కోరుతూ నూతన యాజమాన్యం అవసరమైన పాత్రలు డిపిఆర్ తో కూడిన దరఖాస్తును కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు హై పవర్ కమిటీ డీఎంఈ మరియు కాళోజీ రాష్ట్ర ఆరోగ్య విశ్వవిద్యాలయానికి విజయవంతంగా సమర్పించారని అయినప్పటికీ బి విమల్ సుకుమార్ కర్రి దయానంద్ వంటి అవినీతిపరులైన సిఎస్ఐటిఏ అధికారులు సిఎంసి నూతన యాజమాన్యం సమర్పించిన పత్రాలను తారుమారు చేసి అక్రమ పద్ధతుల ద్వారా సంబంధిత శాఖ నుండి తాత్కాలిక అనుమతి పొందారని ఈ విషయంలో మెదక్ డయాసిస్ చేసిన నయా కుంభకోణాన్ని బహిర్గతం చేస్తూ నూతన యాజమాన్యం ఇప్పటికే ముఖ్యమంత్రి కి లేక ఇమెయిల్ పంపించడం జరిగిందని అదేవిధంగా ఆరోగ్యశాఖ మంత్రి ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కూడా అందించడం జరిగిందని ఆయన తెలిపారు నమ్మకద్రోహం చేసినటువంటి సి.ఎస్.ఐ.టి.ఏ మెదక్ డయాసిస్ లోని ఆఫీస్ బేరర్లపై గతంలోని ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని అయినప్పటికీ విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరైనది కాదని అనుమతులు ఇంకా రాలేదని విద్యార్థులు నమ్మి అడ్మిషన్లు తీసుకోవద్దని ఆయన కోరారు.

యువత సెల్ ఫోన్ పక్కన పెట్టు శారీరక శ్రమపై దృష్టి పెట్టు

- మాటలతో కాలయాపన కాదు..

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

- కరువు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో

ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి పట్టదా..?

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.





భూపాలపల్లి జిల్లా 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ స్టేడియం,జయశంకర్ పార్క్లలో ఉదయం వాకింగ్ చేస్తున్న ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కలిసి వాకింగ్ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి , ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి రామస్వామి నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాకేష్ రెడ్డి యువతను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలకు వారికీ ఉపయోగ పడే కరెంట్ ఆపైర్స్ బుక్స్ను వారికీ అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ:-శారీరక శ్రమతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం, వాకింగ్ను అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత యువత ఎక్కువ సమయం సెల్ఫోన్లకే కేటాయిస్తూ శారీరక వ్యాయామానికి దూరమవుతున్నారని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శారీరక శ్రమకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అదే విదంగా నిన్న హన్మకొండలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక మాత్రమేనని అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా మాటలతో ఎదురుదాడి చేస్తూ, విమర్శలు, తిట్లకే పాలనను పరిమితం చేయడం సరికాదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, గతి తప్పిన పాలన కారణంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ఇది కాలం తెచ్చిన కరువు కాదు,రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సాగునీరు అందక, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేక రైతులు అందోళన చెందుతున్నారని,ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రిని కోరారు.లక్ష కోట్లు, 90 సీట్లు అంటూ ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలు ఆచరణలో సాధ్యమయ్యేవి కావని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వ పాలనను నిశితంగా గమనిస్తున్నారని, సరైన సమయంలో తమ తీర్పు చెబుతారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలను ప్రజలు నేడు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలన్నా, సంక్షేమ పాలన కొనసాగాలన్నా కేసీఆర్ నాయకత్వం అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి మిగిలిన 500 రోజుల కౌంట్డౌన్ ప్రారంభమైందని నిన్న కేటీఆర్ చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను గుర్తించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రైతులు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సమగ్ర భూ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- రీ సర్వే పనుల పురోగతి పై స్వయంగా ఆరా,

- రైతులను భాగస్వాములను చేసి సర్వే పూర్తి చేయాలని సూచన,

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్,



మెదక్, నవంబర్ 23:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : సమగ్ర భూ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండలం సదాశివ పల్లి గ్రామంలో భూ భారతి భూముల రీ సర్వేను ఏడి ల్యాండ్ సర్వే కిషన్ తో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈరోజు వరకు 11 నాన్-కెడాస్ట్రల్ సర్వే మ్యాప్లు లేని గ్రామాలు , 13 కెడాస్ట్రల్ సర్వే మ్యాప్లు ఉన్న గ్రామాలు మొత్తం కలిపి 24 గ్రామాలకు గా ను 43,556 ఎకరాల గుంటల విస్తీర్ణంలో భూమి సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. సమగ్ర భూ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన రికార్డులు రూపొందించడం జరుగుతుందని అన్నారు. భూముల కొలతలలో వ్యత్యాసాలు, సర్వే నంబర్లలో గందరగోళం, భూముల హద్దుల విషయంలో రైతుల మధ్య తలెత్తుతున్న వివాదాలు, ఒకరి భూమిలోకి మరొకరు ఆక్రమణలు జరగడం వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేపట్టిందని తెలిపారు. గతంలో భూముల కొలతలు, పట్టా రికార్డులు, వాస్తవ సాగులో ఉన్న భూముల విస్తీర్ణం మధ్య వ్యత్యాసాలు ఉండటంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సర్వే ద్వారా వాస్తవ పరిస్థితులను గుర్తించి పారదర్శకమైన భూ రికార్డులు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా రైతులకు జెండాలను అందజేయడం జరుగుతుందని, సంబంధిత భూముల సర్వే తేదీకి రెండు రోజుల ముందుగానే రైతులు తమ భూముల 4 వైపులా జెండాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో భూములను కొలతలు వేసి, ఖచ్చితమైన హద్దులు గుర్తించి డిజిటల్ మ్యాపులను రూపొందిస్తారని తెలిపారు. భూములకు సంబంధించిన కో-ఆర్డినేట్స్ ఆధారంగా భవిష్యత్తులో ఎప్పుడైనా భూముల హద్దులను గుర్తించే అవకాశం ఉంటుందని, తద్వారా భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ప్రతి సర్వే నంబర్కు సంబంధించిన భూమి విస్తీర్ణం, అందులో ఉన్న పట్టాదారులు, వారి భూముల వివరాలను అనుసంధానం చేసి సమగ్ర మ్యాపులను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో భూముల కొనుగోలు, అమ్మకాలు, వారసత్వ బదిలీలు జరిగినప్పుడు మ్యాపులలో సంబంధిత మార్పులు నమోదు అవుతాయని, తద్వారా భూ రికార్డులలో పారదర్శకత పెరుగుతుందని వివరించారు. సర్వే ప్రక్రియలో రైతులను భాగస్వాములను చేయాలని, వారి సహకారంతో సర్వే నిర్వహిస్తే పనులు మరింత వేగంగా పూర్తవుతాయని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ,డి సర్వే కిషన్, స్థానిక తాహసిల్దార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం..

- ఎల్ ని నో ప్రభావంతో నీటి కొరత పాంచి ఉన్నందున

నీటిని పాదుపుగా వినియోగించాలి

- పట్టణ పరిశుభ్రతే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలి

- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి నవంబర్ 23: (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, పట్టణంలోని అన్ని రహదారులు, కాలనీలు, పార్కులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గారు అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎల్ ని నో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున పట్టణ ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వృథా చేయవద్దని పిలుపునిచ్చారు.సిద్దిపేట పట్టణంలోని 4, 34వ వార్డుల్లో సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గారు పర్యటించి పారిశుద్ధ్య పనులు, రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, తాగునీటి సరఫరా పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంపై ఆగ్రహం..

మొదట హౌసింగ్ బోర్డు కాలనీలో పర్యటించిన కమిషనర్ మల్లికార్జున్ గారు రహదారులు, పార్కులను పరిశీలించారు. రోడ్లపై చెత్త పేరుకుపోయి ఉండటాన్ని గమనించిన ఆయన పారిశుద్ధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన శానిటేషన్ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశంలోనే అతిపెద్ద బహుళ-రంగ ప్రదర్శనగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'

ప్రతినిధుల కోసం ఫుడ్ కోర్టులు, 30 ఫుడ్ స్టాల్స్, వివిధ చేనేత వస్త్రాల ప్రదర్శనకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. మెరుగైన ఇంటర్నెట్ నెట్వర్క్ సదుపాయం కల్పించాలని, ప్రతినిధుల కోసం లైజనింగ్ ఆఫీసర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎయిర్పోర్ట్లో దిగినప్పటి నుండి తిరిగి వెళ్లే వరకు ప్రతినిధులను లైజనింగ్ అధికారులు చూసుకోవాల్సార్లు.

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక స్థానం

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కాకతీయుల శిల్పకళ, సమ్మక్క సారలమ్మ ఆలయంలో ఉన్న తోరణాల నమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, రాష్ట్రానికి చెందిన భౌగోళిక గుర్తింపు ఉన్న ఉత్పత్తులు, చేనేత, రాష్ట్ర అభివృద్ధి, గాంధీ సరోవర్ ప్రాజెక్టు తదితర భవిష్యత్ ప్రణాళికలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమైన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ కుళాయిలకు డమ్మీ బిగింపులు ఏర్పాటు చేయించారు. ఎల్ ని నో ప్రభావంతో హైదరాబాద్ వంటి మహానగరాల్లో నీటి కొరత సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో సిద్దిపేట పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, కుళాయిలను నిర్లక్ష్యంగా వదిలేయరాదని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.రోడ్లపైకి వచ్చిన దుకాణ సామగ్రిని వెంటనే తొలగించాలని వ్యాపారులను హెచ్చరించారు. రహదారులను ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే మున్సిపల్ సిబ్బంది ద్వారా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వార్డులోని మురుగునీటి కాలువలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ గారు డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. మురుగునీటి కాలువలను ఆక్రమించడం, మురుగునీరు సక్రమంగా ప్రవహించకుండా అడ్డంకులు కల్పించే వారిపై జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేర్వేరుగా వర్గీకరించి కేవలం మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై చెత్త వేయరాదని, నిబంధనలు ఉల్లంఘించి చెత్త వేసే వారిపై జరిమానాలు విధిస్తామనిహెచ్చరించారు.పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్యం, నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, శివకుమార్, ప్రజా ప్రతినిధులు గుడాల శ్రీకాంత్, హౌసింగ్ బోర్డ్ కాలనీసభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలోని అన్ని రహదారులు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూడాలని, చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. శానిటరీ అధికారులు, జవాన్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించాలని సూచించారు.హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రజలతో కలిసి కాలనీ అంతటా పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రహదారులపై ఇసుక, కంకర, మురం వంటి నిర్మాణ సామగ్రి కుప్పలుగా ఉండటాన్ని గమనించిన కమిషనర్ వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత ఇంటి యజమానులకు సూచించారు. రోడ్లపై నిర్మాణ సామగ్రిని ఉంచడం వల్ల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులుకలుగుతున్నాయని పేర్కొన్నారు.హౌసింగ్ బోర్డు కాలనీ సొసైటీ సభ్యులు తమ కమ్యూనిటీ భవనానికి నల్లా కనెక్షన్ మంజూరు చేయాలని కమిషనర్ గారిని కోరగా సంబంధిత అధికారులు అట్టి సమస్యను పరిశీలించాలని సూచించారు.

నీటిని వృథా చేస్తే చర్యలు తప్పనిసరి

34వ వార్డులో పర్యటిస్తున్న సమయంలో మంచినీరు వృథాగా ప్రవహించడాన్ని గమనించిన కమిషనర్ గారు వెంటనే సంబంధిత బాబులకు అప్పగించాలని ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానించాలని సూచించారు.

రక్షా ఎక్స్పోలో ఎయిర్ షో

రక్షా ఎక్స్పోలో భాగంగా డిసెంబర్ 7వ తేదీన ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ట్రైబల్ సమ్మిట్లో భాగంగా భారతీయ, వివిధ దేశాల్లోని తెగలకు సంబంధించిన బృందాలు సాంస్కృతిక ప్రదర్శనలు చేయనున్నారు.

క్లైమేట్, ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లు

క్లైమేట్ కాంక్లేవ్‌లో భాగంగా సద్గురు జగ్గి వాసుదేవ్, ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు, వివిధ ప్రపంచ స్థాయి నిపుణులు ప్రసంగించనున్నారు. ఇక్రిశాట్ వంటి సంస్థల నుంచి శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయనున్నారు. గ్రీన్ ఎకానమీకి సంబంధించిన పెట్టుబడులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు.

ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో భాగంగా యూకే పెవిలియన్, యూరోపియన్ పెవిలియన్‌లతో పాటు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల ప్రదర్శనలు ఉండనున్నాయి. ఐఐటీ హైదరాబాద్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నల్సార్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహా తెలంగాణలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ప్రతినిధులు అంతర్జాతీయ అతిథులతో మాట్లాడుకునేలా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 7న అంతర్జాతీయ విద్యావేత్తలు, నిపుణులతో "Schools of the Future" అనే అంశంపై, డిసెంబర్ 8న "Reforms for educational institutions" అనే అంశంపై ప్రత్యేక చర్చలో పాల్గొంటారు.

ఇండియా జాయ్ కాంక్లేవ్‌లో భాగంగా దాదాపు 150 యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల కంపెనీలు పాల్గొననున్నాయి. ఇందులో అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ప్రదర్శనలు చేయబోతున్నాయి.

సాధారణ పౌరులు, ఔత్సాహికులు సైతం గ్లోబల్ సమ్మిట్‌ను డిసెంబర్ 10-13 తేదీల్లో సందర్శించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, నవీన్ మిత్తల్, హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, గ్లోబల్ సమ్మిట్ అధికారుల కమిటీల సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు 90 సీట్లు ఎలా వస్తాయి?

ప్రశ్నించారు. కరీంనగర్‌లో పర్యటించిన ఆయన, పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏం హామీలను సమర్థవంతంగా అమలు చేశారని కాంగ్రెస్‌కు ప్రజలు 90 సీట్లు ఇస్తారు? అంటూ ఆయన నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలపై స్పందిస్తూ, యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చారా? అని సంజయ్ ప్రశ్నించారు. అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీ ఎందుకు అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, తెలంగాణలో బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. "చనిపోయిన వారి ఓట్లు తీసేస్తే తప్పా? దేశద్రోహుల ఓట్లను తొలగించడం తప్పా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధానిని ఎవరు నిర్ణయించాలనేది ప్రజల చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రాజకీయ సమరం ప్రారంభమైందని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాగా, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై అధికార కాంగ్రెస్ పార్టీ లేదా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు.

కాంగ్రెస్‌లో ముఠా తగాదాలు లేవు..

వ్యవహారాల కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన బీఎం సందీప్.. గాంధీ భవన్‌కు వచ్చిన సందర్భంగా మంత్రులు ఆయనతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఇన్‌చార్జితో సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి తొలిసారి వచ్చిన సందీప్‌ను కేవలం మర్యాదపూర్వకంగానే కలిశానని, పార్టీ బలోపేతంపైనే చర్చించామని, ఎలాంటి అంతర్గత విషయాలు చర్చకు రాలేదని చెప్పారు. మరోవైపు గాంధీ భవన్‌లో కొత్త ఇన్‌ఛార్జి బీఎం సందీప్ వరుస సమీక్షలతో బిజీగా గడిపారు. పార్టీ నేతల మధ్య సమన్వయం పెంచే లక్ష్యంతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతోనూ ఆయన విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గాల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పరిపాలన అంశాలపై మంత్రుల నుంచి వివరాలు సేకరించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠతకు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సందీప్ దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో పార్టీ స్థితిగతులు, నాయకుల మధ్య సఖ్యతపై దృష్టి సారించారు. ఇటీవల పార్టీలో చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డిల వివాదంపై డీసీసీ అధ్యక్షులు ఇన్‌చార్జికి ఫిర్యాదు చేసే అవకాశమున్నట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షులతో పాటు సాయంత్రం పీసీసీ ముఖ్య నేతలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులతోనూ సందీప్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.

కాంగ్రెస్‌లో రేవంత్‌కు వ్యతిరేకంగా సీనియర్ల సైలెంట్ తిరుగుబాటు



తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం పార్టీ చరిత్రలోనే అరుదైనది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా అవినీతి ఆరోపణలు చేస్తుంటే, ఆయనను కాపాడుకోవడానికి ఒక్క మంత్రి కూడా ముందుకు రావడం లేదని,ఒక్క ఎమ్మెల్యే కూడా ఖండించడం లేదని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఒక్క నాయకుడు కూడా "అది తప్పు" అని చెప్పడం లేదు. ఈ మౌనమే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత పెద్ద చర్చగా మారింది. రేవంత్‌ను సొంత పార్టీ సీనియర్లు కరివేపాకులా తీసిపారేస్తున్నారా? ఆయన పార్టీపై పట్టు కోల్పోతున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రతి ఒక్కరి నోట వినిపిస్తున్నాయి.

ఈ వ్యవహారం మొదలైంది మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో. ఆయన గత కొన్ని రోజులుగా వరుసగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, ఆయన కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రేవంత్ అవినీతికి పాల్పడుతున్నారని, ఆయన ఫ్యామిలీ అక్రమాలకు పాల్పడుతోందని, పార్టీని తన సొంత ఆస్తులా వాడుకుంటున్నారని బహిరంగ సభల్లో, మీడియా ముందు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఒక సాధారణ పార్టీలో ఇలా జరిగితే, ముఖ్యమంత్రి వర్గం వెంటనే రంగంలోకి దిగి ఆ వ్యాఖ్యలను ఖండిస్తుంది. కానీ తెలంగాణలో మాత్రం దీనికి పూర్తి భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది.

రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించడానికి చోటా మోటా నేతలు కూడా ఆసక్తి చూపించడం లేదు. మంత్రులు "మాకు సంబంధం లేదు" అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇది సాధారణ మౌనం కాదు, పరోక్షంగా రాజగోపాల్ రెడ్డి చెప్పేది నిజమేనని ఒప్పుకుంటున్నట్లుగా కనిపిస్తోందని ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సైతం "చూడండి, కాంగ్రెస్ నాయకులే రేవంత్ అవినీతిపరుడని చెబుతుంటే, మంత్రులు కూడా ఖండించలేకపోతున్నారు" అంటూ విమర్శలు చేస్తున్నారు.

ఇందులో అత్యంత కీలకమైన పేరు మంత్రి కో

నేటి తరానికి జానపద పరిమళం రేపటి తరాలకు కళా వారసత్వం

- అట్ట ముక్కలో కళా వైభవం రంగు కాగితంలో జానపద సౌందర్యం

- వీధి నాటక వస్తు సామగ్రి తయారీలో జానపద కళల శాఖ విద్యార్థుల వినూత్న ప్రయోగం

- తెలుగు విశ్వవిద్యాలయ చరిత్రలో తొలిసారిగా ప్రత్యేక ప్రాయోగిక శిక్షణ



హైదరాబాద్ నవంబర్ (23) విజన్ ఆంధ్ర : జానపదం అంటే కేవలం పాటలు, ఆటలు, నృత్యాలు, ప్రదర్శనలు మాత్రమే కాదు, వాటి వెనుక తరతరాలుగా కళను నమ్ముకుని జీవిస్తున్న కళాకారుల శ్రమ, చెమట, ఓర్పు, అంకితభావం దాగి ఉంటాయి, అటువంటి కళాకారుల కష్టాన్ని స్వయంగా అనుభవిస్తూ, జానపద కళల గొప్పతనాన్ని తెలుసుకునే అరుదైన అవకాశం తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళల శాఖ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు లభించింది, తెలుగు విశ్వ విద్యాలయం 1985 డిసెంబర్ 2న ఏర్పాటైన నాటి నుంచి కొనసాగుతున్న 41 ఏళ్ల ప్రస్థానంలో తొలిసారిగా జానపద కళల శాఖ విద్యార్థులకు వీధి నాటక వస్తు సామగ్రి తయారీపై ప్రత్యేక ప్రాయోగిక శిక్షణ తరగతులు నిర్వహించారు, మూడవ సెమిస్టర్ మొదటి అంతర్గత పరీక్షల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వీధి నాటకాలకు అవసరమైన వస్తు సామగ్రిని తమ స్వహస్తాలతో తయారు చేశారు, కాగితంపై పెన్సిల్‌తో వివిధ డిజైన్లు గీయడం, పేపర్ అచ్చులు తీయడం, రంగురంగుల కాగితాలతో భుజకీర్తులు, రంగుల వస్త్రాలతో తల కిరీటాలను రూపొందించారు, జానపద కళల శాఖ అధిపతి పీఠాధిపతి ఆచార్య రాధా సారంగపాణి పర్యవేక్షణలో, అధ్యాపకులు డాక్టర్ గుడిపల్లి రవి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది, డాక్టర్ ఆకుల శ్రీధర్ సమక్షంలో ఈప్రాయోగిక కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ గుడిపల్లి రవి విద్యార్థులకు కేవలం వస్తు సామగ్రి తయారీ పద్ధతులను నేర్పించడమే కాకుండా, ఆనాటి జానపద కళాకారులు తమ కళా రూపాల ప్రదర్శనల కోసం వస్తు సామగ్రిని రూపొందించే క్రమంలో ఎదుర్కొన్న కష్టాలను ప్రత్యక్షంగా అనుభవించేలా శిక్షణ అందించారు, సూదులు గుచ్చుకున్నా, చేతులకు గాయాలైనా, గంటల తరబడి తలవంచి పనిచేయడంతో శారీరికంగా అలసట చెందిన, విద్యార్థులు తమ పనిని ఆపకుండా కొనసాగించారు. ఒక్కో వస్తువు అందంగా, నాణ్యతతో, కళాత్మకంగా రూపుదిద్దుకునే వరకు అధ్యాపకులు పదేపదే సూచనలు చేస్తూ విద్యార్థులతో తయారు చేయించారు, మధ్యమధ్యలో అలసట, ఓపిక నశించడం, చిరాకు, అసహనం, అలకలు ఎదురైనా గురువు పట్టుదలతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ పనిని పూర్తి చేయించారు. చివరకు తమ చేతులతో రూపొందించిన భుజకీర్తులు, తల కిరీటాలను చూసి విద్యార్థులు ఎంతో ఆనందం, సంతృప్తి పొందారు, ఈ ప్రాయోగిక శిక్షణ ద్వారా ఆనాటి జానపద కళాకారులు ఎదుర్కొన్న శారీరక శ్రమ, ఇబ్బందులు, బాధలు, ఓర్పు, అంకితభావం విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు అర్థమయ్యాయి, ఒక కళారూపం ప్రేక్షకుల ముందుకు రావడానికి తెరవెనుక కళాకారులు పడే కష్టం ఎంతటిదో స్వయంగా తెలుసుకునే అవకాశం లభించింది, కళాకారుడి చెమట చుక్కలోనే కళకు ప్రాణం ఆయన శ్రమలోనే జానపదానికి వైభవం, ఈ శిక్షణ విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, జానపద కళల పట్ల గౌరవం, కళాకారుల పట్ల ఆత్మీయత, సంప్రదాయ కళారూపాల పరిరక్షణపై బాధ్యతను పెంచింది. జానపద కళలను కాపాడుకోవడం అంటే కేవలం కళారూపాలను ప్రదర్శించడం మాత్రమే కాదు. వాటి వెనుక ఉన్న కళాకారుల శ్రమను, నైపుణ్యాన్ని, సంప్రదాయాన్ని గౌరవించి భావితరాలకు అందించడమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది, కళను నేర్చుకోవడమే కాదు, కళకు అవసరమైన ప్రతి వస్తువును స్వయంగా సృష్టిస్తూ, ఆ కళ వెనుక ఉన్న కళాకారుల కష్టాన్ని అర్థం చేసుకోవడమే నిజమైన కళా విద్యకు నిదర్శనం, జానపదం మన సంస్కృతి. కళాకారుడు మన వారసత్వం, ఆ కళను కాపాడటం మన బాధ్యత

కాంగ్రెస్ లో రగులుతున్న అసంతృప్తి

- డీసీసీ అధ్యక్షుల అత్యవసర భేటీ

- తెలంగాణ కాంగ్రెస్‌లో కలకలం

- మంత్రులు, ఎమ్మెల్యేల తీరుపై డీసీసీ అధ్యక్షుల అత్యవసర సమావేశం, పార్టీ ఇన్‌ఛార్జికి ఫిర్యాదు

- హైదరాబాద్‌లోని ప్రైవేటు హోటల్‌లో 25 మంది డీసీసీ అధ్యక్షుల భేటీ

- ఏడాదైనా ప్రోటోకాల్ లేదు, గౌరవం లేదంటూ ఆగ్రహం





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 23, విజన్ ఆంధ్ర: తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత అసంతృప్తి ఒక్కసారిగా బయటపడింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తమకు జరుగుతున్న అవమానంపై అత్యవసరంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో 25 మంది డీసీసీ అధ్యక్షులు సమావేశమై, జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షులుగా నియామకమై ఏడాది గడిచినా కనీసం ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై డీసీసీ అధ్యక్షుల ఫోరం తరపున పార్టీ ఇన్‌ఛార్జికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. అసలు విషయం ఏమిటంటే, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాల్లో పార్టీ బాధ్యతలను మరింత బలోపేతం చేసేందుకు డీసీసీ అధ్యక్షులను నియమించారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, జిల్లాల్లో పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షించాలని, కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వారికి బాధ్యతలు అప్పగించారు. కానీ నియామకమై ఏడాది గడిచినా, జిల్లాల్లో తమకు ఆ స్థాయి గుర్తింపు లభించడం లేదని డీసీసీ అధ్యక్షులు వాపోతున్నారు. జిల్లాలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు తమను పిలవడం లేదని, అధికారిక కార్యక్రమాల్లో తమ పేరు కూడా ఉండటం లేదని, మంత్రులు, ఎమ్మెల్యేలు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు ఒక్కొక్కరు తమ జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించినట్లు సమాచారం. కొన్ని జిల్లాల్లో మంత్రులు వచ్చినప్పుడు డీసీసీ అధ్యక్షులకు సమాచారం కూడా ఇవ్వడం లేదని, మరికొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలు తమ సొంత వర్గానికే ప్రాధాన్యం ఇస్తూ డీసీసీ అధ్యక్షులను పక్కన పెడుతున్నారని, అధికారిక సమావేశాల్లో కనీసం వేదికపై కూడా స్థానం ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే తమకు ఇంత అవమానం జరుగుతుంటే, కార్యకర్తలకు తాము ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కార్యకర్తలు తమ సమస్యలతో వస్తే, తాము మంత్రుల దగ్గరకు, ఎమ్మెల్యేల దగ్గరకు వెళ్లినా పట్టించుకోవడం లేదని, దీంతో కార్యకర్తల్లో కూడా తమపై నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం గౌరవం, ప్రోటోకాల్ సమస్య మాత్రమే కాదని, పార్టీ భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అని డీసీసీ అధ్యక్షులు అభిప్రాయపడ్డారు. జిల్లా అధ్యక్షుడికి గౌరవం లేకపోతే, జిల్లాలో పార్టీ బలహీనపడుతుందని, కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పార్టీలో ఐక్యత ఎంతో అవసరమని, కానీ ఇలా విభేదాలు ఉంటే పార్టీకి నష్టం జరుగుతుందని వారు హెచ్చరించారు. దీంతో ఈ సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని డీసీసీ అధ్యక్షులు నిర్ణయించారు. డీసీసీ అధ్యక్షుల ఫోరం తరపున పార్టీ ఇన్‌ఛార్జికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు డీసీసీ అధ్యక్షులకు తగిన ప్రాధాన్యం ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించేలా చూడాలని, పార్టీ కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షులకు ప్రధాన భూమిక కల్పించాలని వారు కోరారు. అలాగే జిల్లా అధ్యక్షుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అధిష్టానం ఈ ఫిర్యాదుపై ఎలా స్పందిస్తుంది, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఏమైనా ఆదేశాలు జారీ చేస్తుందా అనేది ఇప్పుడు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డీసీసీ అధ్యక్షుల అసంతృప్తిని పరిష్కరించకపోతే, అది పార్టీలో మరింత చీలికకు దారితీస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం ఈ ఆరోపణలపై ఇంకా స్పందించలేదు. ఈ వివాదం ఎలా ముగుస్తుందో, పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

!! కబ్జా కోరల్లో పంచాయతీ పదిశాతం భూములు !!

- పచ్చని పార్కులు ఉండాల్సిన చోట ప్రహరీ గోడలు వెలుస్తున్న వైనం.

- పలు పరిశ్రమల కబ్జాలో పంచాయతీ పదిశాతం భూములు.

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా అధికారుల చర్యలు శూన్యం.

- ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు.

- సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడతాం...ఎంపిఓ చక్రధర్ గౌడ్.





తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్ ఆరోపణ.





నందిగామ:నవంబర్ 23(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రభుత్వ నిబంధనల ప్రకారం,ఏదైనా లేఅవుట్ లేదా వెంచర్ ఏర్పాటు చేసినప్పుడు పార్కులు, ఆటస్థలాలు,మరియు ఇతర సామాజిక అవసరాల కోసం 10% భూమిని గ్రామ పంచాయతీకి గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేయాలి. ఈ భూములపై పూర్తి హక్కులు గ్రామ పంచాయతీకే ఉంటాయి.10% భూమి ఒకరి సొత్తు కాదు అది రేపటి తరం పిల్లల ఆటస్థలం, ఊరి ప్రజల ఉమ్మడి ఆస్తి,నిబంధనల ప్రకారం వదిలిన 10% స్థలాన్ని కాపాడుకోవడం అంటే,మన ఊరి భవిష్యత్తును మనమే రక్షించుకోవడం.వీటిని అమ్మడానికి లేదా ఆక్రమించడానికి వీలులేదు.కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ లోని పలు వెంచర్లలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన 10 శాతం పంచాయతీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని 1612 సర్వే నంబర్ లో గల గోల్డెన్ స్పేస్ మూడోవ భాగము (డిటిసిపీ లే అవుట్)నంబర్ 41/08/ఎచ్ఆర్ఓ లోని వెంచర్లో ప్రజా ప్రయోజనార్థం(పార్కులు,కమ్యూనిటీ హాళ్లు, గ్రామ మౌలిక సదుపాయాల కోసం) గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన పది శాతం ఓపెన్ స్పేస్ భూములు రోషిని ఇండస్ట్రీస్, మరియు శ్రీ లక్ష్మీనివాస్ ఫ్లైవుడ్ పరిశ్రమల కబ్జాపై ఇటీవల అనేక ఫిర్యాదులు,వార్తలు వెలుగులోకి వస్తున్న,భూములు ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు వస్తున్నా అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.ఇట్టి పది శాతం భూముల కబ్జా పై పంచాయతీ కార్యదర్శి,మరియు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన,వార్త పత్రికల్లో కతనాలు వచిన్నప్పటికి అధికారుల్లో చలనం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాం గ.ఆక్రమణ వెనుక ఉన్న అసలు వ్యక్తులు ఎవరు..? వారికి అండగా నిలుస్తున్న నాయకులు ఎవరు...?? ఇట్టి విషయాలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ భూములకు రక్షణ కల్పించేది ఎవరు....?? అన్న విషయాలపై మండల ప్రజల్లో సందేహాలు మొదలైయ్యాయి.ఇట్టి విషయాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, పంచాయతీ భూములకు హద్దులు ఏర్పాటు చేసి కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే నందిగామ గ్రామ పంచాయతీ భూముల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

!! ప్రజావాణిలో ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా అధికారుల చర్యలు శూన్యం..!!

- ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం

మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీలో మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని 1612 సర్వే నంబర్ లోగల గోల్డెన్ స్పేస్ మూడోవ భాగము (డిటిసిపీ లే అవుట్)నంబర్ 41/08/ఎచ్ఆర్ఓ లోని వెంచర్లో ఉన్న గోల్డెన్ స్పేస్ మూడోవ భాగము(డిటిసిపీ లేఅవుట్)లో ఉన్న పది శాతం స్థలాలను రోషిని ఇండస్ట్రీస్, మరియు శ్రీ లక్ష్మీనివాస్ ఫ్లైవుడ్ పరిశ్రమల కబ్జాకు గురయ్యాయని,ఆరోపణల నేపద్యంలో, గత మూడు నెలల క్రితం మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించి చర్యలు చేపట్టలేదని ఫిర్యాదు దారుడు ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

- ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు...!!

సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో అధికారులకు మరో సారి ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్ లికితపూర్వకంగా ఎ.ి ంా్ య ద్ ు చేశారు.పంచాయతీ భూములపై సమగ్ర విచారణ జరిపి,సర్వే చేసి,హద్దులు ఏర్పాటు చేసి పంచాయతీ భూములు కబ్జాకు గ ు రి కా క ు ం డా చూడాలని కోరారు.

!! సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..

- ఎంపిఓ అధికారి చక్రధర్ గౌడ్.

గత మూడు నెలల క్రితం ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్ నందిగామ గ్రామపంచాయతీ పది శాతం భూముల కబ్జాపై లిఖితపూర్వకంగా పిర్యాదు చేయండి వాస్తవమేనని,ఇట్టి ఫిర్యాదుపై స్థానిక కార్యదర్శి తోపాటు అట్టి భూమిని సందర్శించి, నోటీసులు జరి చేశాజమన్నారు.కానీ తాడుపరి సమగ్ర విచారణ చేయలేదని,రెండు రోజులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు.

అదనపు బంగారం పెట్టండి.. లేదా నగదు కట్టండి.. లేదంటే వేలమే..!

- గోల్డ్ లోన్ వినియోగదారులకు ఫైనాన్స్ సంస్థల 'మార్జిన్ కాల్' నోటీసులు.!

- అప్పు తీర్చలేక.. బంగారాన్ని వదులుకోలేక నలిగిపోతున్న మధ్యతరగతి కుటుంబీకులు..

- ఆర్ బి ఐ తో ఎన్ బి ఎఫ్ సి ల భేటీ..



హాజీపూర్ (మంచిర్యాల) 23 నవంబర్ (విజన్ ఆంధ్ర) : ఆపదలో ఆదుకుంటుందని ఆశగా దాచుకున్న బంగారాన్ని తాకట్టు పెట్టిన సామాన్యుడికి, ఇప్పుడు ఆ పనిడే కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలతో ఇటీవల బంగారం ధరలు గణనీయంగా పడిపోవడం, గోల్డ్ లోన్ వినియోగదారుల పాలిట శాపంగా మారింది. గతంలో బంగారం ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు అధిక మొత్తంలో రుణాలు తీసుకున్న ఖాతాదారులకు, ఇప్పుడు బ్యాంకులు మరియు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు వరుసగా అలర్ట్ మెసేజ్‌లు, నోటీసులు పంపిస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. నిర్ణీత గడువులోగా కొంత నగదు చెల్లించాలని, లేదా అదనపు బంగారాన్ని తాకట్టు పెట్టాలని.. లేనిపక్షంలో బంగారాన్ని వేలం (ఆక్షన్) వేస్తామని స్పష్టం చేస్తుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఆందోళనలో మునిగిపోయాయి.

మంచిర్యాల జిల్లా సిరి సంపదల కీల్లా.. సహజ ఖనిజా, వ్యాపార, వ్యవసాయ క్షేత్రం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే బ్రతుకు దెరువుకు మినిమం గారెంటీ గా పేరుగాంచిన ప్రాంతం, గోల్డ్ లోన్ ల విషయం లోను తోపే. పుస్తెళ్ళమ్మి మంచిరాల మార్కెట్ లో పల్లీల వ్యాపారం చేసైనా మనుగడ సాగించవచ్చు అనే నానుడి ప్రస్తుత పరిస్థితి వ్యతిరేక పవనలతో ఉగిసాలాడుతున్నది. జిల్లా లో సగటు జీవికి సంపద ఎంత ఉందో అప్పు కూడా అంతే ఉంది, అందుకే కరీంనగర్ జోన్ లోనే ప్రైవేట్ ఫైనాన్స్, గోల్డ్ లోన్, రియల్ ఎస్టేట్ కు మంచిర్యాల మనసుపుత్రిక , అయిన కూడా ప్రస్తుత గోల్డ్ డౌన్ తూఫాన్ కు తలోగ్గక తప్పదులేదు. సామాన్యుడు తనకు అనారోగ్యం, పిల్లల చదువులు, వ్యవసాయ అవసరాలు, చిన్నపాటి వ్యాపారాల కోసం చాలామంది తమ వద్ద ఉన్న కొద్దిపాటి బంగారాన్ని తాకట్టు పెట్టారు. అప్పటి మార్కెట్ ధర ప్రకారం గరిష్ట రుణం తీసుకున్నారు. కానీ, ఇప్పుడు ఉన్నట్టుండి బంగారం రేటు పడిపోవడంతో "వెంటనే డబ్బు కట్టండి, లేదంటే బంగారం వేలం వేస్తాం" అంటూ సంస్థల నుండి ఫోన్లు, మెసేజ్‌లు వస్తుండటంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మంచిరాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ వద్దనున్న ఓ పేరుమోసిన గోల్డ్ లోన్ ఆఫీస్ వద్ద కిటకిటలాడుతున్న వినియోగదారులలో ఒక వ్యక్తిని పలకరిస్తే "ఇంట్లో ఉన్న బంగారమంతా అప్పుడే తాకట్టు పెట్టేశాను. ఇప్పుడు అదనంగా పెట్టడానికి నా దగ్గర ఒక్క గ్రాము బంగారం కూడా లేదు. చేతిలో చిల్లిగవ్వ లేకనే కదా అప్పు చేసింది.. ఇప్పుడు ఉన్నట్టుండి వేల రూపాయలు కట్టమంటే ఎక్కడి నుండి తేవాలి? కష్టపడి కూడబెట్టుకున్న తల్లిదండ్రుల జ్ఞాపకాలు కళ్లముందే వేలానికి పోతాయేమోనని భయంగా ఉంది" అంటూ ఓ వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.

అసలు ఎందుకీ 'మార్జిన్ కాల్' నోటీసులు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ) నిబంధనల ప్రకారం, బ్యాంకులు మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్ బి ఎఫ్ సి లు) తాకట్టు పెట్టిన బంగారం విలువలో గరిష్టంగా 75 శాతం (ఎల్ టీ వి - లోన్ టూ వేల్యూ రేషియో) వరకు మాత్రమే రుణం ఇవ్వాలి. అంతేకాకుండా, రుణ కాలపరిమితి ముగిసేవరకు కూడా ఈ 75 శాతం నిబంధనను సంస్థలు నిరంతరం పాటించాలి. ఉదాహరణకు, గతంలో రూ. లక్ష విలువైన బంగారంపై రూ. 75 వేల రుణం తీసుకున్నారనుకుందాం. ఇప్పుడు బంగారం ధర 15 శాతం తగ్గడంతో ఆ బంగారం విలువ రూ. 85 వేలకు పడిపోయింది. కొత్త విలువ ప్రకారం ఆ బంగారంపై 75 శాతం అంటే రూ. 63,750 మాత్రమే రుణం ఉండాలి. కానీ, అసలు, వడ్డీ కలిపి రుణ మొత్తం రూ. 75 వేలకు పైగానే ఉండటంతో, లోన్-టు-వాల్యూ నిష్పత్తి 88 శాతానికి దాటిపోయింది. ఈ మధ్యలో వచ్చిన రూ. 11,250 వ్యత్యాసాన్ని (మార్జిన్ షార్ట్ ఫాల్) భర్తీ చేయడానికే ఆర్థిక సంస్థలు కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నాయి. ఆర్బీఐ నిబంధనలు ఏం చెబుతున్నాయి అంటే బంగారం ధరలు తగ్గినప్పుడు సంస్థల రిస్క్ పెరుగుతుంది కాబట్టి, అదనపు నగదు లేదా బంగారం అడగడానికి

ఆర్బీఐ నిబంధనలు సంస్థలకు వెసులుబాటు కల్పిస్తున్నాయి. అయితే, వేలం విషయంలో సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి వీల్లేదని ఆర్బీఐ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అందులో మనము గమనించాల్సినవి ముందస్తు నోటీసు తప్పనిసరి. కస్టమర్ స్పందించకపోతే నేరుగా బంగారాన్ని వేలం వేయకూడదు. వేలం తేదీకి కనీసం 15 రోజుల నుండి నెల రోజుల ముందు రిజిస్టర్డ్ పోస్ట్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా స్పష్టమైన నోటీసు ఇవ్వాలి. వేలం వేసే ముందు స్థానిక ఆంగ్ల, ప్రాంతీయ దినపత్రికల్లో బహిరంగ ప్రకటన ఇవ్వాలి. వేలం రోజున ఉన్న 22 క్యారెట్ల బంగారం మార్కెట్ ధరలో కనీసం 85 శాతం కంటే తక్కువకు వేలం వేయకూడదు. వేలంలో వచ్చిన డబ్బులో అసలు, వడ్డీ, వేలం ఖర్చులు పోను ఇంకా మిగిలితే, ఆ మొత్తాన్ని ఖచ్చితంగా వినియోగదారుడికి తిరిగి చెల్లించాలి.

బ్యాంకులు లేదా ఫైనాన్స్ సంస్థల నుండి మెసేజ్‌లు రాగానే వినియోగదారులు భయపడి మోసగాళ్ల వలలో (ఫిషింగ్ లింక్స్) పడవద్దని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. నేరుగా సంబంధిత బ్రాంచ్‌కు వెళ్లి అధికారులతో మాట్లాడాలి. వీలైనంత వరకు కొంత నగదు చెల్లించి (పార్టీ టైం పేమెంట్) లోన్ భారాన్ని తగ్గించుకోవాలని, లేదంటే బంధువుల సాయంతోనైనా లోటు మొత్తాన్ని సర్దుబాటు చేసి బంగారం వేలానికి వెళ్లకుండా కాపాడుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఆర్ బి ఐ అంబుడ్స్‌మన్ కు ఫిర్యాదు చేసే హక్కు వినియోగదారులకు ఉందని గోల్డ్ లోన్ సంస్థల ప్రతినిధులు తెలుపుతున్నారు

ఆర్ బి ఐ తో ఎన్ బి ఎఫ్ సి ల భేటీ

సోమవారం మధ్యాహ్నం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మరియు నలుగురు డిప్యూటీ గవర్నర్లు (నవంబర్ 23, 2026) దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్ బి ఎఫ్ సి), హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు , మరియు మైక్రోఫైనాన్స్ సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. పెరుగుతున్న సైబర్ దాడులు, డిజిటల్ రుణ వ్యవస్థల్లోని లోపాలు, మరియు థర్డ్-పార్టీ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌ల ద్వారా ఎదురవుతున్న భద్రతా ముప్పులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన సైబర్ భద్రతా చర్యలపై ఈ భేటీలో ప్రధానంగా సమీక్షించారని సమాచారం. అలాగే, బంగారం ధరల హెచ్చుతగ్గుల నేపథ్యంలో గోల్డ్ లోన్ విభాగంలో పెరుగుతున్న రిస్కులు, గ్రామీణ ప్రాంతాల్లో మైక్రోఫైనాన్స్ రుణాల వసూళ్లపై పడుతున్న ఒత్తిడిని ఆర్అ బి ఐ అధికారులు లోతుగా పరిశీలించనున్నారు మరోవైపు చిన్న స్థాయి రుణ సంస్థలకు నిధుల లభ్యతను పెంచేందుకు రీఫైనాన్సింగ్ ఫండ్ ఏర్పాటు చేయడం, వడ్డీ చెల్లింపులపై టీ డి ఎస్ మినహాయింపు కల్పించడం మరియు రుణ రికవరీ హక్కుల కోసం పరిమితిని తగ్గించడం వంటి కీలక డిమాండ్లను ఎన్ బి ఎఫ్ సి ప్రతినిధులు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశం కేవలం పర్యవేక్షణ మరియు నియంత్రణ అంశాలకు సంబంధించినది కావడంతో వినియోగదారుల ప్రస్తుత రుణ వడ్డీ రేట్లు లేదా నెలవారీ పద్దుల్లో ఎటువంటి మార్పు ఉండదని, అయితే భవిష్యత్తులో డిజిటల్ రుణాలు మరియు గోల్డ్ లోన్ రెన్యువల్స్ విషయంలో తనిఖీలు మరింత కఠినతరం కానున్నాయని ఆర్థిక నిపుణులు సామాజిక మధ్యమాలలో సోమవారం సాయంత్రం విశ్లేశించారు.

మల్కాజ్ గిరి నియోజకవర్గంలో ఆజాద్ దిష్టిబొమ్మ దహనం

మల్కాజ్ గిరి జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : అఖిలపక్ష సమావేశంలో నెల రోజుల్లో తెలంగాణ అంశాన్ని తేల్చేస్తామని చెప్పి మాట మార్చిన కేంద్ర ప్రభుత్వ మాటలను నిరసిస్తూ ఆగ్రహ జ్వాలలతో ఉన్న తెలంగాణ వాదులు సోమవారం నేరేడ్ మెట్ లో గులాబీ నాభి ఆజాద్ కు శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అధ్యంతం ఆకట్టుకుంది సైనిక్ పూరి చౌరస్తా నుండి భారీ సంఖ్యలో తెలంగాణ వాదులు పాల్గొనగా డప్పు చప్పులతో రోడ్డు వెంబడి జై తెలంగాణ నినాదాలతో ఆజాద్ దిష్టిబొమ్మను ఆ నలుగురు ఎత్తుకొనగా శివయాత్ర కొనసాగింది. తెలంగాణ వాదులు డప్పు చప్పుల మధ్య దహన క్రియలకు సంబంధించిన నృత్యాలను చేస్తూ ముందుకు సాగారు. అచ్చం తెలంగాణ పద్ధతిలో శివయ్య ఊరేగింపు దహన క్రియల కార్యక్రమాలను నిర్వహించారు.

సంప్రదాయ పద్ధతిలో ఆజాద్ దహన క్రియలు

క